ఓం

కళాపీఠ ప్రచారణం. 1

రాగమాలిక

(ప్రథమ సంపుటి)

●

అడివి బాపిరాజు

వెల రు 1-8-0 [బ. జి.]

గ్రంథము దొరకుచోట:-

రా. స. కూరా శ్రీ కేశవ గిరి స్వాములు

మైలావూరు మదగాను

Printed at Meezan Printing Works Hyderabad-Dn. June, 1945.

అంకితం

శివశ్రీ-

తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రి అన్నగారికి

భక్తితో

ఈరాగమాలికను అర్పిస్తున్నాను

అడివి బాపిరాజు

శ్రీ పరిరక్షా కిరణమాల

ప్రచురణములు

పౌలస్త్య హృదయం రు 0—6—0 [బౌ. .]

శ్రీయుతులు:

పింగళి లక్ష్మీకాంతంగారు

కాటూరి వేంకటేశ్వరరావుగారు

జాహ్నవి రు 0—6—0 (బౌ.)

శ్రీయుతులు:

వద్దిపర్తి కామేశ్వరశాస్త్రి

రాచకొండ నరసింహమూర్తి

ప్రతులకు:-

గా. న. మూర్తి

కేసరీ హైస్కూలు ముందరను మైలాపూరు

నరపతి

౧

ఓ నరపతీ! [illegible] రాజకుమారులు [illegible]
[illegible]

[illegible] మహారాజకుమారులు [illegible]
[illegible]
[illegible]

నరపతీ! [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

౨

[illegible]
[illegible]
[illegible]

లేకుండా, అడ్డంగా కంచుకోని ఉన్నారు తాను జయించిన లాటరాజ్యాల నుంచి ఖైదీలుగా కట్టుకొనివచ్చిన సంకెళ్లు వీనా జాతులు రాజకుమారు లయినా, — నాళ్లమీదనుంచి రాళ్ళు పొదిగిన బంగారపు చెర్మాలతో వదుస్తూ తన సందిగం చేరా డా రాజు. ఆ మందిరవైభవం. మణిదీపట్టాపు పల్యంక పుకే పరిసీరాదులు, గంధాతిముక్తక, శ్రీరంగాలాది దారువుల శిల్పములుగల గోపా. సీలటలాకులు, ఉంత స్తంభాలు, రత్నస్థగిత మున్ణిపీఠాసనాలు, సింహ శార్దూల మృగాదన కృష్ణసారాది మృగచర్మాలు, మరకతపటికస్తంభాలు, శాస్త్రగపు కట్టుబడి చేసిన గురూలాంబరాల సాందిలు, అందుండి వేలాడు కీలగారుక్మిణీ హారక, పచ్చిమూల చివపుబుట్లు, భీమ. వాయుపుత్రాభిమన్య రామరావణ, మందోదమందారాదిపీఠల చిత్రిఖచనములు, స్ఫటిక రత్నశిలాది వివిధవర్ణ శిలలు, చందిరిశిలలు చెక్కిన శిల్పాలు.

ఆ నరపతి వచ్చి కట్టుకలగనలు. చెరుపులు చేసిన ఒక సీతబుపై అని లేపించగా, పూర్ణచంద్రబింబాస్యలగు బాలికలు వచ్చి కొందరు, సువాసన కేళ్ల విసనకర్రలతో వీస్తున్నారు. కొందరు వీణాగీతాలతో కంఠాలు మేళగించి, శాకల్యసలతో పాటలు పాడుతూ ఉన్నారు. కొందరు పాదసేవ చేస్తూ ఉన్నారు. కొందరు వర్ణకంతో వయ్యారంగా అతని దేహానకు లేపూత పూయుచున్నారు.

ఆ నరపతి మహాసత్త్వుడు. ఆజానుబాహుడూ అయి ఉన్నాడు. అతని విశాలమైన వక్షం, హిమాలయపర్వతసానువులా ఉంది అతని భుజాలు, చేతులు ఏనుగుకుంభాలు,తొండాలు. ఆనరపతిగారికి శంకరీశృంగంలా మహోన్నతరూపుడు. వల్లమూద్ద గదాయుద్ధాలలో శక్తి, తోమరం అవీ, అత్యంత నిపుణంగా చేయటంలో, ఆయుధవిద్యలకు రీతుల శస్త్రసాములు, ఘాతము, గతి, వారిము, ప్రతిఘాత, ఆగతి, లక్ష్యము మొదలైనవాటిల్లో అత్యంతంగా, పాండిత్యం ఉంది. ధనుర్వేదంలో అగ్రగణ్యమందిపోతాడు

గజతురగశాస్త్రాలలో అతనికి అగ్రకుమారులకున్న అతివిదిత్వం గానవస్తాను.

ఆ నరపతి చాలా అందమైనవాడు. అతన్ని చూస్తే అప్సరసలు మొద లైన దివ్యకామినులుకూడా హృదయం కోల్పోయేది. దేవతల్లో నైతేను అతనితో సమానమైన సుందరమూర్తి. అతడు అన్నికళల్లో, అన్నిశాస్త్రాల్లో మహాసిద్ధి సంపాదించాడు.

సేనలు నడపడం, కొద్ది సేనలతో, గొప్పసైన్యములనుకూడా చీకాకు పరచి నాశనం చేయడం, ఘోరవ్యూహాలు పన్నడం, వీటిల్లో ద్రోణాచార్యుడు కూడా అతనికి ఈడుగాడు.

భయంకరంగా యుద్ధము జరిగినప్పుడుకూడా అతని సైన్యాల్లో భటులు ఎప్పుడూ కొద్దిగా నశించడం. రథగజతురగపదాతిదళాల్ని పరిపాలించేడు, సమరాల్లో ఆ నరపతి యుద్ధకౌశలం చూసినవాళ్లు అందరూ అతడంటే మహాప్రేమతో ఉంటారు. అతడు వారికి నచ్చిన నాయకుడు. గొప్పగా ధనమిచ్చి పోషిస్తూ, వారి ప్రాణాలు రక్షించేవాడు.

దేశాన్ని జయించాడా నరపతి, కానుకలూ కప్పాలూ కొన్నాడు. రాజసూయాది యాగములు మూడుచేశాడా చిన్నతనంలోనే అగ్రము కాక పోయినా.

3

ఆ నరపతికి పరిపంచమున్న కోపము. పరులన్న హేయము. ప్రజ లందరు కాకులగుంపులు. వాళ్ళ చిత్తవృత్తులు అతిచంచలమైన పోగమంచులు. ఉత్తమపురుషులకు సామాన్య మానవులు బానిసలు. వాళ్ళకి దాస్యం చేయ డానికే ఆ నరులు పుట్టింది. ఈ పరిపాలనలో మహాసత్త్వులకు తప్ప యిం కెవ్వరికీ తలయెత్తి తిరగడానికి, స్వతంత్రించలేదు. వాళ్ళు సామంతరాజులైతే

యేం? మండలాధిపతులైతేనేం? అందరూ ఒక్కడికీ శుశ్రూష చేయ వలసిందే.

ఆ నరపతితో సమానమైన గొప్పసంకల్పబుద్ధి లేనే లేదు. ఏరాజైనా తనకొంగినవాడే. భరతదేశం అంతా దిగ్విజయయాత్రలు చేశాడు పదిహేను సార్లు. కామరూప, వంగ, మగధ, మాళవ, మత్స్య, పాంచాల, కాశ్మీర, గాంధార, సింధు, బర్బర, కాంభోజ, అవంతి, గూర్జర, పుళింద, కళింగ, పాండ్య, చేర, చోళ, కేరళాది సకల రాజ్యాలూ అతనికి లోబడ్డాయి. మున్నగు ద్వీపాలు—సుమత్ర, యవ, కుశ, అమర్గ, జవన, సమిత్రి, సింహళ, కాంభోజాది పాశ్చాత్యద్వీపములు, యవచంద్రి, అంగారక, సౌష్టన, రోమకాది పశ్చిమ ద్వీపములు వాటి ప్రభువులు అతని నౌకాబలాలకు జోహార్లు చేశారు.

అంత మహాబలవంతుడై రాజ్యం చేస్తూ ఆ నరపతి ప్రజాకంటకు డయ్యాడు. ప్రజల దగ్గర ధనాలు ఎక్కువ పన్నులు వేసి గుంజుకోడమే కాదు వాళ్ళని దోచుకోవడమే కాదు; వాళ్ళింట ఉండే ధనం దోచి, వాళ్ళ కష్టసుఖాలు విచారించడంగాని, వాళ్ళకు సౌకర్యాలు కలుగజేయడంగాని, వాళ్ళకు సరియైన న్యాయం కల్పించి చూడడంగాని. సుతరామూ ఏమిన్నీ లేదు. తన కింద ఉండే సామంతరాజులు ఎవరైనా, తన మండలంలో ప్రజారంజకులై వారిని సకల ధర్మయుక్తంగా పరిపాలన చేస్తూ ఉంటే, ఆ రాజులను ఈ నరపతి హేళనం చెయ్యడం, వాళ్ళను తన మహాసభలో అగౌరవపరచడం.

పరుల్ని సాహసంగా జేసి నైతికతని మించిన రాక్షసుడై, పరబాధకుడై మహా అహంకారుడై, ఆ నరపతి మహోగ్ర ఘోర భుజంగంలా, చండ వ్యాఘ్రంలా, క్రూర సౌందర్యంతో విరాజిల్లుతూ ఉండేవాడు.

౪

ఆనాడు ఆగార మందిరంలో శయనించి ఉండి, మూలగా వీణ వాయిస్తూ ఉన్న, ఒక దివ్యమోహన విగ్రహమైన చిన్నదాన్ని తనదగ్గరకు రమ్మని సైగజేశాడు ఆ నరపతి. ఆమెను వర్ణించాలంటే మనోహరసుగంధ కుసుమాలన్నీ ముడిగిపోతవి. మందమలయ శీతలపవనాంకురాలు మాటు మణిగిపోతవి. మంజులసౌదామినీలతలు మసకమసకలై పోతవి.

ఇరువది వర్షాలు ప్రాయంవాడైన ఆ నరపతి వివాహము చేసుకొన లేదు. వివాహం అతని కేమీ ఇష్టంలేదు. స్త్రీ అంటే అసహ్యము. జీవ ప్రపంచంలో హీనమైంది వనిత. వాళ్ళు సేవకే కాని ఉద్వాహం చేసు కోవటానికా? ఆ నరపతి ఘోటకబ్రహ్మచారి.

వణుకుతూ వచ్చింది ఆ కన్యక నరపతియెదుటకు అధరతర్షంలో ఉన్న అద్భుత లావణ్యవతీ గణాలలో కల్ల మిక్కిలి చాలా అందమైన దాన వటగా? నీ కన్నులు అంబరంలో, నిర్మలనీలాభ్రపథముల తేలియాడి, సర్వ వర్ణాల మినుకాడు నక్షత్రాలై, విహారంలో జాజ్వల్యమాన కాదంబినీ కృప్తి సంధ్యారాంగులి. రాత్రిలో భయంకరకాలాహిఫణాగ్రజ్వాలిక లన్నాన్ని. ప్రేమలో శరత్పూర్ణిమాచంద్రికదిగ్దంతచ్ఛాయా కాంతులన్నీ పోలుతవిలాగా? అయితే ఏం! నాకు నీ చూపు ఈ అసహ్యం ఎందుకు? అని నరపతి అడిగాడు

ఆ బాల మాటాడలేదు. "నీ విమ్ముగాన్నైన దేహంతో నీకు పోయే వయ్యారంలో, నిల్చావు. పాదాలతో పెలిగిపోతున్న నీ కంఠాన్ని ఈ వేళ్ళు పెకిలిస్తే ఏం చేస్తావు?" ఆ అబల ఒక అనుకు వెక్కిరించింది.

"ఛస్" అని ఆ నరపతి ఆ పీఠము కట్టుదిండ్లపై ఒరిగిపోయాడు. అతని కర్కశహృదయంలో, ఏదో తీరని వ్యథ.

కనీపిల్లా నగరమే! హేమంత రాత్రములు. అతను రాజ్యాలలో సంచరిస్తూ ఉంటే ముఖాలు కంటబడుతూ ఉండేవి. ఏ కలిసంకురైనా, నగరమే ఎదురుగా పోనిస్తారా ఆ కలిసంకురాలకు మాటలురాని కొరడా దెబ్బలు. ఆ చేతులకు ఒక చిన్న దెబ్బ కొరడా దెబ్బ.

ఆ నగరమే రాజ్యంలో ప్రజలకి అతడంటే భయం. పరాయి రాజ్యాల్లో ప్రజలకు పాలించి నామే ఏ మికిలించుకుంగా, ఏ మహారాణిలా, సైన్యాల్లో వచ్చి పడతాడో అని భయం. ఎంతదూరంలో ఉండే రాజ్యాల వారికైనా సరే.

౨

ఆతడు సర్వశాస్త్రాలూ మూలబెట్టాడు. సంగీతాది మనోహర కళలు పట్టుకొన్నాడు. సభలు, రాజ్యాంగ మంత్రాలోచనలు మానివేశాడు. మందిరాలంటే అసహ్యం. రాజకుటుంబాలు మోసే అందలం ఎక్కడం, సైన్య శిబిరంలోకి పోవడం వాళ్ళతో మాయా యుద్ధక్రీడలు పట్టుతూ ఉండటం అదే అతనికి నిత్యకృత్యం.

మళ్ళీ రింగ్లమీదనుంచి లేచాడు. "ఓ బాలికా! నేను చేసిన మహా యుద్ధాలలో కల్ల శక్తిప్రసిద్ధమైన రణరంగంలో, వాళ్ళకి ఏమాత్రం అతీతంగా కలిసిపోయినట్టుంటి స్వాతంత్ర్యయుద్ధంలో, నీ సాహస సైన్యాలు, నీకంట్రి సహాయ సంస్థల సైన్యాలు — ముక్కలైపోయినా కష్టాలైనా, నీ కంటిపాపలాంటి నిన్ను చెరపట్టుకు వచ్చా.

ఏమిటి నిన్ను తీసుకువచ్చిన లాభం? అద్భుతలకన్న అందమైనది చెప్పే రాజకన్యకంటే నాకు జుగుప్సగా ఉంది. సత్యంటే కోరం కూడామా — కాని మాటలకే భయపడి పెంకజవేగావే, ఇప్పుడు నా కోట ముక్కల ముందర నిలబడుకూడ వచ్చి రావు."

ఆ బాలిక కళ్ళు మిణుగుర్లు కురిసాయి. ఆమె నేత్రఫాలయూ, పాటల కపోలమూ, అరుణమూనైన పెదవులు కంపించినై. "ఓ నరపతి! నీవద్ద నున్నటువంటి కాలీ తాళ రాజ్యాల్లో పెట్టి? నిలయాల కునకాన్నైనా, తీసి కొని రాణిమ్మా నన్నని ఏమి చేస్తుందో నీ కన్నులు పారకిస్తవి గాక."

కోకతో కొట్టిన భుజంగంలా లేచాడా నరపతి. సాయంకాలానికి సభ్యులు. తన దగ్గరగల మహాపట్టణాలలోని పౌరులు, సామంతులు, సైన్యాధిపతులు, అందరూ మల్లరంగానికి రావాలని ఆజ్ఞ జరిపించాడు.

ఏమిటి రాజాజ్ఞ? అని అందరూ చేరారు. అత్యంత విశాలమైన మల్ల రంగం కిటకిటలాడిపోయింది. జనసమూహాలతో. మల్లరంగంలో యువకుల రాణువులు ఆ అపరాహ్ణ సూర్యకిరణాల్లో తళుకుతళుకుమని పోయాయి.

నరపతి తోటి సామంతరాజులని వైభవంతో వచ్చాడు. ఆయుధ పాణులైన స్త్రీభటులు పారాయిచ్చే అందలంలో వచ్చింది. ఆ బాలిక. ఆ అబలా రత్నాన్ని రంగరంగంలోకి తీసుకొనివచ్చారు. నరపతి సింహాసనం ఆక్రమించాడు. ఆ బాలిక చేతిలో ఒక బెత్తము మాత్రమున్నది.

నరపతి కన్నుల్లో అపహాస్యపు వెలుగులు తిరుగుతూ ఉన్నవి. నరపతి చేతిసంజ్ఞ చేయగానే ఒక వైపునుంచి రాక్షసుడొకడు (ఒక అడవి జాతి మనుష్యుడు) భయంకర రూపంవాడు, జేవురించిన ఎఱ్ఱని రంగువాడు, మిట్టకోరలవాడు. చింపిజుట్టువాడు. మదించిన దేహంకలవాడు ఎనిమిది అడుగుల పొడవుగలవాడు. రాతివిగ్రహాల వంటి ఎదవాడు మిక్కిలి బలిష్ఠవాడు గట్టి బంగారపు గొలుసుతో ఒక ఖడ్గాన్ని కట్టుకొని రంగరంగంలోకి దుమికాడు

౨

మంచుకొండకు ఉత్తరంగా సోమేరు, మహామేరు, సుమేరు, అను పర్వతాలున్నవి. మహామేరువే పశ్చిమద్వీపాల పర్వతపంక్తులకు, భరతఖండ,

ఉత్తరాపథదేశ, యక్షదేశముల వహీకర శైలములకు మాతృస్థానము. అక్కడ గాలి వేగజాలని అరణ్యాలున్నై. ఆ అరణ్యంలోంచి ఒక రాక్షసుడు పెద్దపులి కన్న భయంకరమైనది, పెంకెలవైన కేశాలు, ఏనుగుకంటె పెద్దకళ్లది, ఒక వృక్షశాఖము తీసికొనివచ్చి, ఆ నరపతి గాంధార దేశంలో ఉండగా విడిసి వృక్షాగ్రాన్ని అతని ఎదుట వచ్చి నిల్చాడు

ఓహో ఏమిరా? సర్వసామ్రాజ్యాలు మల్లయుద్ధాల్లో గెలిస్తే నేనూ ఓడిపోతానంటావా నాకు కూడా నీకు జానిసలమా తామూ.

నువ్వోడిపోతావా?

నీ రాజ్యంలో నా ఇష్టమైనట్లు ఒక సంవత్సరము వుంటే, నా ఆహారాలకు పోతా, అని రాక్షసుడన్నాడు.

ఆ మాటవిన్న ఎగాదిగా చూశాడు నరపతి. వీడితో యుద్ధం చేయడమే నరపతి తీర్మానము. తనవారాయకులకైనా యుద్ధం లేకపోయినా వాళ్ళు నరపతికి అడ్డొచ్చ. నిమిషంలో వాళ్ళు తప్పుకొని తన్నమాట శాస్త్రాల దక్షప్రయోగంతో ముందుకురికాడు నరపతి భుజాస్ఫాలనం చేస్తూ ఉదఫ్రుకేను కల్లా, ఉన్నతపర్వతాలవలె రెండు పక్కలా వాళ్ళిద్దరూ ఒక యామం పోట్లాడారు. రాక్షసుని బలం, అసాధారణ పొగడిన నరపతి జవం, యుద్ధనైపుణ్యమూ అతి పచ్చితము రాక్షసుడు ఆయాసపడిపోతూ ఉన్నాడు నరపతి బలమంతా కూడదీసుకొని ఉన్నాడు ఒక్కసారిగా మెరుపులా, రాక్షసుడు ఒళ్ళు తెలియని ఆవేశంతో గుస్సా పోతుంటే, రెండు కుప్పిళ్ళు పైకెత్తి గద బిగించి, శిరము వ్రయ్యలు చేయబోడానికి ఉరికాడు. నరపతి అంతకన్న అతివేగంగా, కుడిచేతిలో పట్టిన ఎడమ చేయి, తలపైకెత్తి ఆ కుడిచేత్తో దెబ్బలు అంగాంగాన్ని పడిపోయే గట్టిదెబ్బలతో, పిడుగులాంటి, ఒక పెద్ద దెబ్బ ఆ రాక్షసుని మొఖంపై ప్రయోగించాడు. రక్తం కక్కుకుంటూ ఆ రాక్షసుడు పడిపోయాడు.

... ...

ఆ ఘోరాక్షసుడు, కుక్కతో, రణరంగంలోకి వుఱికి ఆ బాలికను ఎగాదిగా చూసి, ఆ బంగారుగొలుసు విప్పాడు. నవ్వే పెదవులు, ఆమె అందాన్ని ఇనుమడిస్తూ వుండగా, ఛంగున తనమీదికి కోరలు తెరచి, వుఱికిన ఆ భైరవానికంటె అమితవేగంతో ఆ బాలిక, పైకి తప్పుకొని తనచేతి బెత్తముతో ఆ కుక్కముట్టెమీద అగ్నిశిఖలాంటి ఒక దెబ్బ చుఱుక్కుమనిపించింది. ఆ దాగిలంబాధచే ఉరుములాంటి అరపు అరచింది కోపంతో కుక్క తిరిగి ఆ బాలికపైకి ఉఱుకుతుండగానే, చఱుకున వచ్చింది, ఆ బాలిక మోముపై నవ్వు లేదు. మహాశక్తి తాండవమాడుతోంది. ఆమె చేతి బెత్తం మేఘాల్లో మెఱపైంది. ఆ పారమేయసింహము మొగము చుట్టూ ఆ బెత్తం జివ జివ లాడించింది. ఆ కుక్క ఏమీ తోచక ఒక ముహూర్తము చైతన్య రహితమయింది.

ఇంతటిలోకే చుఱుక్కుమని సన్నని బెత్తపు దెబ్బ సరీగా కుక్క కళ్లపై తగిలి కళ్ళు మూతపడిపోయినవి కెవ్వుమని ఆపారమేయపతి నేలపై మూతి మోపి, హృదయాంకలిగే అరపు అరచినాడు. ఉరుమువంటి వాని గొంతుక కరిగిపోయింది.

ఆ శునకరాజము భయపడిపోయింది. ఏమియు తోచక తాత్కాలికంగా గుడ్డి అయిపోయిన కళ్లతో నిల్చింది దానిడొక్కలు దేహము వణికిపోయాయి ఆ బాలిక ఆ బెత్తము పారవేసి, అత్యంత మాధురీ స్వరాల్లో ఆ కుక్కదగ్గరకు పోయి, దానితల తన వొడిలో ఉంచుకొని దాని చెవిలో మాటలు చెప్పసాగింది దాని ఒడలు తుడిచింది. దాని కళ్ళు ఒత్తింది నీళ్ళు కారుతూవున్న కళ్ళు విప్పిందా కుక్క, బాలిక మొగం చూచి గొంతుకధ్వనితో ఆమె మోము వాఘ్రాణం చేసింది. తన్ను ఓడించిన ఆ బాలికకూ ఆ కుక్కకూ ప్రాణస్నేహం కుదిరిపోయింది. ఆ బాలిక చురుకుపాటులతో ఆ శునకరాజముయొక్క కరకుతనం, మటుమాయమైపోయింది నీళ్ళు నుడి

తిరుగు కమలనయనాలతో ఆ బాలిక ఆ కుక్కను ముద్దుపెట్టుకొని కౌగలించు
కొంది.

ఆమె జవ్వని నిలబడి ఆ నరపతిదిక్కు చూచి "ఓ నరపతీ ? నువ్వు
మహాబలవంతుడవట. మహా ఖడ్గకృపాణయుద్ధాల్లో ప్రఖ్యాతి నందినావట.
నీకు నువ్వే సాటట. నువ్వ ఓడించినావని గర్వించుతూవున్న మా తండ్రి
గారే నాకు గురువు. నేనూ సమస్తాయుధాలు అవలీలగా ఉపయోగించే
కౌశలము కలదాన్ని. నీవు వీరుడవైతే, నాతో కరవాల యుద్ధానికిరమ్ము.
నువ్వు మహాబలవంతుడనుకొనే ఈ సామ్రాజ్యము నాకు ఓడిపోయినది.
దీనికన్నీ దీని స్నేహితుడవు నీ రాజ్యమున్నూ పతివైన నిన్ను నేను ఓడిం
చేయగలను. అని కాంతులమెరిసే చూపులు వెదజల్లుతూ ఆ బాలిక అన్నది.

ఆ నరపతికి కోపం వచ్చింది. ఆ బాలికను ఆ పాదమస్తకం చూశాడు.
సింహాసనాన్నుంచి రెండడుగుల్లో ఆ బాలిక దగ్గరకు వచ్చాడు. అతనితో
పాటు సామంతులు మంత్రులు సేనాధికారులు, పురోహితులు, సభ్యులు, ప్రజా
సమూహం అందరూ లేచారు.

ఆ నరపతి బాలిక భుజం తట్టి, తీక్ష్ణంగా ఆమె మోము చూశాడు.
ఒక్క నిమిషం ఆలోచించి తన అంగరక్షక బలాధికారికి తన కరవాలం తే
మ్మని ఆజ్ఞ ఇచ్చాడు.

సింహాసనము పక్క ఆయుధపీఠముమీద వుంచిన నిశిత—కరవా
లము—రత్నాలు పొదిగిన బంగారు పిడిగలదాన్ని—కన్యాకుబ్జములో ప్రఖ్యాతివహించిన ఒక మహాసిద్ధుడు రచించినదాన్ని, ఓం ముద్రలుగల ఆయుధ
రాజాన్ని తీసి, ఆ నీరెండలో ఝుళిపించినాడు.

ఆ బాలిక, ఆ అంగరక్షక బలాధికారిని పిలిచి అతని చెవిలో ఏదేం
ఒక రహస్యం చెప్పింది. అతను నరపతి అనుమతితో రాజాంతఃపుర తోటకు
చోటికి పోయి, అక్కడ ఈ బాలిక చెలికత్తెయైన ఒక అంగన దగ్గరవున్న

ఒక పాముకుపాశి పెట్టె కొనివచ్చి ఆ బాలిక ముందిడెను. ఆమె ఆ పెట్టె నొకమీట నొక్కి తెరచి అందుండి పట్టుసంచిలోనున్న ఒరగలకరవాలము నొకదాన్ని తీసింది. ఆవరనుండి సుదాయాసముగా కరవాలము పైకి లాగి యుద్ధసన్నద్ధయై నిలిచింది. ఆ వంకరకత్తికి దంతపుపిడియే వున్నది. ఆకత్తిపై యిరువైనాలుగు అథర్వణ వేదమంత్రాలున్నవి. ఆ కరవాలము పూర్వ కాలాన చంద్రుని హస్తాన్ని వెలిగిపోయేదని ఋషులు చెప్పుకొంటారు.

ఆ నరపతి కూరనేత్రాలు, మిణుకుమిణుకుమని నలకలై తీక్ష్ణమాత్రములై పోయాయి. ఆ బాలిక మోము శక్తిపూర్వకమైన హాసచంద్రికలు వెదజల్లుతూనే వుంది. వారిద్దరు యుద్ధం ప్రారంభించారు. సూక్ష్మకౌశలము కొంత చూపించాడా నరపతి. ఆ బాలిక వాని వ్యాంటినీ నడుమునే విరిచింది.

ముందున్న ఎడమకాలు వంచి, కుడికాలు మనోవేగాన్ని ముందుకుజగా వేసి, అనుకున్నట్టే ఎదుటి ఆయుధాన్ని తన ఆయుధంతో, మెరుపులా పైకి కొట్టి ఆ మెలికే క్రిందికి వంపుగా త్రిప్పి, కత్తిపిడి పట్టిన ముష్టియొక్క బొటన వేలిని నరుకుటకు వాలకమని పేరు. ఆ నరపతి ఆమెను అమితవేగాన నిరాయుధనగా చేయుటకని, ఆ నేర్పుచూపగానే, ఆమె నవ్వుచు అతనికన్న అద్భుతమైన వేగంతో, దానికి మారుపెత్తు కనిపెట్టుకొనుటే కాకుండా, తూర్పు వారియుడు పేకబరకు మెలికతో తన కరవాలము అతని నొసటను సూటి పెట్టింది. మహా కౌశల్యంగలిగిన వాడగుటచేత ఆ నరపతి ఆశ్చర్యంతో చంగున వెనుక్కు దుమికినాడు

అక్కడనుంచి ఘుంఘుమని కత్తులమోతలతో చక్రమును గాపిళ్ళతో పద్నెనిమిది మహూర్తముల కాలము వారిద్దరు ద్వంద్వ సమరం చేసిన వారైనారు. కొంతకాలము ఆ బాలిక మహాశక్తి అయినది చక్కపోటులు, అడ్డకోతలు నిలువుతీతలు, మోకలు వంపులు, అయిమలుపువేటులు, వడివాన లోని చినుకుల్లా ఆ నరపతి చుట్టూ వర్షింపజేసింది. వేటుకు అడ్డుపోటు పం

ఘుక నిలువు తెంపు, మెలికకు జత్తైన వాలిక, తీతకు దాటును వేత, వీనితో ఆ నరపతి ఒక్క అడుగే ఒక్క అడుగే వెనక్కు తగ్గుతూ ఏమరుపాటుకాని చూపుతో కాపాడుకుంటూ ఆ రంగంచుట్టూ మూడుసార్లు తిరిగాడు. విచిత్రమైన నేర్పుతో నరపతి ఒక్క గంతున నూతనగతులు ప్రారంభించి, ఆ బాలికను మడిగుండములోని పువ్వులా, ఆడించివేసినాడు. అంతకన్నను మఱియు మంచివిన్నాణంతో, తన్ను రక్షించుకుంటూ బాలిక ఏటుకు ఏటు, పాటుకు పాటు, కోతకు కోత, బదులిచ్చుచు వెనక్కు తగ్గినది.

ఆ పోరాటము ఇంకను పది మహూర్తములు సాగినది.

౨

ఏ వేగాన వచ్చిందో, ఏ మెఱుపుతో వచ్చిందో ఒక అతి సన్నితమైన వజ్రఘాతమువంటి పోటు, ఆ బాలిక హృదయము కడ గాయము, చేతిలో కత్తి పట్టువీడి నవ్వుతో కళ్ళు మూతపడ. "ప్రభూ! నువ్వు విజయం గాంచినావు సుమీ!" అని అంటూ దిగజారి రణరంగములో పడిపోయింది. ఆమె గుండెలనుండి చివ్వున రక్తపు జల్లున వెడలి వచ్చినది.

ఆ నరపతి నేత్రినాళ్ళా చూసాడు అటూ ఇటూ పడిపోయిన అనపో రాజకుమారిక, ఆ వీరకన్యక వైపు దృష్టి పోనిచ్చాడు. అతని కేమిటో మతిపోయినట్లయింది. ఒక్కసారిగా తిరస్కరించిన ఈ గుచ్ఛబాలిక కూలిపోయింది కదా! అని సంతోషాన నిట్టూర్పుపుచ్చాడు

వెలుగుల మెరుపై, కారుమబ్బులలోంచి, వొంగిపోయే చంద్రకిరణాల దండై, సడలిపోయిన పూలదండలా, ఉన్న ఆ బాలిక మోము చూసాడు తన కత్తి విసరి పారవైచి, చటుక్కున వంగి, ఆ బాలికను ఎత్తుకొని తన హృదయానికి అదుముకొన్నాడు. ఆ నరపతి కళ్ళు నీటిసుళ్ళు తిరిగినవి. "ఎంతటి రాగుండె మనిషిని. ఈ దేవి పాదాల ధూళి తాకుటకైన

అర్హుడను కానే! తుచ్ఛహృదయంతో, — నా వంశానికి ప్రాణం, నా ఆత్మకు పరమేశ్వరియైన నా దేవిని కరకు పిశాచివలె నరకుకొన్నాను, దేవీ! ఒకసారి కనుతెరవరా! మూఢుడైన ఈ పాపిని క్షమించవా?" అని వణకిపోవు కంఠధ్వనితో విలపించాడు.

... ...

మేఘాలతో నిండిన రాత్రిలో ఉదయం ప్రవేశించినట్లా బాలిక కన్నులు విప్పింది. వర్షపు చినుకులతో నిండిన పూలపై ఉదయారుణకమల కాంతి కిరణాలు ప్రసరించినట్లు, ఆమె పెదవుల నవ్వులు ప్రసరించాయి.

„ప్రభూ! ఇప్పటికైనా మీ హృదయం కరిగిందా? ప్రేమించిన నా ప్రియరఘుకీరాని, కర్కశశిలాచ్ఛాదితం అయి ఉన్నదని నాకు తెలునును ఆత్మేశ్వరా!" ఆమె మాటలు ఇంకను అస్పష్టమైనాయి. „ప్రభూ మీ కఠిన హస్తాలు నా పూల పా—ను—పు!" అని ఆమె కన్నులమూసుకొని మూర్ఛపోయింది.

అతని చేతులలో దివ్యవరంలా, అమృతకలశిలా, రూపంతాల్చిన పరమ మోక్షంలా ఉన్న ఆ బాలిక నుదురు పెదవులతో స్పృశించి ఆ నరపతి కన్నులెత్తి „నేను కోరనుకున్న సర్వదేవతలారా! నాకు మీచే ప్రసాదింపబడిన ఈ మహాభిక్షప్రసాదాన్ని మీరే తరలించుకుపోకుందురుగాక!

„ఓ విశ్వాన్ని నిండి ఉన్న ఇంద్రమిత్రావరుణులారా! ఈ మీ దివ్య వరమైన అమృతరహస్యాన్ని ఈ మీ నూతనభక్తుడు అంచులుమాత్రమైనా సాన్నిధ్యం చేసుకోకుండా మీరు తరలించుకుపోకుందురుగాక!

„ఓ సర్వజగజ్జీవుల ప్రియబంధువైన శమనుడా మృకండసుతుని నువ్వు చేకొనిపోలేని యట్లు నాయీ ఆత్మశక్తిరూపాన్ని తరలించుకు పోకుందువుగాక!"

అతని ఆర్తనాదము గజేంద్రుని గాఢదీనాత్మకమైన మంత్రమైనది.

ఆ బాలిక అతని చేతులలో కదలినది. అతనిచే ఆ బాలిక సింహాసనం మీద పరుండబెట్టబడినదాయెను, ఓ నరపతీ! నువ్వు లోకాలను హింసించినవాడవు. నేడు ఈమె సాన్నిధ్యంలో పరిజాదాముడవై పోయినావు.

ఓ నరపతీ! నువ్వు లోకదుఃఖాన్నీ కర్మకాఠిన్యాన్నీ నీ లోచనాల నుంచి ఇంద్రియయుక్తమైన వజ్రిము మేఘాలను కరిగించునట్లు, నీ తీక్ష్ణబాధచేత కరిగించి ప్రవాహాలు కట్టించినావు.

ఆ నరపతి మాతలా ఆమె స్తనవస్త్రము సవరించినవాడాయెను.

ఆ నరపతి దెబ్బతిన్న హరిణమాతను చూచిన శాబకంలా వణికి పోయినాడు.

వెంటనే అపరధన్వంతరివంటి మహాఋషి ఆ బాలికను సమీపించి గాయము పరిశీలించి, హృదయము తప్పి దిగువగా జారిపోయిన ఆ మహాగాయాన్ని ఓషధులచే కట్టుకట్టినాడు.

౬

శిశిరమన్నులు వీడి పరిమళపూరితమైన వసంతము వనవృక్ష శాఖాంతరాల మనోరమ్యములుగా, కషాయకిసలయాలుగా ఉదయించింది.

ఉషస్సులలోని మిష్టుపవలి నూతనసృష్టి ఝుళుఝుళులాడుతూ పొంగి వస్తున్నది.

ఆకాశాన తెల్లని రాయంచజంట. చిగురు గుబురులలో పికద్వయం సరస్సులో కమలంపై లేత సూర్యకిరణం.

ఆ నరపతి ఆ బాలిక మానవత్వాపేక్షితం ముందు ఉదయపూర్వోదయిష్టుడే.

వాన

౧

"ఎల్లి జగ్గాయిపేట యెన్నెంగ నేను పోతే
యెంగరేని వలపులు జల్లే దూడమ్మా, దూడ, దూడా
సిగదీసి కొప్పుబెట్టి సిందూరం బొట్టుపెట్టి
నా అందం నవ్వేపోనూ దూడమ్మా, దూడ దూడా
రంగారంగుల దూడ గెంతుతూ ఎగిరే దూడ
కాళ్లగజ్జె దూడ గంతూ చెంగూల దూడ
దూడమ్మా, దూడ దూడా, దూడమ్మా, దూడ దూడా!!

ఈ పాట వానచినుకుల శృతిలో కలిసిపోతోంది. చిన్న ఇల్లూ, చుట్టూ చిన్న ఆవరణ, ఆవరణ చుట్టూ తాటాకుల దడి, ఆ దొడ్లో ఉన్నవన్నీ పాదులు, పాదుల మధ్యను బంతి చెట్లు, చెట్లపై బంగారు పొద్దుపూలు, గుడిసె గుమ్మంలో, నీలాలు కూర్చుని ఉంది.

జుట్టు దువ్వుకోదు. బొక్కా రంగయ్యదగ్గర కొన్న కుంకుమబొట్టు మాత్రం సూర్యబింబంలా ఆమె నీలఫాలాన ఉదయారుణ కిరణాలు వెదజల్లుతూ ఉంటుంది. విడవలైన ఆమె కన్నుల్లో నవ్వులేదు. కంటికి పెట్టిన కాటుక, కన్నీటితో కలిసి నున్ననైన నల్లనైన ఆమె చెక్కులమీద మరిన్ని నలుపురంగులు రచించింది

ఆమె కూర్చున్న మూర్తిలోనే అతిదీనత్వం అలుముకొనిపోయింది. ఆమె గుండెలో బాధ, కడుపులో చెయ్యేసి కలిచేసినట్లాయి, నిదరల్లె ఆమె

ఒళ్ళు నీరసిస్తోంది. బిగువై, సుందరమై, పూర్ణమైన నవయౌవనంలో తీరని ఆవేదన, సర్వమునూ కృశింప చేస్తున్నవి.

తీయని తన మధురకంఠం జీరవోవ ఆమె పాట సాగించింది.

అద్దరూపాయి పెట్టి అద్దాల రవిక కొంటే,
రవికన్నా చిరగలేదే దూసమ్మా, దూడ దూడా
కోటప్ప తిరణాల్లి కోరిన సవరం తెస్తే కొప్పున్న మాయలేదే
దూసమ్మా, దూడ దూడా !
మూడురూపాయలెట్టి ముత్యాలపాపటబొట్టు
బొట్టున్నా చెరగలేదే దూసమ్మా, దూడా !

ఆమె జీవితమంతా నిండిపోయినాడు ఉప్పరి నాగన్న. నాగన్న పొడుగాటి కోరతలపాగా అందగాడు, గిరజాలు, పెద్దముడిజుట్టు, కాయనల్ల రాతి బండల బలం తిరిగిన వయసుకాడు. వెండి బిళ్ళల తాడు, బంగారు మురుగులు, బంగారు దండకడియం, ఎడమచెయ్యి పైభాగంలో మాయపచ్చ బిందువు కలాడు బంగారుపోగు. ఎర్రరాళ్ళ తమ్మంట్లు, శుభ్రమైన ముతక పంచ ఎగదోసి కట్టుకొన్న దనితనం.

ఈలా, తనకు మొదటిసారి ప్రత్యక్షమైన నాగన్న అద్భుతరూపం, నీలాల కళ్ళల్లో మెఱుపు మెరిసింది. ఆనాడు అతగాడు పాటపాడుతూ తన తండ్రిగారి పొలంలో తనకు తారసిల్లాడు.

"బెజవాడ చిన్నదానా, బాజాబందూలదానా,
బాజాబందూలమీద, మనసేలలేదే ఓ చిన్నదానా !

తన్నుచూచి అతడు ఆగాడు. పాట ఆపాడు. నీలాలగుండె కొట్టుకుంది. పైకుబికి, రానివ్వకూడని రహస్యభావాలు ఆమెలో ఎక్కడో పెద్ద ఏరులా, బయలుదేరినవి. బిగువుగా తొడుగుకొన్న పీలిరవికక్రింద స్నిగ్ధమై పట్టువలె బిగువైన ఆమె వక్షాలు, రవిక ఖైదును పగులకొట్టి బయటికి వచ్చినట్లయినవి,

కమ్మని రంగురంగు చేలున్న భూదేవికి వారు అనుగుబిడ్డలు! వారి పెద్దలు, ఆ కన్నతల్లిలోని ప్రేమను మూగగొన్న ఉవ్విళ్ళు. నల్లరేగడలు, ఎర్రచెక్కలు, నీలెరుపు ఒండ్రుబంగారాలు, తెల్లని గండ్ర ఇసుకలు, బంగారు సన్న ఇసుకలు, నిండిపోయిన ధూళిరంగు చవుటిపర్రలు, వారి గునపాలచే పారలచే మథింపబడ్డవి.

భూదేవిలోని రహస్యాలు, ఆమె కర్కశత్వం, ఆమెలోని కరుణ, వారికి తెలిసియున్నట్లు ఇంకొకరికి ఎట్లు అవగతమవుతుంది? ఆమెలోని రసజ్ఞత్వము వారు నాటులుకట్టి పైకి తెత్తురు. ఆమెలోని మహదైశ్వర్యము గనులు దింపి లోకానికి అర్పింతురు. ఆమె దివ్యప్రేమను కాలువలు త్రవ్వి దేశదేశాల ప్రవహింపజేతురు, గుళ్ళుగా, గోపురాలుగా, భూలక్ష్మికి నూతనాలంకారాలు వారు సమర్పింతురు.

భూసంతానమైన వారి ఒడలు సకల సుగంధాలు మలయానిలునకు అర్పిస్తూ ఉంటును. అందానికి మూలమైన విశ్వాంధకారనిధినుంచే వాళ్ళు సకల సౌందర్యాలను సేకరింతురు.

ఆ ఉత్కృష్టకులంలో వాళ్ళిరువురూ ఉత్తుంగశిఖరాలు. ఆమె చూపులు అతనిపై, అతని చూపులు ఆమెపై; చూపులలో చూపులు కలిసినవి. అతడు మదించిన యౌవనసింహము. ఆమె నూతన తారుణ్యశోభావతియైన ఆడసింహము: ఆమెను చూచి అతడు అనుకున్నాడు.

„పలకనైన పలకవే పంచదార చిలకవే"

అతనిని చూచి ఆమె అనుకున్నది.

„ఓహోరి! నా బావ, ఒయ్యారి నా బావ!
మబ్బుల్లోంచి దిగివస్తివా! మాయదారి నా బావ!
మబ్బుల్లోంచి, దిగివస్తివా!"

౨

ఒక పెద్దజట్టుకు నాయకుడై, ఇరువదెకరాల మాగాణికీ, ఆరెకరాల మెట్టకు భూవసతిగా, సాలుకు రెండువేలయాభై రూపాయల ఆదాయం రాగా, మెరక ఊళ్ళల్లో ఏ నుయ్యో, పల్లపు ఊళ్ళల్లో ఏ చెరువో తవ్వే కంట్రాక్టు పుచ్చుకోనిగాని, ఏ రోడ్డు బాగుచెయ్యడమో, ఏ కొత్తరోడ్డు వెయ్యడమో బోను కంట్రాక్టువద్ద గిర్వర్తునని ఒప్పుకోనిగాని, సాలుకు ఒక వందరూపాయలు పైగా సంపాదించే, నాయుడన్న తనకు ఏకైకపుత్రికయైన నీలాలుకు మంచి సంబంధం తీసుకు రావాలని ఉద్యోగవాళ్ళ గాలించి వెనకాడు. ఏదూరాలైనా ఇంటికి వచ్చిన వరుడుని తెచ్చుకోమని,—తన జిల్లా దాటి, వేరుజిల్లాకు వెళ్ళి, ఒక జట్టుకు నాయకుడై, నాలుగు ఎకరాల మాగాణిభూమిమీద సాలుకు నూటయాభై రూపాయల ఆదాయంగలవాడున్నూ, అందగాడున్నూ, తెలివైనవాడివల్ల సుమారు నూరురూపాయలు ఆదాయము తెచ్చుకోవాడున్నూ అయిన నాగన్నను అల్లుడుగా ఎన్నుకున్నాడు నాయుడన్న.

పెళ్ళైన కొత్తల్లో అత్తవారింటికి వచ్చిన నాగి సంగతులన్నీ జ్ఞాపకానికి తెచ్చుకుంది నీలాలు—

„నాగన్న భార్యను చూచి ఉప్పొంగిపోయాడు. తన అందానికి తగిన అందాలుదనుకు, పొద్దస్తమానాలూ ఉప్పొంగిపోతూ, పాటలు పాడుకొనే వాడు.

“చిన్నదాన, చిన్నదాన, వన్నెల వలపుదాన!
కన్నుల నలుపుదాన, పన్నుల తెలుపుదాన!
చిన్నారి సిగ్గుదాన, యన్నెల యొలుగుదాన,
తిన్నంగ తేలిపోదాం ఓ చిన్నిదానా!

ఓ చిన్నదానా!

అని నీలాలుని తన సందిట్లో బిగించుకొని, వెచ్చిట్లో, ఇంటిదగ్గర నుంచి, ఉద్యోగేరుకు తీసుకుపోయ్యేవాడు.

„నీవు నాకూ జోడుఐతే మల్లెపూల తెప్పగట్టి తెప్పమీదా తేలి
పోదాం పదవే
చల్ చిన్నారిపడుచా తెప్పమీదా తేలిపోదాం పదవే!

సిగ్గుతో నీలాలు అప్పుడు ముసిముసినవ్వులు నవ్వుకున్నది. వాగన్న మెడచుట్టూ చేతులు గట్టిగా బిగించింది. అతని వెడల్పయిన రొమ్ములో తన మోమును గట్టిగా అదుముకొన్నది.

„ఏటే ఆలోచిస్తున్నావు? ఈ కళంగా నడవ ఏసుకోని మనదిద్దరమే ఎల్లిపోతావుంటే నీ మొగంనూస్తా అంతా మరిచిపోయి, ఏళ్ళు ఏలు గడిపేసుకోగల్ను"

„ఎంరంటే నాకు బగుంటిత్తది బాబూ!

„మరి యూపంటే భయంలేదు?

„నువ్వుంటే బయంలేదు"

అల్లాగా! సూత్తావు ను ఎనికలు ఇంగేట్లు నొక్కేత్తా. ఆ బుగ్గలు కొరకేసి తినేత్తా నేను పొలంఎల్లి వొచ్చేటప్పటికి కూడొండక పోతే చెవు డాలెక్క నాగేత్తాను.

„నువ్వు పొలంఎల్లి వొచ్చేటప్పటికి బొచ్చుచేయకూడ వొండి సిద్ధంగా వుంటే సత్యం చెప్పు?

ఏం చేస్తానా! కడుపునిండా చేపలకూరేసుక తినేత్తాను. నిన్ను పోం అని మింగేత్తాను"

ఓ సబ్బా నాకు బయమేటి? నీ కడుపులోనే, నేను దాక్కుంటేను"

నా కడుపులోంచి గుండెల్లోకి పోతావేంటే నీవి ?
,,అవును బావా ! నీ గుండెలూ నిండుతా, నీ నిలువెల్లా నిండిపోతా.
,,కూరలోనే నుంటే, కూర మింగియేత్తే.
గుండెల్లో చేరుకొని, కునుకు తీత్తుంటాను,
నా బావా !
,,గుండెలో దాగుంటే, కోటి రాజ్యాలేలి, ఆకాశమంతెదిగి,
అందాలుతవ్వుతా, నా పిల్లా ! చందురుణ్ణి తెత్తా
నా పిల్లా !

3

అలాంటి తనదొర, తన రాజా, తన బావను, పెద్ద రయితు దూరన్చే యంగా, ఖైదులో ఏయించాడు, గదా ! దేవుడు నేడా ! అమ్మవో గాడేనా ! ఆ ఆలోచనలకి అడ్డంవచ్చాడు ఉప్పరి సెలమయ్య ఆ రోజు పొలం అగ్గి మించుకోడానికి, పెద్ద రైతు, వానలోనే పదిమంది సాలేళ్ళతో వస్తున్నా డని సెలమయ్య కబురు చెప్పినాడు. వాననీరు కారిపోతుండగా తుడుసు కొంటూ ఒగర్చుకొంటూ.

ఆ మాటలు వినడంతోటే నీలాలు ఆవవేసు కుక్కలాగా లేచింది

,,వీరన్నగూడెం అన్నా సెప్పరా !" అన్నది మూలనున్న దుడ్డుకఱ్ఱ పుచ్చుకొని బయలుదేరింది,

వానజడితో విద్యుమందుతూన్న కంటినీరు మాయమైపోయింది. శివంగిలా ముందుకులాగి నడిచింది. పొలంగట్టుమీద నుంచుంది. ఇంతట్లో ఒక వైపునుంచి ఉప్పర్లు వచ్చారు. మరోవైపు నుంచి, పెదరైతూ అతని పాలేర్లూ వచ్చారు. నీలాలు కళ్ళల్లో 'ఎరుపులూ, పెద్దరైతు గుండెల్లో చీకటి పొగలూ కమ్మాయి.

„నా పొలంలో ఏ యెదవ అనుగడలాడో ఆణ్ణి సంపేసి అక్కడే పాతేత్తాను, అంది నీలాలు.

పెద్దరైతు మీసాలు రెండూ కోపంతో వణికిపోయాయి. „ఈ లంజకి ఎంతపొగరూ ? దీని మొగుణ్ణి పొగరణచినట్లు దీన్ని అణచాలి. ఈయాళ్ళకి ఊరుకుంటున్నాను. రేపొద్దున్న అడ్డంవచ్చావా, పదిమందిలో నీ సీర వొలిచి వొంతరేయిస్తాను అని అరుపు అరిచాడు.

„ఓరి చచ్చినాయనా! దొవ్పదమ్మగారి సీర వొలిచిన నాదవ రక్తం, ఆమె బర్త భీముడు తాగాడు గాని, నీరక్తం నేను పుడికిళ్ళ తాగనుటారి అంది నీలాలు. నీలాల్ని కన్నెత్తి సూడలేకపోయాడు పెద్దరైతు.

పొలంగట్టున ఉన్న ఉప్పరివాగన్ను ఇంటిలో ఉప్పర్లందరూ, ఆ రాత్రింతా కూమని కునికిపాట్లు పడుతూవున్నారు

జడివాన కురుస్తూనే వుంది.

„నింగీ నేలా ఒకటయ్యాయి
మునిగినాయి, లోకాలన్నీ,
పెద్దరైతుకు బుద్దే లేదురా.
ఓరన్నా తమ్ముడ నిద్దరపోరా ఆడీగుండెల్లో
నల్లనేలే పరిమళించే
మల్లిపూలూ మొగలీ పూలల్లా !
మొగలి రేకే భూదేవి బాకేరా !
ఓరన్న తమ్ముడ !
మొగలిలోన నా గన్న ఆదేరా !"

వాన పన్నీరుపూచే వాసన. నల్లరేగడ పారిజాత పూలవాసన; గరప నేల మందిగంధం పరిమళం; ఎఱ్ఱచెక్క నేల అగరువాసనా, ఇసుక నేల పెద్ద జాజి పూల సుగంధం, రాతి నేల లవంగంవాసనా, ఒఱ్ఱనేల సమూద్రం వాసనా, సున్నంనేల దాల్చినచెట్టుపూవు వాసనా వేస్తాయి.

ఈ నేలలలో వానలు కురిసినప్పుడు కొంచెం మంచిగంధం కలిపిన ఆయా వాసనలు వస్తాయి. వ్యవసాయంచేసిన భూమి దున్నినప్పుడు. తుంగముస్తల వాసన గుప్పుమంటుంది.

ఈ నేలను తవ్వే ఉప్పర్లకు ఈ వాసనలంటే ఎంతో ఇష్టం.

కాలువలు త్రవ్వి నీరు ప్రవహింపజేసినప్పుడు వచ్చే సువాసన పూలచెట్లపై తోటమాలి నీళ్ళు పోసినప్పుడు వచ్చేవాసన వస్తుంది.

ఈ పరిమళాలన్నీ ఉప్పర్ల జీవితాలలో నిండివుంటాయి నీలాలుకీను గంధాలులేవు. మిరపతోటలో వసంతకాలపు జడివానసే నిండిపోయింది. ఉదయం కాకుండా, పొలంలో నాగళ్ళు దింపారు. ఉప్పర్ల గున్నలు కట్టి పొలం దున్నేశారు. వాన వాటి మట్టం ముబ్బులూ వారిపాట్లారే గదా పొలమూ, వారూ ఒకటే, ఎవరయ్యా నీలాలు పొలంలో అడుగుపెట్టేది?

౪

పెద్దరైతువల్ల బాధలుపడ్డ ఒకడు నాగన్నను ఖైదుపెట్టిన, పబ్లికైలు కాలూరా గ్రామం ఆ రాత్రి రాత్రిపోయి, నాగన్నపేరున. పెద్దవకీలు ప్రఖ్యాతుడు అయిన వీరాస్వామినాయుడుగారిని కుదిర్చి, ఆయన సలహాపైన ఆయన దగ్గరకు పోలీసు సబ్‌ఇన్స్పెక్టరుగారిని వానలోనే జట్కాబండిమీద లాక్కువచ్చాడు. వీరాస్వామినాయుడుగారు కథంతా విన్నారు ఆయన హృదయం కరిగింది. నాగన్నపొలందగ్గర అల్లరి జరగకుండా, చూడవయ్యా అని సబ్‌ఇన్స్పెక్టర్ని నాయుడుగారు ఠంకించారు.

నాగన్న వాళ్ళ ఉప్పర్లపల్లె, ఒక పెద్దగ్రామానికి చివారు, ఆ గ్రామంలో పెద్దరైతుకు నూరెకరాల ఒక పంపును ఆనాటి వాడన్న మూడెకరాల పంపూ ఉంది, పెద్దరైతుకు ఆ చుట్టుప్రక్కల గ్రామాలల్లో అయిదారు వందల యకరాల భూములున్నవి. కలెక్టర్లే పెద్దరైతు గాదికింద బంగారం తిరిగే మూషికాలు.

నాగన్న పొలం, కాలవగట్టు పొడుగునా ఉంది. ఆ పొలం పెద్ద రైతు నూటెకరాల కంపుకూ, కాలవకూ అడ్డుగా ఉంది. తలుచుకుంటే నాగన్న మూడెకరాలలో ఆకుమళ్ళు మిలమిలలాడిపోతూ పొట్టకు వస్తాయి. కాలవ వదిలితే అయిదు నిమిషాలలో పొలం తడిసిపోతుంది.

పెద్దరైతు ఈమూడు ఎకరాలు అమ్మమని కోరాడు. నాగన్న రక్తపుబొట్టులు ధారపోసి కొన్న పొలం ఎల్లా అమ్ముతాడు.

అమ్మ నేను బాబయ్యగారూ అని మనవిచేశాడు.

ఎంతమందిచేతనో చెప్పించాడు. పెద్దరైతు. నాగన్న అందరిదగ్గరా "స్వామీ ! నా ప్రాణాలాభూమిలో ఉన్నాయన్నాడు.

పెద్దరైతుకు కంటగింపు వచ్చింది. బెదిరించాడు. రెండురెట్లు ఖరీదిస్తానన్నాడు బదులాయిస్తు మంచిభూమి యిస్తానన్నాడు. నాగన్న "నసేమి బాబూ ! భూమి నా పెద్దలారిచ్చా. సిన్నదే నీలాలని తలవంచుకొన్నాడు.

"సరే ఒడ్డిగోడకా ! నీభూమీ దక్కదు, నీలాలు నీకుదక్కదురా!" అన్నాడు

నాగన్న కోపంతో వణికాడు, తలవాల్చుకొని తనగూడెం పోయి, నీలాలను, తన హృదయానికి అదుముకొని, కంట నీరెట్టాడు.

"ఏటి బావా! అని, ఇంది నెత్తినీలాలు భూదేవి గజగజలాడింది కాబోలు! ఆ మర్నాడు పెద్దవాన ప్రారంభించింది. వానతోవచ్చి నాగన్నను అరెస్టుచేసి తీసుకుపోయి తాలూకా గార్డులో ఖైదుచేశారు పోలీసు వారు. దొంగతనం నేరం, మేజిస్ట్రేటుదగ్గర కేసు.

౫

ఉరుములూ మెరుపులు; వాన దబ్బాటుతనం వదిలి తుంపరగా మారింది. పడమటి దిక్కున తెరిపి కనబడింది.

పుట్టింటికి పోకుండా ఉన్నాది నీలాలు భర్తకోసం అతని యింట్లోనే ఉంది. నీలాలింటికి ఉన్నారి పెద్దపెళ్ళాం వచ్చి, నీలాలుకు ఆసరాగా ఉంది.

తిలివరకు నీలాలుకే భూమి కాలం కిచ్చి చక్కాపోయాడు. నీలాలు మున్నాడు సాయంకాలం వాన వెలిసి చూడి, పొలం, మొదుగాకు ఊడ్చిస్తే బాగుంటుందని అనుకొంది.

„ఏరాడ నున్నావు నా బావా!
ఏమి సేత్తున్నావు నా బావా?"

అని అనుకుంది నీలాలు. చలమయ్య అన్న పెదకాపుగోరి దగ్గరకు పంపి నాడు కదా! ఇంకా అన్న తనబావ ఊసెట్టుకొని రాలేదు" అని తనలో మాట్లాడుకుంది.

వెంటనే వెనకాలే వచ్చి ఎవరో కళ్ళుమూశారు. చూరది; ఎత్తివేళా కోళ్ళాలు, ఒదిలేయి కళ్ళు మూస్తావేం? ఓ లెంమురా! కుం! చంపేత్తాను. చేతులు తీయావేరా? అని యొక్కడాలేని బలంతో చేతులు లాగిపారేసి, వెక్కిలా తిరిగింది నీలాలు.

ఎదుట నాగన్న నవ్వుతో „ఎంత బలం ఉందే నీకు పిల్లా! నా యేళ్ళు రగతం వత్తున్నాయి చూశేటి" అన్నాడు.

„నా బావే!" అని ఒక్కాకంతున అతనిమీద వాలిపోయిందినీలాలు.

„పెదరయ్యగోరు చేనుమీద ఇడకల చేయించాడు, అన్ని నువ్వే కట్టించావంటగా? నీ మెడలో బంగారుగుళ్ళ పేరు తాకట్టుపెట్టావంట. నువ్వు మాలచ్చివే పిల్లా! అని నాగన్న పలుకుతూ, నీలాల్ని గుండె కదిమేశాడు.

వాన తగ్గింది, సాయంకాలం యెంత, బంగారు రంగులు చల్లిందా కౌగిలింతలో ఉన్న దంపతులమీద.

„ఇద్దారి మనసూ ఒకటైపోతే,
పొద్దున్న పూసేదు మాదెట్టుపూలు,
ఇద్దారి బతుకులు ఏకమైపోతే
సందేల సూర్యుడు సెంగుణ్ణి ఇచ్చు,"

భూమి ముసిముసిలవ్వులు నవ్వుకొంది.

నాగరాజు

౧

అనగా అనగా ఆంధ్రదేశంలో, పినాకినీ తీరాన్న, సింహపురి పెరుమాళ్ళ దేవాలయ మండపంలో ప్రతి సాయంత్రం, చిఱుమబ్బులన్నీ కరిగిపోయే, దివ్యవీణాగానం వినిపించేది. దేశదేశాల్నుంచి ఆ అమృత స్వరాలు వినేటందుకు వృద్ధులు, యువకులు, నవతుషార పరిమళగాత్రులు, అంతా వచ్చి, పులకరాలతో, తన్మయత్వం పొందేవారు. మండపంలోనూ మెట్లమీదనూ రంగురంగుల వస్త్రాలతో వెన్నెట్లో విరగబడే, సముద్రపు కెరటాల్లా చిత్రమై పోయేవారు. కొన్ని నయనాలు, నిమీలితములై పాద్యమి నాటి చంద్రవంకలా చెమరించేవి. విస్ఫారిత నయనాలు కొన్ని చైతన్యం వదలి బంగారుకిరణాలనీటిలో మునిగి విహరించే చేపలరీతిగా, తళుకులాడేవి.

ఆ మండపంమీద సౌందర్యం మూర్తిపోసిన ఓ యౌవనుడు, దంతం, మంచిగంధం తీగెలు సాగిన వీణ మేళవించి, గౌరీశంకర శృంగాన్నై, మంచు మరిగే విమలగాంధర్వం, జగన్మోహనం చేసినాడు. బంగారం ఒరిసే ఒళ్ళు. తెలుగు పల్లవుల కెంగేపుగం — ఏనుగుల కుంభస్థలాల్లాంటి భుజాలు, పర్వత సానువంటి వెడదరొమ్ము, నల్లటి ఉంగరాల జుట్టు, చిలుకముక్కు, విశాలమైన ఫాలం, ఆ పదునుపాటగాడు, వీణ వయ్యారంగా, వల్లెవాటు వేసుకొని చిక్కుడుకాయల్లాంటి వేళ్ళతో తీగెలు సవరించి మెట్లునొక్కుతూ వీణ పాడుతూంటే, పేరుపొందిన గాయకులు, వైణికులు వినటానికి వచ్చి, దినం దినం ఆ పట్టణంలోనే నిల్చిపోయేవారు.

సహజ సంగీత రసోద్రేకం కల యువజనులు, అతని పాటలు విని, ఆయన్ని గురువుగా ఎంచుకొని, ఆ మోస్తరుగా వీణెలు మేళవించి, ఇళ్ళ దగ్గర సంగీతం నేర్చుకుంటూ ఉండేవారు.

అక్కడికి ఒక పరాయిదేశం మనిషి వచ్చి భయంకరంగా ఆకర్షించే కెంపుకళ్ళతో, ఊగిపోతూ పాట వినేవాడు. అతని ఆకుపచ్చని తలకు పంచెకూడా ఆ సంగీతం వినేటట్లే కదలాడేది.

౨

ఒక సంధ్యాకాలంలో—ఆ వీణాధరుడు, హాయిగా కొత్తపాట ఒకటి మోహనమైన గాత్రం కలిపి తీగలపై మోగించినాడు. సభ్యులందరూ పరవశులై పోయినారు.

చిరునవ్వులో ఆ పాటకాడు అందరినీ చూచి, పరాయిదేశం మనిషిపై చూపు నిలిపి, ఓ నాగరాజా! నే పాడే ఈ నూత్న ఫణితులలో అపశ్రుతి ఏమాత్రం కలిగినా, ఈ నా కుడిచెయ్యిపై కాటేసి, నన్ను దహించవలసింది అని అడిగినాడు. గుండెలు పగిలే, పామునవ్వులో ఆ పరాయిదేశం మనిషి లేదన్నట్లు తలతిప్పాడు. ఒక్క నిమేషం నిర్మల నీలాకాశంవైపు చూపులు పోనిచ్చి కన్నులరమూతలువడగా, స్ఫటికంలాంటి, చెక్క వీణాదండాన్ని కౌగిలించి, ఒక్క విచిత్రగానం ఆలాపం చేశాడా బాలమూర్తి. కొండవాలాల్లో పరుగులెత్తే వాగుల పాటలు నిశ్శబ్దం పొందింది. పక్షులు కేరసై ఉదయం మంచు గుళికలు చెట్ల లేత చిగురుటాకులనుండి క్రింద సెలయేటి నీటిలో తాళంరీతి పడి మారుమోగాయి. వృక్షముల గానమైనవి, వాంఛ్య రాగాలలో జీరలు పోయి, తీగెలు సాగి, పలవలై తలపులు కలయమైనది. గంభీరసముద్రవీచికల హోరైంది. కథల పాడింది ఒక్కటై ఘనరాగమై పోయింది. సర్వనభోమండలాలు ఊగించి, ఒక్కమారాగి, చటుక్కున తారాలోకపై మాయమైంది ఆ పాట.

3

ఈ గానాల నడిలో తన్మయుడైపోయి, ఆ పరాయిదేశం మనిషి కన్నులై, చెవిగా విన్నాడు. ఇటు నటు తాండవించిపోయాడు.

ఆ సమయంలో, అతని శిరస్సు వెనక మూడు సర్పశిరస్సులు బయలుదేరాయి. ఆ తలల్లో మణికిరీటాలు పొడచూపినై.

ఆ జనసమూహంలోంచి ఆజానుబాహుడైన ఒకవృద్ధతపసి లేచాడు. అతని జడలు పాలసముద్రం పరివాహాలైనై. అతని పొడుగాటిగడ్డం వెన్నెల్లో స్నానం చేసే తెల్లనిమబ్బయింది, మహాసత్యం తెలిపే తీక్ష్ణ దృష్టితో ఆ పడుచుపాటకుని చూచి "అబ్బాయీ! కొన్ని ముహూర్తాల క్రితము నీపాటలో అపశ్రుతిదోషముందా? మహాజ్ఞానం దానికి లోపం ఉందా?" అని కళాపశ్రుతిదోషశిక్షా రూపమూర్తియైన ఈ పాములరాజు నడిగావు అని ఆ పరాయిదేశం మనిషిని చూచి, "ఓ నగరాజా! ఈ గానగర్వి సంగీతంలో అతులిత దివ్యానందం ఏ పక్కనుంచి వస్తుంది. పూర్వసంప్రదాయాలన్నీ త్యజించి, హేయమైన మార్గ్న ఫక్కీని సృజించాడు. గాంధర్వస్మృతి ద్రోహుడైన ఇతనికి మరణమే శిక్ష" అని హెచ్చరిస్తున్నాడు.

ఆ మాటల కంటా హాహాకారం చేశారు — ఆ పరాయిదేశంమనిషి వణికిపోతూ దీనంగా అతనికేసి చూశాడు. తలవాల్చి ఒక నిమేషం ఆలోచించాడు. ఇమ్మని నిట్టూర్పుపుచ్చాడు. ఇంతలో ఆ పరాయిదేశంమనిషి కళ్ళు మూతలు అయ్యాయి. చూస్తుండగా, అతను కరిగిపోయాడు. దేహమంతా, తళుకుతళుకుల పొడలున్న సర్పదేహమయింది. మనిషితల మాయమయింది:

ఎఱ్ఱజీరల నాలుకల ఆడిస్తూ మూడుఫణాలు ఛత్రాలయ్యేటట్లు ఆడిపోయినవి

౪

తేజస్సు నిండిన మోములో చిరునవ్వులు తాండవించగా, ఆ బాలకుడు కాటుకై సూర్యకిరణంలాంటి తన చేయి ముందుకు చాపాడు. ఆగు ధగధగల పొడవైన దేహం, ఆకసమట్టాలు ముట్టుకొంటూండగా, బుస్సుమని, ఆ నాగరాజు పడగలు వెనకకు పోనిచ్చి, మెరుపులా కాటు వేయబోయే చిటికలో లోకాలు కదిపే తీగ పాటలస్వనంలో "ఆగు" అని మాటలు వినబడ్డాయి. ఆ మండపంమీద ఒక స్తంభాన్ని ఆనుకొని దినదినమూ పాట వినడానికి వచ్చే ఒక బాలిక దివ్యసౌందర్యగాత్రి, పద్మంలాంటి దక్షిణ్యాచాపి, నాగరాజును ఆగుమని సన్న చేసింది. శృతులన్నీ మురిసిపోయే చూపుతో ఆతడ గని చూచి, ఓ పూర్వసంప్రదాయీ, ఈ మహా నవ నూతన సంప్రదాయము నీపూర్వసంప్రదాయమున కవసరిత తీసికొనిరాలేను. ఈతని కొత్త పోకడలు, అద్భుతానందం ఇస్తున్నవి. నీపూర్వసంప్రదాయమంతా అనేక యుగాలలో, అనేక కళామూర్తుల కొత్త ఫక్కీలతో నిండివున్నదే వెనుకటిమార్గముల కేమాత్రమూ అవసృతిరాని కొత్తదారులు ఉత్కృష్టమైనవి. అనేక సంప్రదాయకర్తలవలె ఈ నూతన సంప్రదాయాని కీతడు మూలపురుషుడు. కళాధిదేవికి ఆనందాత్మయైన నా కీత డీ నూతనకుసుమం అర్పించాడు. అది ప్రేమతో అంగీకరిస్తున్నాను అని ఆమె వీణాపల్లవపాణియై వెలుగుల అంతర్హిత అయిపోయింది.

"ఓ కళాకుమారా! నువ్వు ధన్యమూర్తివి. నీ పాటలు లోకంలో వెదజల్లు. నీ దివ్యగీతికానాదం దిగంతాలు కరిగేవరకు లోకాల్లో పాడుల నూతనియ్ అనంతసత్వాల అవతరించనియ్ అని పలికి ఎక్కడికో పోయాడు ఆ పరాయిదేశం మనిషి, ఇంతలో మాయమైపోయాడు.

గుడ్డిపిల్ల

౧

తాడేపల్లిగూడెం స్టేషనులో ఎక్కింది. ఆ బాలిక, బెజవాడ నుండి. కూడా ఒక చిన్న పిల్లవాడు, ఆ బాలిక చేయిపట్టుకొని దారిచూపుతూ వున్నాడు. చినిగిపోయిన గుడ్డల్లో కుసుమాల్లో చంద్రుడిలా వుంది. ఆమె, ఆమె అందం ఆమెకే తెలీదు.

„వికసితవల్లీ మృదూదరణా కరుణా వితరాణా గానాధరాణా” అని పల్లవి ప్రారంభించింది. ఒక్కసారిగా పెట్టె నిశ్శబ్దత అవలంబించింది. విరిసిన వసంతోదయంలో మల్లికా పుష్పసుగంధంలా, ఆ కిన్నెర స్వరం మహావేగంతో పరుగెత్తుతున్న రైలుహోరు శ్రుతికాగా, ఆ పెట్టె అంతా ప్రవహించింది.

„జనవీథుడావా ఆర్ద్ర దండాకారుని” అంటూ హృద్యంగా సాగిపోతున్నది కొండచిలువ పెనవేసుకొన్న జటిల్లా. చైతన్యరహితులై వింటున్నారు యావన్మందీను.

„మౌని వేషధారివై చదివేవానివీ” ఎవరిభావ గాంభీర్యం ఎంత వుందో ఆ గొంతు. నీలమై నిర్మలమై కాంతి దాల్చింది.

ఆమె కనులు రెండూ గాఢంగా విరిసిపోయి, వీగిపోని వేసవిలా చెరి వుంది. కళ్లు మూసుకున్నట్లే వున్నవి కాని పంక్తా సాగరహితాన్నై ఎండిపోయిన చెరువుల్లా మెరుస్తున్నా, తీర్చి దిద్దిన కనుబొమ్మలు, సన్నమైన ముక్కు, చిన్న నోరు, పలికే పెదవులు, ఆమె మొహాన సుందరశ్రీ సాక్షాత్కరింప చేస్తున్నవి.

ఆమె పాట ఒక సెలయేరులా మర్మరించింది. రాళ్ళగుట్టల్లో జలజల లాడింది. సుడి గుండాలు చుట్టింది చెట్లనీడ సమతలంలో పోయింది, ఆగింది ఒక బండరాయి కింద మాయమై అవతల తిరిగి ప్రత్యక్షమైంది.

ఆ గానం శ్రావణ మాసపు పచ్చికలా, అల్లుకు పోయింది. శరదృతు పుష్పాలై వికసించింది. నవ వసంత మల్లే ఆనంద పర్వమైపోయింది.

౨

అప్పుడే ఒక స్టేషనులో ఎక్కాడొక బ్రాహ్మణోత్తముడు. వచ్చి రాగానే ఆ పాటకు అడ్డంవస్తో ఒక హాస్యవచనం అన్నాడు. ఆత్మానందం మానవాతీతం కాబట్టి గొంతుకల్లా మునిగిన వాళ్ళల్లా, మనుష్యులు ఆ ఆనందం అట్టేసేపు భరించలేరు. ఈ హాస్య వచనం ఒక్క సారిగా ఆ పెట్టెలో వున్న మానవలోకానికి నిట్టూర్పు యిచ్చింది. తెప్పరిల్ల జేసింది. ఆ బాలిక పాట మానివేసింది.

కొత్తగా వచ్చిన హాస్యగాడు జబ్బు-హాస్యంతో ప్రారంభించాడు. తనకు తగని జబ్బున్నాడు. అవి తింపి జబ్బు భోజనానికి వెడితే వొంగి పెళ్ళి వారికి చేసిన శాకపాకాలన్నీ తన విస్తట్లో నే మాయమాతో వుండే వైట వైద్యుడిది. 'మహా రోగం' అన్నాట్ట. దానికి ఉపయోగాన్ని మినహాయిన్ని కాటకాయలంత హాతిరించేసి ఒక శేర తేనెపాకం అనుపానంగా, ఒక దజేను సేవించమన్నాట్ట ఇత్యాది హాస్యంతో. కోమటి హాస్యం బాపనహాస్యం గొల్లహాస్యం బుడబుక్కల హాస్యం, కుక్కకూతలు, పక్కికూతలు, కుప్పే కాదు ఆ రైలు పెట్టెలో మనుష్యులు విరగబడి నవ్వారు. కళ్ళొత్తబడి అందరి నీళ్ళుకార్చినా డొక్కలు నొక్కుకున్నారు, ఒకళ్ళ మీద ఒకళ్ళు పడ్డారు. ఎంత హాస్యానికైనా చిరునవ్వులు మాత్రం చిలకరిస్తుంది హిందూ స్త్రీ జనం. అక్కడ ఆడవాళ్ళు ఒళ్ళుమరచి నవ్వు పొంగుల్లో ఊగిపోయారు.

అక్కడినుంచి డబ్బు వసూలు చేయడం ప్రారంభించాడు. కొన్ని అణా కానులు, అర్ధణాలు, రెండణాల కానులు గలగల అతని హస్తంలోకి ప్రవహిస్తూ అక్కడే మాయమయ్యాయి. అతగాడు కొంచెం గుంటుపల్లి భాగ్యరుడి ఇంద్రజాలం కూడా ఎరుగున్నవానిలా కనబడ్డాడు. ఒక పన్నెండణాలదాకా పోగుచేసిందిగాబోలు అంతా „హూస్సని" తెల్లపోయి చూస్తూవున్న ఒక కుఱ్ఱవాడిలాగు లొంచి గలగల గాలించాడు. చిల్లరంతానూ, „అమ్మదొంగా" అన్నాడు పెట్టె అంతా ఘొల్లుమని నవ్వింది.

„మీరు చల్లగా వుండాలి, నేను పచ్చగావుండాలి. మీ ధాన్యాలు వాగాది నిండాలి. మీ నవ్వులోంచి ధనవర్షం కురియాలి. జయా! విజయీ భవ దిగ్విజయీ భవ!! మీరెప్పుడూ రైలు ప్రయాణం చేస్తూ వుండాలి. బాబూ! సెలవండి అని తర్వాతి స్టేషనులో దిగిపోయాడు. కేరే పెట్టె ఎక్కాడు కాబోలు,

3

ఇంతసేపూ ఆ గుడ్డిపిల్ల నిర్ఘాంతపోయి వింటున్నది అప్పుడప్పుడు కిలాకిలం మాటలికి చిరునవ్వు నవ్వుతుంది. కూడా వున్న ఆ పిల్లవాడు పకాలున నవ్వుతూ వున్నాడు—హాస్యం పొడుగునా.

ఆ బాలిక, గొంతుకు సవరించుకుంది.

ఎంతని వేడినా, ఎక్కడవుందువో

కంతు జనక రామా!!"

అని హాయిమనే కృతి ఒక్కటి ఆలాపనచేసింది.

ఆ హాసిగాడి మాటకే పక్క ఆయనికి జ్ఞాపకంచేస్తూ విరగబడి నవ్వుకుంటూ వున్న ఒక ముసలి కమ్మాయన „వుండ్ పిల్లా! వుండు" అన్నాడు.

ఆ బాలిక అల్లాగే నిల్చుండిపోయింది. ఆ పసిపాప డబ్బు అను కోవడానికి ... మాట్లాడుకుంటావు; చిల్లకి అయిపోయిందిరా! అని వరుసగా అంటూనే వున్నారు.

ఆ బాలిక అల్లాగే చైతన్య రహితంగా నిల్చునేవుంది. రయిలు కదిలి పోతూనే వుంది.

ఆమె కన్నులు వరూలయ్యాయి. ఆ అంధబాలిక జ్ఞానశూన్యాలైన కళ్ళల్లో నీటిబొట్లు తిరుగుతూనే వున్నవి. ఆమె నిర్మల హృదయం మాటకేని ఏడుపులో నుండి తిరిగింది. పిల్లవాడు వచ్చి ఆ అణాన్నర ఆ బాలిక చేతుల్లో పెట్టాడు. ఆమె మొహం వంక తేరిపార చూశాడు. ఆమె చెయ్యి పట్టుకొన్నాడు. వాడి తేటమనస్సు చిరునవ్వు నవ్వింది. వాళ్ళ ఇద్దరికీ ఒకళ్ళ హృదయం ఒకళ్ళకి విస్పష్టమే. ఇద్దరు ఒక తీయని భావాల యిరికి కూల బడ్డారు. ఒదిగిపోయారు. చూపులేని ఆ బాలిక కళ్ళు, మూగ పుట్టిన ఆ పిల్ల వాడి హృదయం ఒకటికొకటి ఆలింగనం చేసుకొన్నవి. ఆ బాలకుడు కంటినీరు ఆ బాలిక చేతులు అద్దుకుని అప్పగించిపోయాడు.

౪

ఆ బాలిక పాట పాడించేటందుకు ప్రాణ్యమే ఒకవ్యక్తికి ఆ రైలు పెట్టె ఎక్కాడు అతడూ రైలు బిచ్చగాడే. ఒక చెయ్యి లేదు

ముప్పై యేళ్లుంటాయి చింకిగుడ్డ, చినిగిపోయిన చొక్కాలో ఒక పిల్లంగ్రోవి ఎడంచేత్తో పట్టుని రైలు ఎక్కాడు అప్పుడే ఆ బాలిక తన దివ్యగానం ఆలాపన చేసింది. తన్మయత్వంతో ఆగిన కథంగా చూస్తూనే వున్నారు.

పరిపంచం అంటే కోదండంగలవాడు వెనక రైల్వే పోర్టరుగా వుండి రైలుక్రింద పడిపోయి చేయి పోగొట్టుకున్నాడా బిచ్చగాడు. ... అనేవాడు

లేకుండా వుండేవాడు. జేబులోవచ్చిన రాలుగాణీల్ని మిగుల్చుకుంటూ కష్టపడ్డవనులో అర్ధణాలు దొంగతనం చేసిన వస్తువులు అమ్మగావచ్చిన డబ్బూ. రైలులోంచి దిగిన దొరసాన్ల సామాను మోసినందువల్ల వచ్చిన కూలి, టిక్కెట్లు లేని దొంగ ప్రయాణీకుల దగ్గర నుంచి గాజుపెంకుల దగ్గరనుంచి పోనిచ్చేందుకు లంచం మామూళ్లు. అంతా కలిపి నాలుగువందలు మూట కట్టాడు. ఎండల్లో చెయ్యిపోయినందుకు, రాజమండ్రి పెద్ద ఆస్పత్రిలో మూడునెలలు వున్నాడు. అప్పుడు తాను ఇంటిలో దాచుకున్న డబ్బు ఎవ్వరో పట్టుకుపోయారు. ఉద్యోగం పోయింది. పెండ్లి లేదు. దాంతో అతనికి మతిపోయింది. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు. చిన్న నాళ్లను కొందరు గురువులు వుంటారు. అతను ఓ గురువుగారి పిల్లల్లోని మంచివాళ్లగా వుండడం, అందుమీద వేదాంతం పాటలు, భక్తిపాటలు పాడడం నేర్చుకున్నాడు; రైలు దిగ్గా సాగించాడు

రైలుగా గోవిందా చేసిన్నా! ఆ వచ్చిన డబ్బు కాఫీహోటళ్లలో తినడం, కల్లుపాకల దగ్గర కొట్లాటలకు పోసి, వ్యసనపు వారసి, గర్భగారి హంగా సేవించి పిచ్చిగా నిద్రపోవ్వడం, మహాయోగంలా వైరాగ్యం సంపాదించింది, అనుకొంటూ వుంటాను,

అలాంటివాడు ఆ గుడిపిల్ల పాటవిన్నాడు. అతని మొఱటు మనస్సు గాలిలో వూగిపోయిన దోహదం చేసిన మొండి చెట్టు చిగురించినట్లు చిగురు దాల్చింది. ఏ ఆవేశమో అతని తెలియకుండా అతనికి కర్తవ్యం తెలిసింది.

మనుష్యుల దండలక్ష్యంగా, కలికట్టగా సాగిస్తే అతనికి అపహాస్యం చేసిందని ఎవ్వరూ లెక్కచేయ్యకుండా, ఆ గుడిపిల్లను నిరసించగానే, అతడు నాటైపంచిన కాగుపన్ను అయిపోయినాడు, తాను పొదుపుగా పోగుచేసుకున్న అరణాల డబ్బులూ ఆ అమ్మాయి చేతిలో పోసి, రైలు

అనగానే దిగి వచ్చేస్తోతూను. ఆ అమ్మాయికి ఇంతడబ్బు ఎవరిచ్చారో తెలవలేదు. "దేవుడులాంటి దయగల వ్యక్తి ఎవరిచ్చారో" అనుకున్నది.

౫

ఆగుడ్డిపిల్లకు జ్ఞానం వచ్చినప్పటినుంచీ ఇల్లా డబ్బు వస్తూవుంటూ వుంది. రైలు వస్తున్న గ్రామంలో ఒక పెద్ద కుటుంబీకుడు, మంచి అంతఃకరణగల వాడు రైతు ఇంటిలో ఒక వంటమనిషి వుండేది. ఆ ఇల్లాలు ఒక పెద్దగాయని తనపిల్లకు సంగీతం నేర్పిస్తూవుంటే వీళ్లు వాకిట్లో కూర్చుని సంగీతం చెవులారా వినేది. ఇల్లా ఏకలవ్యుడిలా అద్భుతమైన గానవిద్య సంపాదించుకుంది. డబ్బివ్వాగా వచ్చేది ఆ డబ్బు ,, మహా ఇల్లాలైన రైతుభార్యకు దాచ యిచ్చేది.

పెద్దవుతూ వున్నకొద్దీ ఏదో భయం. సిగ్గు కలుగుతూ వుండేవి. డబ్బి తిన్నగా వెళ్ళక ఇదివరకు పోగుచేసుకున్న డబ్బులు కష్టం చేసుకుని గంజికాచుకుంటూ వుండేది. తల్లి ఎవరో తండ్రి ఎవరో, ఎల్లా ఆ రైతు ఇంట్లో చేరిందో ఆ పిల్లకు ఏమీ తెలియదు.

ఒకరోజున చీకట్లో డబ్బిచ్చిపోయి మధ్యాహ్నం కాల్వగట్టున వంట చేసుకుంటూ వుండగా, ఒక పసిపిల్లవాడు మూడేళ్ళవాడు ఆ అమ్మాయి దగ్గరకు వచ్చాడు. ఎక్కణ్ణుంచి వచ్చాడో! ఆ గుడ్డిపిల్ల అతని నెత్తికి తీసుకొంది. అప్పట్నించి వాళ్ళిద్దరూ, ఒక తల్లి కడుపున పిల్లలా అయ్యారు. అతడు దారి చూపించడం, ఆమె పాట పాడటం అల్లా నాలుగేళ్ళు గడిచినై,

౬

ఆరోజు సాయంత్రం కాల్వగట్టున వంటచేసుకుంటూవుంది. పిల్లవాడు చితుకులు ఏరితెచ్చి యిస్తున్నాడు. ఆ సమయంలో ఆ సంధ్యాకాల కాంతుల్లో ఒక పురుషుడు ఆ చెట్టుకిందికి వచ్చాడు. అతని మొహం

చిరనవ్వులు నవ్వుతూవుండే గుడ్డిపిల్ల ఆ కబోది చెవులు, శరీరం యావత్తూ అతి సున్నితమైన గ్రహణశక్తి సంపాదించుకున్నాయి. ఆ కొత్త మనిషి రాక కనిపెట్టింది.

“ఓరే ఎవరురా! ఆ వచ్చింది”

ఆ పిల్లవాడు ఆ మనిషి దగ్గరకు పరుగెత్తుకు వెళ్ళాడు. అతని కుంటి చెయ్యి చూశాడు. పిల్లంగ్రోవి చూశాడు.

“ఆ కోడా మనిషి”

ఆ పిల్ల గ్రహించింది. ఆమె తెలతెలపోయింది. గుండె కొట్టుకుంటూ తల వాల్చుకుని పాట చేస్తూ వుంది—

ఆ మనిషి పిల్లంగ్రోవి తీశాడు.

“ఏమిర ఉత్సాహం సీత,
స్వర్గాలతో తేదాలురాత—”

అని పాట పాడినాడు. అతని ముక్కలైపోయిన ఆ వంశి అంతా ఆక్ర మించుకుంది, ఆ పిల్లవాడు అతని దగ్గరగా చేరి మొహంచూస్తూ కూచున్నాడు ఆ అమ్మాయి పాటచేస్తూ వుంది—

“రారోరి చిన్నవాడా, మావాడా
రారోరి చిన్నవాడ—”

చీకట్లు పూర్తిగా అలుముకువస్తూవున్నవి. నక్షత్రాలు మినుకుమినుకు మంటూ ఆకాశాన్ని అలంకరించాయి.

„ఎందుకైనా ప్రుంచివావూ బృందకాననాలో
రామయ్యగ్యంద్రీ...”

ఆ బాలిక వంటపూర్తి అయింది. దీపం ఆర్పేసింది. బిడ్డగాడు ఆమె దగ్గరగాపోయి కూచున్నాడు.

ఎడంచేయి పొంగింది. అది పిల్లంగ్రోవికి నోర్పుగాని కుడిచేతి వేళ్లతో వూదుతాడు.

„నీకూ నీవారులేరు నాకూ నా వారులేరు
ఏటిఒడ్డునా ఇల్లుకడదా రంగదా !"

ఆ పాట అమృతమయంగా, ఆ చీకట్లో వ్యాపించింది. కాంక్షల్ని నిర్మలంగా దీవించినై.

„నాకు పెళ్ళిలేదు నేనూ ముక్తిదాసినే. మనం ఇద్దరం ఎందుకు పెళ్ళి చేసికోకూడదు? "

ఆ అమ్మాయి ఆలోచించుకుంటూ వుంది. వేయి ఆలోచనలు పోయాయి. ఒళ్ళు ఒణికింది. అప్రయత్నంగా అతని దగ్గరకు జరిగింది. మొహం తడిసింది. దేహం తడిసింది. ఆ మనుష్యునికి వళ్ళు జలదరించింది. ఆ చింపిగడ్డ అమ్మాయి అప్సరలా తోచింది. తన జీవితం జ్ఞాపకం వచ్చింది. ఒక గుడిలో మోకరించిన, భక్తుడయ్యాడు. ఆ బాలికను గట్టిగా తన గుండె కదుముకుందామనుకున్నాడు. చూపులేని ఆ కళ్ళు మూసి కళ్ళనీళ్ళు నింపుకున్నాడు. ఆ బాలిక అతని తల నిమిరింది. కళ్ళు తుడిచింది. అతని గుణగణాలు ఏలా అర్థమయ్యాయో!!

„ఆ పిల్లవాడు నాకు తమ్ముడు. చిన్నతనాన్నుంచి పెంచుకున్నా."

నాకు తమ్ముడే, నా బిడ్డడే అవుతాడు. ఇక్కణ్ణుంచి నేనూ పెంచుకుంటా."

ఆ నక్షత్రాలే సాక్షిగా, పవిత్ర ప్రవహించే గోదావరి నీరు సాక్షిగా, వాళ్ళిద్దరూ ఆ మధుమహాస్వప్నంలో భాగ్యదేవతల్ని ధ్యానిస్తూ ఒకళ్ళ కౌగిలింతలో ఒకళ్ళు కలసి విలీనమై కరిగిపోయారు.

ఆ పసిపిల్లవాడు స్వప్నంలో „అక్కా" అని నవ్వుకున్నాడు.

ద్వేషము.

అంకితము : ప్రియబావ సోమశేఖరశర్మకు గాఢాలింగనంతో

(ఈకథా, ఈ కథలోని పాత్రలు కేవలంకల్పితాలు.)

౧

ఆకాశంలో ఆ చివరినుంచి కదిలిస్తున్నాడు రంగుల [illegible], కుంచెలు రంగుల్లో ముంచడంలో [illegible] [illegible]మీద చిత్రిస్తూ చిత్రించడంలో [illegible],

ఆ చిత్రంపైన ,, [illegible] రంగులు అంటూ, పిలుస్తున్నా, పెయిన్ [illegible], [illegible], [illegible], [illegible] తమన్నును [illegible].

రేఖలు అసామాన్యాలు, కల్పితాలు, రూపాలు వికృతాలు, ధగధగ రంగాలు

[illegible] గా ఉన్న గోడల-ఆగోడల సమం చేయటానికి భాగ [illegible], [illegible] శిశువులూ, వృద్ధులూ: వికృత రంగులూ ఆ [illegible]నుంచి గోడలను నెమ్మదిగా, నిదానంగా అత్యధికమైన బాధగా నడుస్తోంది. ఆగోల బండి పొగలు విడుస్తూ వికటమైన చప్పుడు చేస్తూ [illegible]న్నది

ఆగోలను బండిపడి పోతాడు పల్లకీ ఎత్తుకొని [illegible] జూను. గోడను ఊపలాగిన [illegible] రూపాంతరాలను. అగ్నిపుత్రుడు ఛటులు, ఆగిపోయినట్లు, అగ్గిమిడుతలు, [illegible] గోడమీద దడేబట్లు నెట్టుతున్నారు. బండివెనక భాగం గర్జనుతుం ... ...

ఆ యువకుడు ఆ చిత్రం పూర్తిచేసి తన పేరు దానిమీద లిఖించుకొని వెంకన్నకెళ్ళి చిత్రాన్ని చూచి, కళ్లు సన్నగిల్లి, బొమలు ముడిపడి, తప్పు పడటమని కోరుకున్నాడు.

విశ్వేశ్వరరావు ఆవేశ హృదయుడు చిన్నతనాన్నుంచీ, అతనికి దేశభక్తి విశేషం.

గాంధీమహాత్ముడు 1919 లో అహింసా మహోద్యమం, భారతమాత దాస్యశృంఖలా విమోచనార్థం, ప్రారంభించిన రోజుల్లో, విశ్వేశ్వరుడు పదేళ్ళ బాలుడు. అప్పటికీ అతనికి తాను ఆంధ్రుణ్ణని, బానిస అయిన భారతీయుణ్ణని, గాఢభావాలు మూర్తి మూర్తంతా వ్యాపించిపోయినవి.

అతని హృదయం ఆంగ్లజాతి ద్వేషంతో నిండి పోయింది. అతనికి ద్వేషం మోము మూసి, మబ్బులా వున్నది. చిన్నబిడ్డ రూపం వచ్చినప్పుడు కాల్పుగా వచ్చిన మబ్బులావున్నది.

ఎక్కడ చూచినా పరిశ్రమలేమి దారిద్ర్యం, అనాగరికతా, అనారోగ్యపు పరిసరాలూ, తెల్లవాడు తెచ్చిపెట్టిన మహాభిక్ష అని అతని నిశ్చితాభిప్రాయం

కఠిన హృదయంలో, స్వలాభాపేక్షతో, ఈ యింగ్లీషు బందిపోటు. భారత జాతీయత, ఐశ్వర్యము నాగరికతా, హరించుకు పోయినట్లు అతని చిన్న హృదయానికి గోచరించింది.

పాఠశాలలు విడిచి బయటకు రావలసిందని మహాత్మాజీ ఆదేశం ఇవ్వగానే బడికి వెళ్ళనని పట్టుదలతో జాతీయ సభలకు పోవడం, స్వచ్ఛంద భటులతో తిరగడం ప్రారంభించాడు. గాంధీగారి బోధన అతని చిన్న హృదయానికి అర్థం కాలేదు. ఇంగ్లీషువాళ్ళని దేశంనుంచి తరిమికొట్టడానికి చేసిన ఎత్తు అని మాత్రం అతడు భావించుకొన్నాడు.

౧౯౨౭ నుంచి మళ్లీ చదవడం ప్రారంభించాడు. ౧౯౩౦ కి డిగ్రీ పూర్తిచేశాడు

మళ్ళీ మహాత్ముడు ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించగానే, కదన రంగంలోకి దూకాడు. రెండేళ్ళు జైలు. గాంధీ ఇర్విను ఒడంబడిక వెనక వదిలారు.

కాని అతని జీవితము జైలులో పిశాచరూపం వహించింది. జైలులో అతడు తిన్న దెబ్బలు వాతలు కట్టేవి.

విశ్వేశ్వరరావు కోపం మిన్నుముట్టింది. తిన్నగా ఉత్తరహిందూస్థానం చేరుకుని, లక్నోలో ఒక పత్రికపుదొరమీద, అక్కడితో మాటుతూ వున్న సోదేలుగాగ విసురుకున్నాడు.

చేతిలో వున్న కత్తి ముక్కోణం ఇంకా ఎడమవైపుకు మళ్ళిందకాని ఆ ఆంగ్లేయుని హృదయం చిన్నాభిన్నం అయిపోయి వుండేది. విశ్వేశ్వరరావుకు ఇరవై ఏళ్ళ ద్వీపాంతరవాసము విధించబడింది,

౨

అండమాను ద్వీపాలు చూశాడు. అనేక ఇతర జైళ్ళు చూశాడు.

గాంధీమహాత్ముడు సత్యాగ్రహం విరమించమని ఆదేశించటం క్రొత్త చట్టంక్రింద కాంగ్రెసువారిని శాసనసభలకు వెళ్ళవలయునని కోరినవెనక, అనేక రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పాటైనవెనక, రాజకీయ బంధితులందరూ బోనుల్లోంచి ఎండిపోయిన శివంగుల్లా వచ్చారు.

అందరూ సత్యమూ, అహింసలనూ తమకు లక్ష్యమైన వస్తుకం కుదరంగని, శపథం చేసే బయటకు వచ్చారు కాని కొందరికి మాత్రం వాళ్ల హృదయాల్లో ద్వేషం దాగేవున్నది కొందరు దాచుకొన్నారు. ఆ దాచుకొన్న వాళ్లల్లో విశ్వేశ్వరరావొకడు.

అనేక ఖైదీలు చూశాడు. అనేక రకాల మూర్ఖుల్ని చూశాడు. రకరకాల దెబ్బలు తిన్నాడు. అడ్డబేడీల్లో, నిలువుబేడీల్లో, గోనెసంచుల్లో, చీకటి కొట్లల్లో పిశాచరూపాలు దాల్చాడు. పై పెదవి పైకి పోగా, కింది పెదవి కిందికే పోగా, ముక్కుపుటాలు విస్ఫారితం కాగా, కళ్ళు కాగడాలు కాగా, "ఖా-ఖా" అని బుసలు కొడుతూ, ఉపవాసవ్రతాలు చేశాడు. బలవంతంగా ద్రవాహారం ఇచ్చారు, గొంతుపైపులో బయటపడుతూ ఉండేవాడు.

అతని హృదయంలోని దవాగ్నులు గాంధీమహాత్ముని చల్లనిమాటలతో చల్లారలేదు, ఇంటిదగ్గర తనవాళ్ళ ప్రేమమాటల్లో ఆరామైపోలేదు.

రైలులో బిచ్చగాళ్ళు. గుండెమీద దసరా, గాలివాన, పొలాల వరదలు. ఎగిరిపోయిన ఇళ్ళు, చచ్చిపోయిన పశువులు, అన్నీ తెల్లని సామ్రాజ్య ఛాయలే.

ఈ తెల్లని సామ్రాజ్య ధరణీతలం ఆ [illegible] గాలికి లక్షలు [illegible] నాల్కలు. ఆ నాల్కలు చిక్కిశల్యాలై [illegible] గా సాగుతున్నవి. కాలిపై ఆడుతున్నవి. చలువగాని దుర్భిక్షంతో [illegible] పిశాచాలతో కేస్తున్నవి.

అతని ఆస్తి కొద్దిది కాకపోయినా, ఆకారం పెద్దది. అందంలోనూ జీవితమైనా మూర్తిమత్త్వమూ అగ్నిశాఖ రేఖలు ఫణీపుష్పాలన్న సౌందర్యం కలిగిన సౌందర్యము కళ్ళలో తొణికిసలు, హింసాకాండలు [illegible] యుక్తి సూర్యుని కిరణాల తీక్ష్ణతతో కనుకొల్కుల దాడి తాండవిస్తు ఉంది.

జైలులో పుస్తకాన్నిట్నీ [illegible] గా చదువు మొదలెట్టాడు. ఫ్రెంచి, జర్మనీ, ఇంగ్లీషు భాషలూ, సంస్కృతమూ, అరవం భాషలూ, మంచి నేర్పరితనం చేసుకొన్నాడు. అన్ని గ్రంథాలలో మునిగిపోయాడు. వారి [illegible]

జైలునుంచి రాగానే [illegible] పిల్లనొకదాన్ని పెళ్ళిచేసికొని చెంగ మాలను [illegible] ఉంటూ, [illegible] సంవత్సరాలు రెండుమూడు తీసుకువస్తే, ఈశ్వరరావు — ఇన్ ఇన్ — అన్నాడు

౩

అతని జన్మమంతా, నిండిపోయిన కోపానికి విరుగుడు కనపడటంలేదు. ఏం చెయ్యాలో అతనికి తోచటంలేదు. తనతోటివారిని చాలమందిని కలిసి, ఒక పార్టీ చేదామనుకున్నాడు. నడవబడే వారూ లేరు, నడిపే మొనగాడూ లేడు. చాలమందిలోనూ తనకున్న భావాలు గట్టిగా మాట్లాడటానికి వీలులేదు. తెల్ల వాళ్ల బానిసత్వ పరిహారానికి గాంధిమహాత్ముడు ప్రధాన వ్యాసంవంటివాడనుకొన్నాడు.

ఇలాంటి ఇనుమూ నిప్పుల విశ్వేశ్వరరావుకి, ఒక్కటే నీరసగుణం వుంది. శిల్పమున్నా, చిత్రలేఖనమున్నా, సంగీతమున్నా, గబ గబ వెళ్లే అడుగు ఖంగున ఆగి పోతుంది. క్రిందికి తిరిగివున్న పెదవుల రేఖలు ఒకొక్కప్పుడు ఒకవైపుగా, ఒకొక్కప్పుడు రెండు వైపులా ప్రసరించి, అతని మోహాన్ని వెన్నెల చేస్తవి. వేసంకాలపు ధ్యాహ్నంనాటి అతని జీవితం మాఘపూర్ణిమనాటి పశిరాత్రి ఔతుంది.

ఎల్లోరాలూ అజంతాలూ, చూస్తూ ఆంగ్లేయులని ద్వేషించ పలసిన కాలమంతా, కళలలో మునిగివున్నా పుచ్చ్యం తిప్పరి వారించుకుంటాడు గాని కళలమధ్య ప్రీతి హింసాత్మకమైన కలలు బాగా కనవచ్చని సమాధానం చెప్పుకుంటూ దక్షిణాదని వున్న గుళ్ళూ గోపురాలూ, శిలలూ, శిల్పాలూ, విగ్రహాలూ, వితానాలూ, చెక్కడాలూ, చిత్రలేఖనాలూ, దర్శనం చేస్తూ గడుపుతున్నాడు జీవితం విశ్వేశ్వరరావు.

౪

బొంబాయి పట్టణంలో అలెగ్జాండ్రా రేవులో పి. అండ్. ఓ. కంపెనీవారి క్లియోపాత్రా అనే పెద్ద ఓడ వొడ్డుకువచ్చి చేరింది. మెట్లు

దింపినారు. ఓడలో నుంచి కిందికి మొట్టమొదట దిగినవారు పదిమంది ఆంగ్ల స్త్రీలు.

హిందూదేశ విచిత్ర కళా సౌభాగ్యాన్ని దర్శించి మూటగొని పోదామని జట్టుగ వారందరూ, ఈ శీతకాలంలో బొంబాయి పట్టణంలో అడుగుపెట్టారు. అందరూ ఉన్నత కుటుంబాలకు చెందినవారే! చదువుకున్న వాళ్ళు. ఇరవై ఏండ్ల దగ్గరనుంచి, ముప్పై ఏండ్లవరకు వున్న విలాసవతులు! వాళ్ళు పెండ్లిండ్లు చేసికోవడం స్వాతంత్ర్యానికి భంగకరమని పూర్ణంగా నమ్మిన పూర్వుబోధులు.

ఈ జట్టుకు నాయకురాలు మార్గరెట్టు సల్లివాన్; ముప్పై ఏండ్ల వయసు! ప్రపంచంలో కల్లా అందమైన దేశం హిందూదేశమని ఆమె నమ్మకం. హిమాలయ పర్వతం, షాలిమార్, తోటలు, తాజమహల్, అజంతా వీటి అన్నింటికి తిలమాణిక్యం, గాంధీమహాత్ముడు - ఇవి చాలవా, ప్రపంచానికి ఒక దేశాన్ని నాయకమణిగ చేయటానికి అని ఆమె వాదన.

బొంబాయినుంచి తిన్నగ సేవాగ్రామానికి వెళ్ళి వారు గాంధీగారి ఆశ్రమానికి చేరుకున్నారు. పదిహేను రోజులు ఆ ఆశ్రమంలో, ఆశ్రమ వాసులందరితో పాటు ప్రార్థన సమయానికి ప్రార్థనకు వెళ్ళుతూ, అప్పుడప్పుడు గాంధీమహాత్మునితో సత్యాగ్రహం, ప్రేమ, సంతాన నిరోధం యిత్యాదులు, ప్రపంచ యుద్ధం, భారత జాతీయత, భగవద్గీత, మొదలైన విషయాలను గురించి ఆ అవతార పురుషుని అభిప్రాయాలు చూరగొంటూ, కాలం గడిపారు. "వృత్తి-ఆధార విద్య"ను గురించి తెలుసుకున్నారు.

మగన్వాడి, నల్వాడి, విద్యా-మందిరం మొదలైన, ప్రదేశాల తీర్థ-యాత్రలు సాగించి, ఆ తెల్ల స్త్రీలు గాంధీమహాత్ముని మహాత్మ్యాన్ని అర్థం చేసుకొనేందుకు ప్రయత్నం చేశారు. అక్కడున్న ఆ పదిహేను రోజులూ, ఆ ఆశ్రమ వాసులూ, ఇతర గాంధీ శిష్యులూ, వాళ్ళకు చూపించిన గౌరవం, మర్యాద వాళ్ళ హృదయాలను ద్రవింపజేశాయి.

డెబ్భయేళ్ళు దాటిన ఆ ముసలివాడు, బోసినవ్వుతో చిన్నబిడ్డగా వున్నాడు. దివ్యమయిన కళాకాంతులతో అవతార పురుషుడుగా తేజరిల్లే వాడు, జ్ఞానపూర్ణమయి, స్పష్టమయి, ప్రేమ మధురసాన్ని నింపిన వాక్కులు కలిగిన ఆ „మోహనదాసు వాళ్ళ"కళ్ళకు అవతరించిన దేవుడులాగ కనబడ్డాడు.

వాళ్ళ గుంపులో ఇరవై ఒక్క ఏళ్ళు నిండిన ,మేరీ టెంపిల్' అని ఓ అమ్మాయి వుంది. ఆ అమ్మాయి బంగారు అందం పిల్ల, బంగారు జుట్టు విశాలమైన నీలికళ్ళు, పరువం పండించుకొన్న స్నిగ్ధమయిన ఉత్తమజాతి దంతంలా వున్న ఒళ్ళు. ఆమె అందాలలో హిమవాలుకలు కరిగిపోతూ వుండేవి. ఆమె పెదవుల్లో కాశ్మీరకుసుమవర్ణం చిందులు వేసేది. సన్నని పొడుగాటి ముక్కు. కోల మోము. గులాబీ రేకల పెదవులు. ఎప్పుడూ నవ్వుతూ, జీవితహాస్యసౌందర్యం ప్రతిఫలించే ఫాలమూ ఆమెకు దివ్యసౌందర్యం నివేదన యిచ్చినవి.

మేరీ కన్య ఎదుటివాడు మాట్లాడుతూ వుండగానే అతని భావం గ్రహించేది. తనకే విషయమయినా నచ్చితే దాని గురించి మళ్ళీ తర్జనభర్జన చేసుకొనేది కాదు. ఏ కార్యమయినా, తన ఆలోచనా పథంలో మెరుమూల ప్రత్యక్షమయితే, ఆ కార్యం నిర్వహించుకొనే దాకా నిద్రపోయేది కాదు. అఖిలప్రపంచ శాంతి సంఘ ప్రముఖురాలయిన మార్గరెట్టు సల్లివాన్ శిష్యురాలు. మార్గరెట్టు సల్లివాన్‌కు గాంధీమహాత్ముడు దేవుడాయెను. అందువల్ల గాంధీమహాత్మునికి చెందిన జాతిలో వున్న మనుష్యులంతా, భగవంతుని ప్రక్క నున్న దేవతలవంటి వాళ్ళని ఆమె నిర్దేశం.

బొంబాయిలో దిగినప్పుడు, రైళ్ళల్లో ప్రయాణాలు చేస్తున్నప్పుడు, హోటళ్ళల్లో భోజనాలు చేస్తున్నప్పుడు కొందరు మనుష్యులు, తమ్ము మోసం చేస్తున్నారని ఆమెకు తెలిసినప్పటికీ, తన సిద్ధాంతానికి, ఏదో కొంచెం

వ్యతిరేకం సంభవించిందనే భావమే కాని, భారతీయులయెడ ఆమెకున్న పరిపూర్ణతాభావానికి ఈ మహాత్మ్యాలైనా భంగం కలుగలేదు.

భరతదేశపు ఆకాశంలోని నీలిమ 'లెపిలస్‌లజూలి' శిలకన్న ఎక్కువ కాంతివంతమైనదట; భరతదేశంలోని నదీనదాల నీరు గ్రీకుదేవతల 'ఆంబ్రోసియా' (అమృతమ)ట. భరతదేశంలోని పుష్పాల యొక్క వాసన స్వర్గధామంలో కూడా దర్శనమవుతుందో లేదో అని ఆమె అనుమానం. రెండు చేతులూ జోడించి, ఆమె జోహారు నివేదనం చేస్తుంది. 'సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం,' అని పాడుతూ పులకరించిపోయేది.

„జీనెట్టి మెక్డొనాల్డు" గొంతుకు వచ్చిన పెద్ద గొంతుకతో „వైష్ణవజనతో" అని పాడుకొంటూ కళ్లు అరమూతలు చేసుకొని వింటే పోయ్యేది. ఆంగ్లస్త్రీలందరూ, మీరాబెన్లు అయితేనే కాని, ఇంగ్లండుకు మోక్షం లేదని ఆమె నిశ్చితాభిప్రాయము.

౨౪

ఉదయసంధ్యా నృత్యపరవశుడయిన నటేశ్వరుని పదకింకిణీరవాలు, రామప్ప చెరువు చిరుతరంగాలలో లీనమైపోయినవి. లాస్యహాసం, బోగన్‌విల్లా పూలయొక్క కుంకుమవర్ణం, తెరగట్టి పరితూర్యసంగళ గీతికారవాలను, దేవగాంధర్వమయిన్నది ఉదయకాంతంబిని నాట్యయొక్క అవ్యక్తమాపాలనుంచి ఉదయనృత్యాలోకనాభిలాషులయిన దివ్యులు అనిమిషులై పొంచి చూస్తున్నారు. అంగహార విన్యాసకరణోపేతమైన అభినయలాస్యయుక్తులై అప్సరసలు పరమనటునకు వంత చేస్తున్నారు. రామప్ప దేవాలయంలో ప్రత్యక్షమవుతున్న ఈ దివ్యలీలనంతా, దర్శించడానికి గాఢాభిలాషలై, 'మార్గరెట్టు సల్లివాన్' జట్టువారూ తెల్లవారకట్టకే ఆ దేవాలయాని వెంచేశారు.

కారును దిగడంతోనే, అందరికన్న ముందుగా, పరుగెత్తుకు వెళ్ళాలని అయిదంగల్లో వంతెన దాటింది, సింహద్వారం దాటింది, మండపం చేరింది మేరీ టెంపిల్. ఆ మండపం ముందర, శిల్పవైభవం చాటే స్తంభాలు, ఆ స్తంభాలకు శిఖరస్వరూపాలుగా, నాట్యం చేసే నల్లరాతి శిల్పకన్యకలు:- ఆ శిల్పసుందరుల నాట్య భంగిమ రేఖా విలాసాలను చూసి నిస్తబ్ధురాలయి పోయింది. మేరీ. ఆ శిల్పబాల లందరిలో ఒక మనోహరాంగి, తన అందంతో మేరీ గుండెను చిదిమివేసింది. తదేకదీక్షతో అలాగే చూస్తూ ఆమె నిలబడి వుంది.

తన వెనకాలేవో చప్పుళ్ళయినట్లు తోంచి, చటుక్కున వెనక్కి తిరిగింది. మేరీ విపాలు నిక్కిచూపులతో రెప్పవాల్చకుండా, తన కేసి చూస్తున్న ఒక యువకుడు బిరబిగిసి నిల్చున్నాడు.

„అసలు నీవిక్కడలాగ దాపురించావేమిటి? ”

తెల్లబోయి మేరీ టెంపిల్ మాటాడలేకపోయింది.

“దేశమంతా పిప్పిచేస్తూ ఎక్కడో మూల దాక్కొనివున్న ఈ కాస్త కళనకూడా, నమిలి వేయడానికి వచ్చిన తెల్ల రాక్షసి లాగున్నావే నీవు ?

మేరీ భయంచేత కుంచుకు పోయింది. అందమైన ఆమె పెదవులు అప్రయత్నంగా విడిపడిపోయాయి.

„నీ దేశంపోయి మళ్ళీ దీన్ని అపహాస్యం చేయడానికా వేయా! పిశాచంలాగ ఇక్కడికి కొంచుకువచ్చావు ?” బిర్రబిగుసుకుపోయి మేరీ రాయిపడి శిలావిగ్రహంలా అయిపోయింది,

ఇంతట్లో తక్కినజట్టు వాళ్ళంతా అక్కడికివచ్చారు. వాళ్ళందర్నీ చూస్తూ అసహ్యంచేత కనుబొమలు ముడుచుకుపోగా, పై పెదవి పైకి తిరిగిపోగా, ఆ యువకుడు విసవిసనడిచి చక్కాపోయాడు.

మార్గరెట్టు వల్లివాన్, మేరీని చూచి, ఆ అబ్బాయి ఏమిటి నీతో ఇంగ్లీషులో మాట్లాడుతున్నాడని ప్రశ్నించింది.

ఎక్కడో నీలాకాశంలోనుంచి ఊడిపడిన పిడుగుదెబ్బ తిన్నదానిలా చైతన్యం తప్పిఉన్న మేరీ మర్గరెట్టు మాటలను వినిపించుకోలేదు. "మేరీ ప్రియా! ఏమిటే అలా చూస్తున్నావు. పామునుచూసి భయపడే పాశ్చాత్యునిలా?

"తెలుగువాని దెయ్యంలా మాయమైన ఆ కుర్రాడేమైనా అన్నాడా నిన్ను? వాడిమాటలు మాకు కొంచెం కోపంగానే వినిపించాయి." అని మేరీని వీపుతట్టుతూ మళ్లీ పలకరించింది మార్గరెట్.

మూలమూలలకు చెదరిపోయిన ధైర్యశక్తిని నెమ్మదిగా చేకూర్చుకొని, గుండెల్లో కదిలబడ్డుకొని మేరీ వెలవెలబోయే చిరునవ్వు నవ్వింది.

"ఆఁ! ఆ! ఏమిటి అన్నావు మాగ్గీ! అబ్బే! ఏమీ లేదు! ఆ కుర్రాడు ఏమన్నాడో నాకూ వినబడలేదు. ఈ ఉదయపు చిరుచీకట్లలో ఎవరూ లేరు కదా అని తేనువస్తే ఆ అబ్బాయి కనబడ్డంచేత భయపడ్డాను. అంతే"

ఇంతట్లో హెలెన్, ఆ తెల్ల అమ్మాయి "ఏమి అందంగా వుందే ఈ గుడి! ఏమి అందంగా చెక్కాడు నందుల్ని. ప్రతి స్తంభంపైనా తపస్సున్న కళంతా, ధారపోసి నాట్యంచేసే ఈ స్త్రీవిగ్రహాలను చెక్కినవాడు ఎంతటి మహాశిల్పికదా!" అని అన్నది.

నుసి—"రాతిలో చెక్కాడా రాతిని కరిగించి పోతపోశాడా?"

నెల్లి:—ఇవి రాతిబొమ్మలు కావురా—శాస్త్రజ్ఞానం అంతా కన బగచి ఇనుము కరిగించి తయారుచేసిన బొమ్మలుగాని!"

మేరీ—ఆ దేహాకృతులు, ఆ శరీరసౌష్టవం, ఆ విచిత్ర భంగిమ, ఆ రాతితనంలోని వలపులు మరిపింపజేస్తున్నవిదా! రక్తం పోటెత్తుకువస్తూ,

స్నిగ్ధమై, సిక్తమయిన, ఆమె శరీరమే కనబడుతోంది. ఈ కళ్లతో ఆమెను అంటుకొంటే ఆమె ఎంతమార్దవంగా వుంటుందో.!"

మేరీ అప్పుడు వెనక్కి తిరిగి చూసింది. విశ్వేశ్వరరావు దూరంగా ప్రాకారపు గోడదగ్గర నిలబడి, వాళ్ళసంభాషణవింటూ తెల్లవాళ్లమీద ద్వేషం, ఒక నిముషం మాత్రం మరచిపోయి భారతీయుల కళ సిగ్గుల హృదయంతో అభినందిస్తున్న వాళ్ళ మాటలలోని పూజ్యభావానికి సంభ్రమించి పోయాడు. మేరీవంక తదేకదీక్షతో చూస్తున్నాడు. అప్పుడాతని మోములో ఆశ్చర్యానంద వర్ణాలు. తప్ప. ద్వేషవైవర్ణ్యం ఏమీ గోచరించడంలేదు ఒక చిరునవ్వు ఒక చిన్న మేఘంలోని చిరుమెరుములా కలకల మంటున్నది ఆ సమయంలో అతన్ని మేరీచూసింది.

పెద్దపులో, రాక్షసమో, పిశాచమో, అని అనుకొని భయంకర్త ఆ బాలిక కూడా అతనికి తెలియకుండానే, అతన్ని ఆవరించిన ఆనంద జ్యోత్స్నను చూచి ఆశ్చర్యపాత్రురాలయినది. ఆ క్షణంలో ఉన్నతయాపుడై గంభీర శోభాసమంచితుడైన అతనిరూపం. అతన్ని ఆమెను దివ్యుడిగా కనపర్చింది. మనుష్యుడైన, ఆ పాశ్చాత్య బాలకు విశ్వేశ్వరుని హృదయం, సుస్ఫుటంగా గోచరమయింది ఆమెకిప్పుడు గుడిలేదు. హింసాలేశం లేదు. ఇంగ్లండులేదు. కాల పథాలలో ఇక రెండు మధురములు అవహించిన యువతి ఆమె. దూరదూరాన ఆ మహా నిర్జనస్థలంలో దివ్యుడయిన పురుష మూర్తి అతడు. ఆమె బుద్ధినుండి జాతి తెరలు పటపటమని క్రిందకు జారి కూలి పడిపోయినవి.

౬

ఇంతకుముందే ఎంత కర్కశంగా తిట్టినాను! ఎవరితను. ఎందుకితని కింతకోపం? ఈ దేశంలోని యువకులంతా, తెల్లవాళ్లని చూస్తే విరోధము

వారిని తలుచుకుంటే, ఇంకా విపరీతమైన ద్వేషంతో చూస్తూవుంటారా! యూదులంటే హిట్లరుకోపం వంటిదా వీరి ద్వేషం?

అతనిది ఎంతచక్కని హృదయం! మీకీ హృదయ చిత్రానికి ఇంగ్లండు లోని తన యువక స్నేహితులందరూ జ్ఞాపకం వచ్చారు. మనుష్యులైనా వాళ్లూ ఆంగ్లోశాక్జను చెందినవాళ్లు జాతులన్నిటిలోకీ! ఆంగ్లోశాక్జను, జర్మను నార్డు, జాతులు ఉత్తమమైనవి. వాళ్ల వొళ్లు దేవతల వొళ్లు స్వచ్ఛమై నిర్మలమై, సాయంకాల కుంకుమ వర్ణాన్ని ప్రతిఫలించిన ఉదయ హిమంలా ఉన్న దేహాలు, దేవతలవి కాక మరెవరివి?

గుణగణాలతో ఆంగ్లోశాక్జను జాతి ఉన్నత పథాలలో లేదా? ఆజాతి వారు బద్ధాలాడరు. అన్యాయాలు చేయరు. వారి గంభీరత, రాజనీతి, శీలత్వము సర్వకాలలయందూ ఆరితేరిన తనము, సర్వదేశాలను అరికట్టి కలబెట్టిన రాజనీతి.

భారతీయులలో ఉన్న అద్భుతత్వమేమిటి? అనేక యుగాల నుంచీ విచిత్రమైనగ్రంథాలు ఉద్భవింపజేశారు.... వేదాంత విచారము కవిత్వము... కాని వీరి కవిత్వం షేక్స్పియరు కవిత్వంతో తులతూగగలదా?... విచిత్రమైన శిల్పంఉంది. ఆలయనిర్మాణంవున్నది. ఈమాత్రమూ లేకపోతే హిందూదేశంయొక్క గొప్పఏమిటి?

పైగా గ్రీకుశిల్పంలో రోమను చిత్రలేఖనంతో డోరిక్కు, కారిన్తియను, రోమను, గాథిక్కు నిర్మాణాలతో ఈ ఆలయాలు తులతూగ గలవా?......

పైగా వీళ్లు రంగులవాళ్లు: లాటిను జాతులైతేనేమి? స్లావిక్ జాతులైతే నేమి, యూదులజాతులవాళ్లయితే నేమి? మాఫీ హూర్లయితే ఏమిటి? రంగుల వాళ్లకన్న ఎక్కువకాదూ? రంగులవాళ్లు తెల్లవాళ్లకన్న కొంచెం తక్కువం....

“మీకీ సీతాలోచనల కొక పెన్నియిస్తాను. ఏమిటే ఒకటే ఆలోచన? నీ నీలంకళ్లలో కొన్ని వందల ఆలోచనలు సుళ్లుతిరిగి పోయినవి. నువ్వు

తెలిపోగలిగాన్నా ఆ కష్టాలను అప్పుడే తీర్చుకోగల వాళ్లాము" అని మార్గరెట్ మేరీభుజంమీద చేయి వేసింది. మేరీ మొదటిమాటకే ఉలిక్కిపడింది. మార్గరెట్టు మాటలు విన్నకొద్దీ ఆమె చెంపలలోకి అరుణ వర్ణాలు పోటెత్తుతూ వచ్చినవి. ఆమె కళ్లలో నీరుగు అలమినవి.

మేరీ — మార్గరెట్, నేనో ప్రశ్న అడుగుతాను. నీహృదయపూర్వకమయిన జవాబు ఇవ్వాలి.

మార్గరెట్టు — ఓసీ! పిచ్చిపిల్లా? నీ సర్వసమయినా నా అభిప్రాయాలు దాచుకున్నట్లు నీకనుగుతువా?

మేరీ — నీబంధుజాతికి నీవంటే అందరూ భయపడతారు. హైందవ జాతికన్న ఆంగ్లజాతి ఉత్తమమైనదా? కాదా?

మార్గరెట్ — ఇదా నీ ప్రశ్న? ఇన్నేళ్లు నా సహవాసంచేసి ఇప్పుడా ఆ ప్రశ్న అడుగుతున్నావు! నాకేనా! ఏరకంగా గొప్పదంటావు? సామ్రాజ్యం స్థాపించటంలోనా, అన్యాయాలు చేయటంలోనా?

అలాగే హైందవ జాతిలో ఉన్న అనేకమైన లోట్లు, ఆంగ్ల జాతిలో లేవని చెప్పవచ్చునా కాదా ?

మేరీ — ఒక జాతికీ, ఇంకొక జాతికీ అనేక విషయాలలో భేదాలుంటూయుంటాయి కదా? ఆ భేదాలలో ఒకజాతి ఎక్కువ ఒకజాతి తక్కువా అవుతుంటారు కదా?

మార్గరెట్ — జాతికీ జాతికీ భేదాలుండవచ్చు. ఆ భేదాలలో హెచ్చులూ తగ్గులూ ఉండవచ్చు. అంతమాత్రం చేత ఒకజాతి గొప్పది, ఒకజాతి హీనమయినది, ఒకజాతి ఎక్కువది, అనేదిమాత్రం నేను ఏమాత్రమైనా నమ్మను. ఆలా నమ్మేవాళ్లను చూస్తే నాకు సంపూర్ణమయిన విరోధం అనిమాత్రం చెప్పగలను.

వారంతా అక్కడినుంచి లేచి, పాడుబడిపోయిన ఆ రంగమంటపం లోకి వెళ్ళారు. అక్కడ ఒక స్తంభంలో చెక్కిన దివ్య నటరాజమూర్తి విగ్రహాన్ని కనుగుండా, కూర్చుని ఆపాదమస్తకమూ ప్రతిమానాన్ని చిన్న చిత్రలేఖన పుస్తకంలో వ్రాసుకొంటూ ఆ యువకుడు వాళ్ళను మాల్ఫి ప్రత్యేకమయ్యాడు. ఆ విగ్రహంయొక్క అద్భుత సౌందర్యానికి ఆకట్టుకొని ఏదో పరవశం తన వాళ్ళను గోచరించింది, ఆ నృత్యంలో ఉండే విచిత్రత, భావం ఎవరు తమకు చెప్పగలరు?

ఒక్క అయిదు నిమిషాలు వాళ్ళ నిశ్శబ్దంగా ఈ దృశ్యాన్ని చూస్తూ నిలబడ్డారు. పదిమంది పది స్థలాలకు, అప్పుడే కాలేజోళ్ళు టక్కు-టక్కున చక్కాకు తీసకొంటూ, వివిధ విగ్రహాలు. త్యాగబంధము నానా శిల్పము, నంది, ఏనుగులను, తిలకిస్తూ చెదిరిపోయినారు.

అతిసన్నని గొంతుకలతో శిల్పాన్ని గురించి వ్యాఖ్యానాలు సాగించటం మొదలుపెట్టారు, మున్సిపల్ విశ్వేశ్వరరావు లేచాడు. అతనికళ్ళు విన్న తీరంగాలు రాలుస్తున్నాయి.

„హిందువుల వారసులైన నీ గానాన్ని నేటికీ మరువ ఈ త్యాగశిల్పి గొంతుకలేదా? సంగతి చెప్పు కాలేజోళ్ళు తొమ్మిది అద్భుత శబ్దాలు మారుమోగిస్తూ ఈ దేవాలయం అతనికేం తెలుసు, ఈ పవిత్ర శిలాస్పర్శమూర్తి నిన్న దానిని శిల్పానికై ఆ శిల్పిని ఓమనుష్యుని పట్టించుకొనే మీకు దగ్గర అవ్వా లేదే. నా ఆయుష్షు కుడమాలకింద ఎంతగా లంవాటా భారతీయహృదయాలు చిన్నటిగోట్టాలలా రక్తాలు చిమ్ముతూ వుండగా నలిపి నలిపి తొక్కగలరా? అని గుప్పెడి మాపిస్తూ „ మీ అతని దినాలు వచ్చాయి. ఏ ఫ్రెంచ్ వాళ్ళు నా ఇంగ్లీషు వాళ్ళను తెల్ల మొగుళ్ళు, హిట్లరు, ముస్సోలినీ — వాళ్ళు కుమ్ములు చల్లగా, ఆంగ్లజాతి, ఈ శతాబ్దాల పాడుపునాదుల్లో పడి భగ్నమయిపోయే .. ..

నాగరికుల్లా— చిరునవ్వుతో — 'ఏమయ్యా! క్షమించు. ఇది మాకు దేవాలయం కాదా! అని జోళ్ళు తొడుక్కువచ్చాం. మాకు దేవాలయం అయితేమాత్రం, ఇది పవిత్రమైన శిల్పదేవాలయం! జోళ్ళు విడిచి రావలసిందే. ఈ శిల్పాలకి మేము కొత్త వాళ్ళమవడంచేత అర్థం చేసుకోవడానికని వాట్లోకొచ్చాము. మనస్ఫూర్తిగా మా అందరి తరఫున మిమ్మల్ని క్షమాపణ కోరుతున్నాను. మీ బోధ్య అయినదాకా పైనే తిరిగివస్తాము" అని చిరునవ్వు నవ్వుతూ అనట్లు యావన్మందితోను రండని సైగచేసి, వాళ్ళతో పైకిపోయింది

ఖస్ ఖస్సని బుసలు కొడుతూ మాట్లాడిన విశ్వేశ్వరరావు విభ్రాంతి పొంది, తనది జయమో అపజయమో నిర్ణయించుకోలేకపోయాడు. అందాలు పుణికిపుచ్చుకొన్న ఆ శ్వేత బాలిక చిరునవ్వునవ్వుతూ తనపైపున వారచూపులు ప్రసరింపజేసి వెళ్ళిపోయింది.

ఎంత అందంగా వున్నది. శ్వేతజాతుల్లో అంతమైన వాళ్ళుంటారా? దేశాన్యంలో భారతనారీమణులు ధరించడంలోని తక్కువ స్త్రీలకన్న అందమయినవాళ్ళు కారా? ఒక వేళ బాహ్యసౌందర్యంలో కొందరు పాశ్చాత్యజాతుల స్త్రీలు హైందవ నారీమణులతో సమానమైనా హెచ్చయినా అంతస్సౌందర్యంలో వాళ్ళు ఎట్లాపోలగలరు? కాని ఆ అమ్మాయి ఏదో శిల్పసౌందర్యాన్ని సేకరించుకొన్నది.

అయినా శిల్పసంగతి? విశ్వేశ్వరరావు గబ గబ రెండడగల్లో వేరే ఒక్కటైవున్న దేవాలయంలోని శిల్పం చూస్తూవున్న ఆ యువతీమండలి దగ్గరకుపోయి వాళ్ళకు నమోవాకించి, "నన్ను మీరంతా క్షమించాలి. ఈ శిల్పాలను గురించి, నేనంతా చెప్పడానికి మీరు అనుజ్ఞయిస్తే, మీరు నన్ను క్షమించినట్లు ఎంచుకొంటాను" అని పలికినాడు.

మార్గరెట్టు నవ్వుతూ "అలాగే రండి కొంచెం చెప్పండి మా ప్రజ్ఞత అందుకొండి" అన్నది.

శిల్పకల్పం దగ్గరికి వాళ్ళను తీసుకువెళ్ళి దానిని గూర్చి విశ్వేశ్వర రావు చక్కని భాషలో గంభీరమయిన భావంతో విపులంగా చెప్పాడు. కొద్ది వాక్యాలలో భారతీయ శిల్ప లక్షణాలను గురించి వాళ్ళకు బోధ చేశాడు. భారతీయ శిల్పానికి పాశ్చాత్య శిల్పానికీ ఉండే భేదాలు అనర్గళంగా ఉపన్యసించాడు.

"ఇక్కడినుంచి మీరు ఎక్కడికి వెడతారు?" అని ప్రశ్నించాడతను.

కేత్—గాంధీమహాత్ముని ఆశ్రమంలో పదిహేను రోజులున్నాము. వార్ధానెళ్ళి అజంతా, ఎల్లోరా, ఎలిఫెంటాలు, మొదలైనవి చూశాము. అక్కడనుంచి తిన్నగా అనుమకొండ, ఓరుగల్లు చూసి ఇక్కడికి వచ్చాము. హిందూదేశము యావత్తూ చూడాలని సంకల్పం ఉంది."

విశ్వే—అట్లయితే ఇక్కడినుంచి, అమరావతి, నాగార్జునకొండ గూనులోని అక్కడినుంచి, హంపి, బిజాపూరు, బాదామి, హన్నహళ్ళి యాత్రలు సేవించుకొని: పెనుగొండ, తాడిపత్రి, లేపాక్షి చూసి మైసూరికి వెళ్ళండి. మైసూరులో హళేబీడు బేలూరు, శ్రవణ బెళగొళ యాత్రలు సేవించవచ్చు. నేనున్నూ లేపాక్షివరకు మీతో వస్తాను. మీకు నా సహవాసం ఆక్షేపణ లేకపోతే.

౨

వాళ్ళతో మైసూరుదాకా యాత్రలు సాగించాడు విశ్వేశ్వరరావు. ఎక్కడో దాగివున్న అతనిలోని మర్యాదంతా బయటికివచ్చింది. మార్గరెట్టుకు విశ్వేశ్వరరావుకూ అహింస, జాతిభేదాలు, కళలు, సాహిత్యమూ, మొదలయిన విషయాల్ని గురించి, వాదాలు జరుగుతూవుండేవి విశ్వేశ్వరరావు

కోపం విపరీతరూపం తాల్చేది. అతను మేరీ అందం చూచి భరించ లేకపోయేవాడు.

అతనిలోని క్రూరత్వమూ లోలోన గాలివాన రేగించి. మింగబోయే కప్పను పాము వెంబడించినట్లు వాళ్ళతో కూడా, అతను ప్రయాణాలు చేసినాడు

వాదనలోని కరకుతనమూ, విజ్ఞానమూ అతనిలో వెలుగు నీడలు అయ్యాయి. జాతివాదన విషయంలోనూ అతని ద్వేషం, ఉడుకెత్తుకుని ఉబుకెత్తుకుని, పగవాళ్ళ తొక్కుతూ, ప్రవహించినది. అది 'గ్రైసరు' లా వేడి నీటి ఊటలా ఆకసం అంటేట్లు గబుక్కున వస్తూవుండేది.

అతనికున్న అపారజ్ఞానం ఆ పాశ్చాత్య స్త్రీలను ఆశ్చర్యంలో ముంచింది. అతని ద్వేషానికి వాళ్లలో కొందరు ఒణికిపోయ్యారు. ప్రతి భారతీయ యువకుడు ఇల్లాగే ఆంగ్లేయులను ద్వేషిస్తున్నాడా?

నెల్లీ మార్గరెట్టుతో అనేక సార్లు "ఎందుకీ రాక్షసుణ్ణి కూడా తిప్పుకోడం" అని కోపంతో వాదించింది. మేరీ తప్ప తక్కిన వాళ్ళు ఆమె వాదాన్ని బలపరచారు. కాని మార్గరెట్టు చిరునవ్వు నవ్వుతూ.

"నా ప్రియ బాలికల్లారా! నాకు చాలంపేట కల్లో ఒక దీక్ష అంతరాత్మలోంచి ఉద్భవించింది. రెండు జాతుల్ని ప్రార్థనతో ఆ భావము సత్యమైనదా? కాదా? అని భగవంతుని ప్రశ్నించుకున్నాను. ఈ విషయం గూర్చి గాంధీమహాత్మునకు వ్రాసుకున్నాను. ఆయన జవాబు— [illegible] ఈ బాలకుడు మనల్ని చంపుతాడా? చంపనీ! ఈలాంటి వాళ్ళ ద్వేషానికి మనం ఆహుతి కావడం, ఎంత విచిత్రమైన పవిత్రమైన దానము. ప్రేమతో బలిదానం ఈ ద్వేషాన్ని అరికట్టదా?" అని అరమూతలైన చూపుతో దివ్యతేజస్సు ప్రస్ఫుటమైన పెదవులతో పలికింది. వెంటనే మేరీ ఆమెను గాఢంగా కౌగిలించుకుంది.

"ప్రియా! నాకున్న అనుమానాలు పటాపంచలు చేశావు. ఈ రాత్రి ఒక రహస్యం నీతో చెప్పి, నా హృదయభారాన్ని ఉపశమనం చేసుకుంటాను." అని అన్నాను.

శకుంతల ఆశ్చర్యంగా, "ఏమిటి శేఖర్! గాంధీగారికి రహస్యాలు ఉండకూడదన్నారు కాదా?" అని ఒత్తి పలికాను. చిరునవ్వు నవ్వుతూ "కొంత తొందరపడకూడదు. స్పష్టమైనంతవరకు ఆలోచనలు అన్నీ వ్యక్తం చేయాలేము. అది సరే—నాగ్గి!" అని మార్గరెట్టు వైపు చూసింది. నవ్వుతూ "అలాగే శేఖర్!"

అంటూ నవ్వుతూ పరిహాసం ఆడాను, విశ్వేశ్వరావు గారి పిలుపు విని బయలుదేరిన నాదారిని తిరిగి వచ్చాను

దారి పొడుగునా శేఖర్ కన్యాకుమారి ఆమని ఎదుట మేఘశకలంలా గోచరిస్తున్నది. ఆమె నవ్వుని కమ్మని పల్లవి సుమనోహరం ఆమె [illegible], [illegible] [illegible] [illegible], ఆమె హృదయం [illegible] పల్లవి [illegible], తేనెలు [illegible], [illegible] ఏదో ఒక భావం, ఏదో ఒక కోరిక, ఏదో ఒక అనుభూతి!

శేఖర్ [illegible], [illegible] పాటలు, [illegible], [illegible] [illegible], [illegible] శిల్పాన్ని కూడా,...... ఆమె భారతీయ శిల్పాన్ని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రవేశించి.

"[illegible] [illegible] [illegible]కే ఆమె [illegible] [illegible] ఆ [illegible] [illegible] శిల్పకళాలయాల్లో [illegible], ఎవరు [illegible] [illegible] [illegible] శిల్పసత్యాన్ని [illegible] అధికారం [illegible]?

"[illegible] ఈ [illegible] స్త్రీలకు [illegible] [illegible]! [illegible] [illegible] సౌభాగ్యం [illegible] ఉండదు! [illegible] [illegible], [illegible] [illegible] మహా సౌభాగ్యమైన అభినయమూ [illegible] [illegible] [illegible]

పోయిందా పోతే ఈ కళ్ళన్నీ, ఈ పెదవుల్నీ, ఈ [illegible] రెప్పలూ, ఈ కూనోగిలు, ఈ గిల్లులు, ఈ మేనీలు, నా శిల్పం కూడా తిరస్కరించుకు పోవాలి.''

ఆ నిరీక్షణ్య వివాహాయిత్వం విడే నాభీనమూలయ్యాయి. ఆతని పెదవులు, కళ్ళల్లో, ఎలకబోసలా, బిగిసకు పోయాయి_

మూర్ఛపోతి అతడు బల్లమీద కత్తి [illegible] ... ...

వాళ్ళలో ఉన్న ద్వేషం తనంత సిరికిగనమోగురుతో? వాళ్ళని బాధపెట్ట లేక పోయినాడు. వాళ్ళు అంత నీవచే [illegible] మేమిటి కాదు? వాళ్ళ గిరుకుండా [illegible] చూస్తున్నాడు. ఒళ్ళు నాట్యాడాడు కూడా నాళ్ళ దగ్గిరిప్పాయిముఖ్య— ఆగమూ, అంగమూ, ఆనందమూ పట్టించి చెప్పాడే, ఏంతి చమ్పుత్యాన్ని అయిపోయిందా?

మేనకర్గ తన్నె మాంతరం వేసినట్లు తప్పిందే? తిట్యాటి గొంతు కత్తో కబుర్లు చెబుతోంటే, ఏగో ముమునతో శాంతుతో, గాఢ సంతో సంతో, విన్నాడు కబుర్లు... ...

ఇప్పటికే ఆరో జానజరిగిన ఒక వినయూం ఒట్టు జల్లు. జల్లునానిపిస్తుంటే; [illegible] తానా, తిసాక్షి విరితికళుసం శిల్పం, ఆనిమాధుర్యంగా వరిస్తూ, [illegible] ఉపాసించేసినమాట నిజ . ఆ రాత్రి వెన్నెట్లో సాక్షి బసవర్యగా తిలకిస్తూంటే, తనకళ్ళు చుమారించినమాట నిజం. ఆ [illegible] ఉత్తానశిల్పందగ్గిర— తాను ఒక చిన్నశిల్పంలా అయిపోయినా [illegible] ... [illegible] ... [illegible] ... ఆ మేనక [illegible] ... [illegible] కూడా చేతులు వేసి.... వెన్నెట్లో శివునిలా నిలబడ్డావు పార్వతికోసమూ [illegible] అని దగ్గర చేస్తూ [illegible] ... ఆమె హృదయం తొళగతుంటు యుండగా, అని... ఒక నిమూషం,... [illegible] కేనిమూషం,... దగ్గరకు వచ్చి నిలు మున్నది... తనమికలిన పలుకి గాలు, ఒళ్ళువేడి, హృదయంలో మత్తు... ఏమో

ఏమో...అతి అతి భావాః! వీళ్లు వైరను-తియ్యని పాటలతో మోహం పెట్టి, తమమంత్రములో పడవేసుకొని, రక్తం పీల్చే గీకుడాకినీ వరితలా?

ఆమెకి?—ఏమి ఆమె అందం,...ఎందుకు వాళ్ళని తిట్టుకోడం, ..ఓయి వెర్రి మొగవు విశ్వేశ్వరరావూ! నువ్వు వట్టి వాజమ్మవు. నీ అగ్ని చల్లారింది! నీ హృదయం చచ్చింది. నీ అభిమానం అధోగతిపాలయింది—నీ దేశభక్తి కుళ్ళి-పోయింది—ఛీ...ఏదూ, నెత్తి నోరూ బాదుకొని, గాజులు తొడిగించుకొని, వంటచెయ్యి, జుట్టుమ్మా, చద్దమ్మా! "

౯

..మేరీ చిన్నఫోటో బాగా తీశావే. ఏమిటే అంతగా పరీక్షిస్తున్నావు ఆ విశ్వేశ్వరరావు బొమ్మను? ' అని నెల్లీ మేరీని పలకరించింది.

వాళ్లంతా మధురదేవాలయం చూస్తున్నారు. తిరుమల నాయకుని మహాభవనం చూశారు. మండపం చూశారు. తెప్పాకులం చూశారు. మేల గోపురాలు పరిశీలించారు.

మీనాక్షి గుడిలోనున్నటువంటి లోనిమండపంలోని విగ్రహాలని సందర్శిస్తున్నారు. అంగి తిరిగి స్వర్ణమూర్తియైన శారదాదేవి విగ్రహం కడకు వచ్చారు. ఆ విగ్రహంయొక్క చిత్రం ఒకటి—విశ్వేశ్వరరావు—చక్కని రేఖాచిత్రంగా, తన స్కెచ్ పుస్తకంలో వ్రాసుకొని ఉన్నాడు. ఆ రేఖాచిత్రం చాలా అందంగా చిత్రించినాడు. ..ఆ చిత్రం అందుతో పాటు తనూ ఈ విగ్రహం చూస్తే జ్ఞాపకంరాగా అతనికి తెలియకుండా నేను తీసిన అతని ఛాయాచిత్రం, చూస్తున్నాను నెల్లీ?" అన్నది మేరీ. నెల్లీ పకపక నవ్వింది.

..ఓసి వంగనాచీ! నా దగ్గర దాపరికం వద్దు, థియాసఫిష్టులలా, భారతీయులంటే, ప్రేమించడం నేర్చుకున్నావేమిటి?" అన్నది.

"నీ మాటలు విపరీతంగా వున్నాయి నెల్లీ!

"నిన్ను నేను జాగ్రత్తగా రక్షిస్తున్నాను. ఒకటిచెప్పు ఇది వరకే, ఎంతోమంది యువకులతోనో జాగ్రత్తగా మాత్రం సరదాగా గడిపావు. ఒళ్లు గగుర్పొడిచేటంతగా నడుచుకున్నావు. అల్లాగే నా, ఈ విశ్వేశ్వరరావు నెట్టేస్తే?

"నెల్లీ! నీకు ఈ జన్మలో శీలాశోభంగునా పోయేది ఎప్పుడే?

తిరిగి వాళ్ళంతా రహస్యంగా మంగళ్ళు జేసుకున్నారు.

నెల్లీ వెళ్ళి మేరీని ఒంటరిగా కలుసుకొని, "మేరీ! నువ్వు మార్జితో ఏమి మాట్లాడింది నాకు తెలియకపోయినా, నేను ఊహించుకోలేకపోలేదు. మార్జి జాతికి జాతికి ఎంత భేదాలేదని వాదించినా, ఒక కథం లోంచి చ వాదన నేను ఒప్పుకోను, స్త్రీ పురుష సంబంధం విషయంలో నువ్వు కోటపకారం ఏమిటి. మీరు నన్ను ఒప్పించలేరు" అని తీవ్రముగా వాదించింది.

"ఇప్పుడు నీ సలహా అవసరమేముందింది నెల్లీ? నువ్వు కాదూ కూడదూ వాదిస్తావు అంటావా? అయితే నీ వాదన నీకే అప్పజెప్తాను. సాధారణ జీవవిషయాలలో, జాతిభేదాలు వాని అభ్యంతరం లేదుగాని, అత్యున్నతమైన కళలవిషయంలో, స్త్రీ పురుషసంబంధాల విషయంలో, భగవంతుని విషయంలో, జాతిగుణభేదాలు ఏమాత్రమూ వుండకూడదని నా పట్టుదల. అంతే అంటున్నాను మార్జి. అదికాకుండా నేనొకరహస్యం మార్జితో చెప్పదలచుకున్నావు అది ఏమిటో విను: విశ్వేశ్వరరావు నెట్టి దేశభక్తి అని అనుకొని, అతి ద్వేషవ్యాపకం కలవాడై ఉన్నాడు.

మహాత్ముని ఆదేశప్రకారం, ఆ యువకుడికి మనం, అహింసామహావ్రత దీక్ష ఇవ్వాలి అని నేను మార్జితో చెప్పితే, ఆమె ఎంతో సంతోషంతో "సాబాష్" అన్నది. అది ఈనాటిసంగతి. నీకు తృప్తి అయిందా?"

"ఏమిచేశారు మాకు? అతను మరి కాస్త కోపంతో మండిపోయాడు, మీరు వాడిదారిని వాణ్ణిపోనీక గాంధీ అంతవాడు చేతులేని పిచ్చిపిచ్చి పనులు, చేయబోయి, పీకలమీదకు తెచ్చుకుంటారు,"

౧౦

మధురనుంచి యాత్రలు సాగించుకుంటూ వారు చెన్నపట్టణం చేరుకున్నారు. అక్కడ మైలాపూరు కపాలేశ్వరాలయాన్ని చూచారు. ఆ దేవాలయంలో విశ్వేశ్వరరావు శిల్పాలకు ఎన్నో వ్యాఖ్యానాలు ఇస్తున్నాడు. నెల్లీ పోగిని చూచి పరిహాసంగా చిరునవ్వు నవ్వింది. ఆ చిరునవ్వు విశ్వేశ్వరరావు చూచాడు. దాని భావమూ గ్రహించాడు. మనస్సులో ఉగ్రుడైపోయాడు.

విశ్వేశ్వరరావును చూడగానే మెరిగుండె కొట్టుకుంది. మార్గరెట్టు ఆనందంతో విశ్వేశ్వరరావును పలకరించి, తమతో రమ్మని ఆహ్వానించింది.

ఆ గుడిచూస్తున్నంతసేపూ, విశ్వేశ్వరరావుకూ మార్గరెట్టుకు భారతీయ జీవితాన్ని గురించి వాదోపవాదాలు పెరిగాయి

భారతీయులు అఖండ పరిశ్రమం చేసి శుభ్రజీవితం అలవాటు చేసుకోకపోతే ఈ ఉత్కృష్టజాతి అంతా నశించిపోతుంది అని మార్గరెట్టు.

ఈ హీనస్థితికి కారణం ఆంగ్లేయులే అనిన్నీ దేశాన్ని పీల్చిపిప్పిచేస్తే ఈలాంటి జీవితం తమకు వచ్చిందనీ, అతని వాదన:

అక్కణ్ణుంచి, అందరూ, కలిసి, 'కానెమెరా' హోటలుకు వెళ్ళారు. అందరూ తమ గదులకు దుస్తులుమార్చుకొనేందుకు పోయారు. హోటలుహాలులో మార్గరెట్టూ విశ్వేశ్వరరావూ వాదించుకుంటూ కూచున్నారు

"మీరు హిందూదేశక్షేమమే నిజంగా కోరేవారైతే అందుకే అనే లండనులో 'భారతీయ సంపూర్ణ స్వరాజ్య సమితి' ప్రారంభించి పని

చేస్తున్నవారైతే, మీవాళ్లంతా సంపూర్ణస్వాతంత్ర్యంఇచ్చి వెళ్ళేందుకు ఎందుకు ప్రయత్నం చేయరు?

"ఏమండీ? అందరూ ఒక ఉద్దేశం కలవాళ్లవుతారా? మా దేశం మొత్తంమీద, ఏ వేయిమందో, ఈ క్షణమే భరతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలనేవాళ్లు ఉన్నారు. పదిహేనునుంచి ఏ కొద్దిసంవత్సరాలల్లోనో, ఇవ్వవచ్చుననే వాళ్లున్నారు. అసలు ఎన్నటికీ ఇవ్వరాదనేవాళ్ళు కోట్లు."

"అందుకనే 'దబ్బున, దేవేంద్రలోకం' అన్నట్లు, భరతదేశపు మాష్టిరయొక్క బరువూ బలమూ చూపిస్తేనే మీ వాళ్ళులొంగుతారని మా నమ్మకం."

"అలాటివాళ్ళు ఏ లక్షో రెండు లక్షలోగా వుండేది"

"తక్కినవాళ్ళంతా, భరతదేశంబ్రిటిష్‌కి ఉన్నన్నాళ్ళూ ఆంగ్లేయపాద ధూళి శిరస్సున ధరించేబ్రతకాలి అనే నమ్మేవాళ్ళనా మీ వుద్దేశం?"

"అదికాదయ్యా, అహింసాపోరాటంవల్ల సంపూర్ణ స్వరాజ్యంస్థాపించాలి అని నమ్మేవాళ్లు."

"అయితేఏవి? వారిపనులు, వారిఫలసిద్ధి ?"

"నమ్మడానికి, నమ్మకానికి తగినట్లుజీవితాన్ని అనుసరించేటట్లు, చేయగలశక్తి ఉండటానికీ, ఎంతో దూరం వుంది. ఆ దూరం క్షణక్షణమూ మహాత్ముని నాయకత్వంక్రింద తగ్గించుకుంటున్నారు భారతీయ ప్రజాలోకము"

"ఓహోహో! ఇదిమాకు ఒక ఆంగ్లస్త్రీ బోధించడం!"

"హేళన ఎందుకు వీరపురుషులుగారూ? నా జీవితసర్వస్వమూతో నమ్మినవిషయం అది. అది నా బోధకాదు. మహాత్ముణ్ణి నేను అర్థంచేసుకున్నరీతి అది"

ఆమె మాటలలోని నిర్మలత్వమూ ఆమె కళ్ళల్లోని నిశ్చలత్వమూ, ఆమె దరహాసంలోని కరుణామయత్వమూ, అతనికి సిగ్గుపుట్టించాయి.

"క్షమించండి మార్గరెట్టుగారూ? నాలోని ఆవేశంచేత అన్నమాటలు మీ పశ్చాత్తాప హృదయము నాకు సంపూర్ణముగా ద్యోతకము అయ్యింది. అహింసవల్ల లోకంలో, శాంతి అవతరిస్తుందని అనుకోవడం శుద్ధ వెఱ్ఱి అని నా నమ్మకం. అహింసా తత్వార్థమూ, దాని తత్త్వమూ, జ్ఞానమూ నా కేమాత్రమూ హృదయానికి పట్టలేదు. ద్వంద్వాతీతుడైన భగవంతునికి ద్వంద్వాలు ఉండవంటూనే 'ఇదూ నమ్మండదా!' అల్లాంటప్పుడు భగవంతుడు అహింసా స్వరూపుడని వాదించడం ఏమిటి?"

"అది కాదయ్యా! భగవంతుడు ద్వంద్వాతీతుడని, శ్రీ మహాత్మాజీ కూడా చెప్పేది- స్థితప్రజ్ఞుడైనవాడూ, భగవంతునిలో లీనమైనవాడూ అయినవాడు సిద్ధుడు సాధకుడు ప్రపంచంలో ఉన్నవాడు-

ప్రపంచంలో ఉన్నవాళ్ళకు ద్వంద్వాలలో ఒకటి మంచిది ఒకటి చెడుగు- వెలుగు మంచిది చీకటి బాధ- ఆ వెలుగుయొక్క మార్గం ప్రేమ, విశ్వేశ్వరరావుగారూ?..."

"ఈ సిద్ధాంతాలన్నీ విన్నాకా నాకు నవ్వొస్తుంది- అందులో మా వేదాంతాలలో పుట్టినవిగదని మీరు ఎల్లా తెలుసుకోగలరు?"

"ఇదివరదాకా పంటలులేని భూములు, ఎరువువేసి దున్నితే, ఏలాంటి పంటవేసినా, అద్భుతం— పండవటయ్యా?"

అక్కణ్ణుంచి విశ్వేశ్వరరావు ఇంటికి చక్కా పోయాడు-

౧౧

వాళ్ళతో ఆంధ్రదేశం అంతా తిరిగి, తన ఊరికూడా వాళ్ళను తీసికొని వెళ్ళినాడు విశ్వేశ్వరుడు-

ద్వేషము అనుకుంటూనే అతడు వాళ్ళిచ్చిన సత్కారమూ ఆతిథ్యమూ వర్ణనాతీతమైనాయి. విశ్వేశ్వరరావు తల్లితో వాళ్లెంతో ప్రేమతో వ్యవహరించారు. విశ్వేశ్వరరావు తల్లి వాళ్ళను హృదయాని కద్దుకుంది.

ఆమె సత్సంగంలో చేరడంవల్ల తన పూర్వాచార పరాయణత్వాన్ని దయాల్‌బాగు పవిత్ర భూములలో ప్రేమగురునికే సమర్పించిన మహిళ. సర్వదా భజనా, ధ్యానములలో భగవంతుని అర్చించే భక్తురాలు.

ఆమెకు ఈ ఆంగ్ల స్త్రీలు తన యింటికి రావడం పరమసంతోషమైనది. ఆమెను ఆ ఆంగ్లవనితా సమూహము హృదయమార ప్రేమించినది.

మేరీటెంపిల్ ఆమెతో విశ్వేశ్వరరావును దగ్గరకుంచుకొని, అతను భాషాంతరీకరణం చేస్తూండగా, విశ్వేశ్వరరావు బాల్యచరిత్రం అంతా అడిగి తెలుసుకొంది. విశ్వేశ్వరుని జైలు కష్టాలు అతని సహజప్రేమ హృదయమూ, అతడు ఎల్లప్పుడూ ఏదో యోచిస్తూండగా, హింసజనులకు చేసే సేవా, ఇంకా ఇంకా ఎన్నో తెలుసుకొంది. తాను భారతీయ జీవనంలోని అద్భుతములు దర్శించిన చిత్రాలు ఆమెకు చూపించింది. చిన్నపాటి ఫోటోలు, రెండు ఆమె నడిగి తీసుకొని దాచుకుంది. అతని ప్రతిరూపాలూ, అతని వివిధ భంగిమలతో అతని విషాదకళలలో చిత్రించుకున్నది ఆ బొమ్మలు ఎవ్వరికి చూపించలేదు.

× × × × × ×

ఆంధ్రదేశమంతా తిరిగి వాళ్లు భువనేశ్వరము చేరుకున్నారు. భువనేశ్వరములో విశ్వేశుడు తాను చిత్రించిన „పరమార్థము" అను చిత్రమును ఆంగ్ల స్త్రీ మండలాకి చూపించాడు.

వాళ్లు ఆ బొమ్మను చూచి భయపడిపోయారు. వాళ్ళు అతని హృదయంలో ఎంత ద్వేషము, ఎంత క్రోధము, ఎంత హింస, కూడుకట్టుకొని పేరుకుపోయిందో, చూచి గజ గజ లాడారు. మేరిటెంపిల్ కళ్ళవెంట

బొటబొట పదహారు చుక్కలు రాలినవి. ఆమె అన్నది- "మమ్మల్నెంత ద్వేషిస్తున్నావు విశ్వేశ్వర్?" అని......

ఆమాటలకు విశ్వేశ్వరుడు ఎంతో సిగ్గుపడి పోయాడు. కుంగి పోయాడు. ఆ సిగ్గుతో దహించుకుపోయాడు. ఆమె కంటనీరు సుడులు బోయి, ఆ బిందువులు, అమృతపు చినుకులై, అతనిహృదయాన్ని దహించి వేసినవి.

అమృతమే కాలకూటమైనది. వాళ్ళఎదుట నిట్టనిలువున, కుంగిపోయిన మోములో కన్నీళ్ళుక్రమ్మిన కళ్ళతో భయంకరదోషి ననుకుంటూ, విశ్వేశ్వరుడు దహించుకు పోయాడు......

ఎవ్వరూ మాట్లాడలేదు. గబ గబ మేరీ, గదిలోనికి పారిపోయింది. చురచుర విశ్వేశ్వరరావును అతి క్రోధంతో చూచి వెళ్ళీ ఆ బాలిక వెనకాలే, వెళ్ళబోతే మార్గరెట్టు ఆమెను కనుసన్నలతో ఆపు చేసింది.

చేతులు కట్టుకొని తూలుతూ విశ్వేశ్వరుడు తన బసకు వెళ్ళి పోయాడు.......

అతనిలో గాలి దుమారాలు లేగాయి.

ఆదుమారాలను అణిచివేస్తూ ఆమెకంటి బిందువులపడి, గాలివాన అయ్యింది.

ఆ సాయంత్రిందాకా, విశ్వేశ్వరుడు తిండితినకుండా, తన బస లోనే పండుకొని ఉన్నాడు. అతనిచుట్టూ చీకట్లు అలుముకొన్నాయి. అతనిలో చీకట్లు గడ్డ కట్టుకుపోయినవి. అతని రక్తప్రవాహం పూర్తిగా ఆగిపోయినట్లయింది.

ఆ సాయంకాలపు ధూప్ ఛాఁవ్‌లో మెల్లగా అడుగులువేస్తూ ఒంటరిగా విశ్వేశ్వరరావు తల వాల్చికొని, వరకు రామేశ్వర దేవాలయానికి

పోయి వెలుగువెనక నీడరూపం (సిల్ హౌటీ) గా కనబడే. అగుడినిచూస్తూ చూచీ చూడనిచూపులతో చలికిలంబడి ఉన్నాడు.

ఇంతలో చీకటి ఎక్కువౌతూఉన్న ఆ సంధ్యలో అతని బుజంమీద ఒక చల్లనిహస్తం. ఆ హస్తము ఒక పావురము ఒక బురుజుమీద వాలినట్లు వాలింది.

అతని ఒళ్ళు మరుపులలో తూలింది. అతడు జలదరించి పోయాడు. అతనిహృదయం కరడు తనలోంచి కరిగిపోయింది.

అతడు నెమ్మదిగా వెనక్కుతిరిగాడు అతనివెనక మెరిసిపోయే నక్షత్రాల్లాంటి కళ్ళతో తన్ను కల కల చూపులుచూస్తూ మేరీటెంపిల్ కూచునివుంది.

ఏదో మత్తువిడిచినవానిలా చటుక్కున విశ్వేశ్వరుడు ఆమెవైపుకు మరలి ఆమె రెండుచేతులూ తన చేతులతో అదిమి పట్టుకు,

"మేరీ! మేరీ! నువ్వు నా జీవితంలోకి ఎందుకు ప్రత్యక్షమయ్యావు-నా ప్రేమ విశ్వాలనుపాకి, భూ నభ్యాలు ఆక్రమిస్తూంది.........నన్ను నువ్వు ప్రేమించగలవా?" అని ఆమెఎదుట కలవంచినాడు అతని ప్రేమకు ఆమె కరిగిపోయింది.

"ఎందుకు ప్రేమించలేను?"

"నిజంగా, నిజంగా!!!"

ఆమెను అతివేగంతో తన కౌగిలిలోకి లాక్కున్నాడు.......

ఆమె అతని కౌగిలింతలో వివశయైపోయినది ఆమె అతనిమోమును అగాధప్రేమతో చూచినది

అతడామె పెదవులనుండి దివ్యమైన నిర్మలమైన దీర్ఘమైన ముద్దు గొన్నాడు.

ఆమె కనకాంబరకాంతిరూపమైన, గంధరాజపుష్పపరిమళాత్మకమైన వేదనాతీతమైన, మహాపవిత్రమైన ముద్దు నాతనికి వదమిచ్చినది...

"ఆ నృత్యమూర్తిగడ కోపమూర్తివైన నిన్ను చూసినప్పుడే, నా మనస్సు, నా ప్రాణమూ నీకు అంజలి ఘటించాయి కారణీయునా !"

"ఇది నిజమా మేరీ గాలిగా ! నా దివ్యరాజ్ఞీ ! అంగ్లయువతి ఈ దీనుణ్ణి ప్రేమించడం అసంభవం కాదా ? కేవలం మహాస్వప్నం అనుకుంటున్నాను."

"నా రాజా ! నా ప్రాణద్యుతీ ! నీ హేళన నిన్నింకా వదల లేదా ?"

"హేళనకాదు మేరీ ప్రియతమా ! హేళనా ! ఈ దరపురామేశ్వరుణ్ణి, ఈ దరిద్రపురాతిరి ఛుద్రాల్ని అనుక...అనుకూ !"

... ...

ఆ రాత్రి బంగళాలో మార్గరెట్టు వరండాలో పడకకుర్చీమీద కూర్చుని వెహరాజ్ఞి ఆదరింపు నగుమోము ముద్దుపెట్టుకొను మేరీ నడుము చుట్టూ, చేతులు వేసి ... మీద మేరీ తలవాల్చుకొని, మార్గరెట్టు ఏకాంతంగా వచ్చి, ఆమె పాదాలకు ... మోకరిల్లింది.

మార్గరెట్టు దట్టమైన మంచంపై దివ్యానందము మోహన నృత్యం చేస్తుండగా ఆ ప్రేమతరంగాలు తరిగిస్తూ ఉండగా, "నా హృదయాం కోర్కె ఈడేరింది నా బిడ్డలారా !" అంటూ వాళ్ళిద్దరి తలమీదా, రెండు చేతులూ వేసింది......

౧౨

ఈ వార్త విని జాల్లీ భూమిమీద ఫట్ఫట్మని చప్పుడు చేస్తూ ఉండగా జోళ్ళ పాదాలతో గబగబ, ధడధడ, అతికోపంగా బాదింది.

"నేను ఒప్పుకోను. ఈ వ్యవహారాన్ని పళ్ళతో గోళ్ళతో పీకి చీల్చి చెండాడుతాను. ఈ సంయోగం కానివ్వను, మేరీ - గార్డియనుకు ఉత్తరం

పారిస్తాను కోర్టులో దెబ్బలాడతాను. ఆంగ్లేయ ప్రభుత్వానికి విజ్ఞప్తి పెట్టి అడ్డగిస్తాను. సిగ్గు! సిగ్గు!" అని అల్లరి చేసింది. ఘొల్లున ఏడ్చింది. పక్కమీదపడి దొర్లింది.

మార్గరెట్టు ఆమెను చూచి, ఆమె పక్కనే మంచంమీద కూచుని, ఆమెను తన కౌగిలిలోనికి తీసికొని గట్టిగా హృదయానికి కదుముకొని, ప్రేమార్ద్ర కంఠంతో, "నెల్లీ! నీకు హిస్టీరియా వస్తోంది. ఇంత నీవు అల్లరి చేయడానికి బదులు ఆనందంతో ఉప్పొంగిపోవలసింది — ఇటువంటి సంవిధానము సంభవించినందుకు! వందలకొద్ది సంవత్సరాలు, భారతీయ జాతీయులను, ఐరోపావాళ్ళు పిచ్చిపిచ్చి చేసిన మనం ఇలాంటి అవమానాలకు గాని నిష్కృతి చెందుతున్నాము గాదేమో" అని అన్నది.

నెల్లీ రౌద్రంతో లేచి నుంచుని "నీ వెర్రి ప్రసంగాలు ఇక చాలించు. నీకు తెలియని నిక్కపు పతనం చేత, అటువంటి పాపసందర్భం ప్రాప్తించింది. నీవు పట్టి మొండితనంతో మాట్లాడుతున్నావు ఈ మధ్య. బడాయికోరువన్నా! స్వార్థపరురాలా, నా కులస్త్రీ ఆంగ్లజాతికి తీరని కళంకము అవమానము తెచ్చిపెడుతున్నావు. ఛీ! నీ దివ్యమైన సౌందర్యవంతమైన, అందమైన దేహాన్ని, నీ గౌరవాన్ని నాశనం చేసి కళ్ళతో కూడా చూడవా? గాఢమైన కళంకం తెచ్చావో, నీలో ఎక్కడో!, నీలాంటి కులపతితవ మనజాతికి చెందిన ఆమెరికా స్త్రీలు గౌరవం తల్లకిందులు చేసి సమస్తార్పణలూ చేస్తారు" అని అమితోద్రేకంతో గోడుగోడున ఏడ్చింది.

[illegible] ఆ మాటను సరకుపెట్టక నెల్లీ తన సామానుతో, బొంబాయి చేరినది. ఆ వేళనే బయలుదేరు స్టీమరుమీద ఇంగ్లండుకు వెళ్ళిపోయినది.

అక్కడివాళ్ళంతా మేరీని కౌగిలించుకొని "నీవు అదృష్టవంతురాలవైన బాలికవు మేరీ! భగవంతుడు నీ నూతన జీవనము సుఖప్రదంగా ఆశీర్వదించును గాక" అని ఆమె మూర్ధము మూర్కొన్నారు.

౧౩

„మార్జీ! ఇంగ్లీషుభార్యతో కాపురం చేయడానికి తగినధనం లేదు. సంపాదించే మార్గాలూ లేవు"

„ఓయి వెర్రివాడా! మేము భారతీయస్త్రీల మవుతున్నాము నీలో ఐక్యమయిపోయే కోరికే నీకు ఎలా అందం చేస్తుందో చూస్తూ ఉండు. ఆమెకు సాలుకు మూడువేల పౌనుల రాబడివచ్చే ఆస్తి ఉంది, అది ఆమె స్వంతం. తక్కిన ఆస్తి తనకు అక్కరలేదంటున్నదట!"

„నేను సాలుకు వెయ్యిరూపాయలు మాత్రమే తెచ్చుకోగలను. ఆమె సాలుకు నలభైవేలరూపాయలు తెస్తే ఎలాగు? దగ్గునను వివాహంధర్మమా మార్జీ!"

„ఓయి వెర్రివాడా! ప్రేమ పెన్నిధానం, ధనం కాదు_ నువ్వు అహింసా వ్రతాచరణము చేయడమే పదివేలు_ ఇన్ని శతాబ్దాలనుంచి దోచుకొన్న ధనం మేము మీకు ఎన్నిరకాలుగా తిరిగి ఇవ్వాలో!"

విశ్వేశ్వరుని ప్రేమ, మహాకావ్యమై లోక మోహనమైంది_

ఆంగ్లయువతులు, ఆంగ్లయువకులకడనుండి, ప్రేమను ఈ అద్భుత స్వరూపంతో చూరగొనియుండరు_

ఆమెను ఒక రోజున పద్మాలు చెక్కిన పీఠంమీద ఆసీనింపజేసి, పది వేల పూవులతో పూజించినాడు విశ్వేశ్వరుడు.

అందాలు పులికిపుచ్చుకున్న చీరలూ ఖరీదుకలూ కొని తెచ్చి, ఆమెను ధరింపజేసి ఆమెకడ మోకరిల్లాడు_

ఆమె కళ్ళలోని పూజ సంధ్యాసూర్యుని వర్ణాలులా, అలిమివేసినది.

„నీ సౌష్ఠవమూర్తిత్వానికి కాదు. నీ స్నిగ్ధకాలికాత్వానికి కాదు. నీ హిమచ్ఛ శరీరకాంతికి కాదు. నీ ఆంగ్లవర్జను పాండిత్యానికి కాదు, నీ

దివ్య, సౌందర్యానికి కాదు, మేరీ! నిన్ను నేను పూజించేది. నువ్వు నా జీవివి! నా మోక్షానివి నా నిత్యవు.

„నిన్ను ముద్దుపెట్టుకొని నీకు వల్లకనము ఇస్తానేమో నన్న భయం...

„నువ్వు కలగా మాయం కావుగదా? నువ్వు నా శ్యావితమూర్తివు కావు కదా?”

„ఇన్నాళ్ళు ఈ ద్వేషం నా హృదయంలో వున్నందుకు ఫలితానివా? నన్ను ద్వేషరహితుణ్ణి చేయడానికి వేం చేసిన దివ్యసాన్నిధ్యానివా?”

అతడు పట్టుశాలీ పొందూరు ధోవతి ధరించి, పొందూరు లాల్చీ ధరించి ఆమెకడకు వచ్చినప్పుడల్లా, ఆమె చిన్నపరుగుతో, అతన్నివచ్చి కంఠము బిగియారగా బాహువులతో చుట్టివేసేది,

అతని విశాలఫాలంలో వేదఋక్కులు పనసలు పాడుతున్నవని ఆమె అనుకొనేది.

అతని కళ్ళల్లో పరమకారుణికుడైన బుద్ధభగవానుని శాంతకాంతులు పుంజీభూతాలయి ప్రసరిస్తున్నవని ఆమె వశీకృతయ్యేది.

అతనిమూర్తిలో శ్రీకృష్ణుడు, అపోలో, ప్రతిఫలించలేదు. సర్వసౌందర్యరూపాలు పోగుచేసుకొన్న భారతీయ దివ్యమూర్తి ప్రత్యక్షమయ్యేవాడు.

„మీ భగవత్కాంతికి నేను నూతనయాత్రికురాలిని దివ్యా! నా చేయి పట్టుకుని ఈ దివ్యజ్యోత్స్నలో నడిపించుకుపో” అని ఆమె అన్నది.

వారిద్దరూ ఒంటరిగా ఉన్నంతసేపూ ఆమె అతనిబిగికౌగిళ్ళ ఉండవలసినదే! వారి హృదయాలు రెండూ ఆలింగనాలు పరిష్వంగాలు కావలసినదే.

౧౪

మేరీ తక్కినవారితో ఇంగ్లండుకు వెళ్ళి తన వ్యాపారాలన్నీ సర్దుకొని తిరిగి వచ్చేటట్లూ అంతవరకూ విశ్వేశ్వరుడు శివగామి ఆశ్రమంలో వుండేటట్లూ ఏర్పాటు చేసుకొన్నారు.

మేరీ, మార్గరెట్టు వెంటనున్న వాళ్ళతో బొంబాయి వెళ్ళిపోయింది. ఒంటిగా పాతాళలోకానికి పోయినవానిలా ఉస్సురంటూ ఆశ్రమంలో ఉన్నాడు విశ్వేశ్వరుడు.

అతి వేగంగా అతి సున్నితంగా, యిరువది నాలుగు రకాల దారం వడకడం- నేర్పటం ప్రారంభించాడు.

అతి గాఢతతో ఇంకో చిత్రం ప్రారంభించాడు అతడు. ఉజ్వలరూపమై ప్రకాశ్యమాన మూర్తి యైన శాంతిదేవి యొక్క చిత్రము. సర్వాంగ శోభితమైన సర్వ శ్రేయోభిలాషియైన, పరమ ప్రేమమూర్తి! శ్వేతవర్ణమైన ఆ చిత్రఫలకంలో ఒక్కొక్క విషయంలో ఒక్కొక్క దివ్యవిధానాన్ని అహింసా స్వరూపమును సరయించుకుంటూ, ప్రధానపాత్రుడైన, గాంధీ అహింసా మార్గమును ఆశ్లేషిస్తున్నాడు.

ఆ సౌభాగ్యాన్ని సర్వవిధాలా అభివ్యక్తి చేసే ఉద్దేశం గల బొమ్మకాంతి మాధుర్యధన్యము.

ఆ చిత్రం నిర్విరామ వేగంతో ప్రారంభించబడి సాగర నీలాలు, వంగపండు ఛాయలు పోటీపడ్డాయి.

అయిదవరోజున సాయంత్రం ఒంటిగా ఆశ్రమానికి అవతలనున్న చెట్టుక్రింద శిలమీద కూర్చుని విశ్వేశ్వరుడు మేరీ దివ్యమూర్తిని ఊహించుకుంటూ పులకిత దేహుడౌతూ, ఈ రెండు నెలలూ ఎట్లా గడపడమా అని ఆలోచించుకుంటూ పరవశమైన స్వప్నాలు కంటూ ఉన్నాడు

దశమినాటి చంద్రుడు పశ్చిమాకాశంలో పైననే ఉన్నాడు- చంద్రకాంతులూ సంధ్యాకాంతులూ, నిర్మలమౌతూ వున్నవి-

చటుక్కున చంద్రకిరణాలలోంచి రెండు చేతులు అతని మెడను చుట్టుకొన్నవి. అతడు గుండె కొట్టుకుంటూ వెనక్కి తిరిగాడు ,,మేరీ! ఇలా?''

,,కాదు కాదు, నేను నిజాన్ని ప్రియా! నిన్ను వదిలి ఇంగ్లండు వెళ్ళలేక పోయాను. రెండు నెలలయి వెనక మార్జి నా వ్యాపారాలన్నీ సర్ది మన...... మన...వివాహానికి వస్తుందట''

,,ఓహో మేరీ! నీ ఇంత ప్రేమకు నే నెట్లా తగుదును సఖీ!'' వెన్నెల వెలుగు దీప్తి దాల్చింది. ఆశ్రమంలో అందరూ ప్రార్థన చేస్తున్నారు.

గాలివాన

[పాటకథ]

౧

గాలివాన వచ్చి పంటల్ని గట్టులమీద కెక్కిస్తే, ఇళ్ళుకూలిపోయి ఋళ్ళు తలక్రిందులై ఏళ్ళూ ఊళ్ళూ ఏకమైపోయి, పెలమీళ్ళు మహానదులై కొండవాగులు గోదావరీనదులై, మేఘాలే భూమికి దిగివచ్చి ప్రపంచంలోని సముద్రాలన్నీ ఎత్తివచ్చి, శివాలెత్తి, పగపత్తి, అవన్నీ అంబరమూ హత్తుకుపోయి ప్రళయరుద్రుడు తాండవం చేస్తే, కాలరుద్రుడు గంతులువేస్తే విలయరుద్రుడు వీరాంగం ఆడితే, విరుచుకుపడింది తుపాను శ్రీకాకుళం జిల్లా పైనా కిందానా!

ఈ మహాప్రళయం మధ్యలోనే కారుచిచ్చులాగ్రీష్మం, గాంధేయమహత్యాన భైరోజుప్పల స్వామినాల్లు, అప్పలస్వామి ఆకితేర్క రైతు అన్నమాట నిలబెట్టుకొనే దిట్టరి. అసలయిన కావు. నిప్పులాంటి గుణాల నాకు తంగానా!

గడగలాటి పైకి కాలుపెట్టిన అప్పలస్వామికి కళ్ళకి ప్రత్యక్షం అయ్యాయి, పడిపోయిన పంటలూ, పాడైపోయిన చేలూ, కూలిపోయిన గోడలు, కొట్టుకుపోయిన ఊళ్లు, గోలపెడుతున్న ప్రజలు కిందా పైనా కాన కిందా నా—

ఇళ్లు లేవు వాకిళ్లు లేవు. గృహాలు పడిపోతే దేహాలు వదిలేసినవాళ్లు వరదల్లో కొట్టుకుపోయినవారు, ఇదివరదాకా తిన్న సగంకాటకంతో ఎండి

పోయారు జనులు ఈ పన్నాగం దివాంగా తీసి వాళ్ళ ఇంట్లో దొంగలు పడ్డట్లే అయింది తందానా తానా, తానా తందానా తానా!

అన్నీ చూసిన అప్పలస్వామి తన పెద్ద గాదెలు గుమ్మళ్లాగ పారేశాడు గుండిగల్లో వంటలు పెట్టించాడు అండిగల్లో కూరలు వండించాడు. పాత్రల్లో పప్పులూ, బానల్లో పులుసులూ వండించాడు వీధా మాత్రమే కాదు సాదా మాత్రమే కాదు అందరికీ, ఆబాల గోపాలానికీ, కొద్ది వారికీ గొప్ప వారికీ, ముసలివారికీ ముతకలకీ బిడ్డలకీ పెద్దలకీ, ఆడవారికీ, మగవారికీ, అష్టాదశ వర్ణాలకీ అన్నమో రామచంద్ర అని వచ్చిన వారందరికీ, సిగ్గు విడిచి మొహమాటం విడిచి అందరికీ అన్ని విధాల కమ్మగా కాశీ అన్న దాతలా పెట్టాడండీ తానా, తానా, తందానా తందానతానా

౭

కామమ్మ అప్పలస్వామి కూతురు అందాలబరిణ, అనురాగాలపోగు పెద్దరయితు అవడంచేత ఊళ్ళో పంతుల్ని పెట్టి చెప్పించాడు చదువు. విజయనగరం పంపించాడు పెద్ద చదువు తన శారదాదేవి కళ్ళతో చూసిన పుస్తకం తప్పకుండా హృదయగతం. గుంట వచ్చే ఘటాలల్లా ఉన్న చెవులతో విన్న పాఠం, బుద్ధి గతం: నవ్వితే నవరత్నాలు ఒలుకుతవి; నవకుసుమాలు వర్షాలు కురుస్తవి, తన తీయని కంఠంతో పాటపాడిందా, గోవులు కదలవు, ఆవు దూడలు మెదలవు. నాగులు ఆడతాయి. నాగుబన్నృత్యం చేస్తవి. పక్షులు నిలిచి బొమ్మలవుతవి ఆకాశంలో మబ్బులతో ఆలకిస్తాయూ! అందానా! జయమ్మా!

ఆ అందాలబొమ్మ తుపాను సంగతి వినగానే కాలేజినుంచి, అన్నపూర్ణలా వచ్చిపడింది చిన్నతనంలో కామమ్మా, కీడు కామేశ్వరి, స్నేహితురాండ్రకు కామూడు, చుట్టాలకు కామం! తందానతానా!

ఆ ఖండం అంతా కాటకంతో మాడిపోతోంది. బియ్యం దొరకటం లేదు. జొన్నలు, చోళ్ళు, సజ్జలు, గంటెలు ఉత్పత్తిచెయ్యటంలోనే లేవో, అవి ఉద్భవించనేలేదో, అవి ఏ ఫైళ్ళలో నానుతూ మగ్గుతున్నాయో? తందనా! తందానా!

ఎంతమంది తల్లులు గర్భవతులు ఆక్రందిస్తున్నా ఆకలి తీర్చేదానికి సాయం లేదని, కల్లడిల్లి పోతున్నారో, కుళ్ళి పోతున్నారో, తందనానా తానా, తందా... నా!

గ్రామ నాయకులు, జిల్లా నాయకులు, దేశ నాయకులు, ఎంత గగ్గోలు పడినా, కంఠాలు బద్దలు కొట్టుకొని ఉపన్యాసాలిచ్చినా ప్రభుత్వం హృదయం కరిగించ దాక్షిణ్యం తోడెవ్వడు, ధర్మం దారిద్ర్యం కాదు, ప్రాణాలు ఆదరించ ఉండదో! తానా తానా; తందానా తానా తానానా తానా!

అప్పలస్వామి గారి దేఖాలీ అయింది. వాళ్ళిద్దరు బయటకు వచ్చారు. అప్పలస్వామి స్నేహితులు ఆ దైవోయానా, మట్లాలు మార్పుతూ, పక్కాలు పత్తాదొరకదు, మొగమాటపెట్టులు మొహాలు చాటు చేసికొన్నారు. రండి బాబూ, బాబూ బాబూ బంగారుబాబు సింగండా!

ఇంట్లో నగలన్నీ అమ్మేసి, వెండిసామానులమ్మేసి, భూములు తనఖా పెట్టి, ఈనాములు కుదువ పెట్టి, విజయనగరం మహారాజులను పట్టుకొని, జమీ జాగా అంటూ దొరికిన జొన్నలు, చోళ్ళు, గంటెలు, సజ్జలు, వరిగెలు పట్టుకు వచ్చాడా అభినవ కర్ణుడు, శిబి, దధీచి అయిన అప్పలస్వామి గారు ఏమో చూశారా తందానా తానా!

3

కామేశ్వరి విజయనగరం ఉత్తరాలు రాసి తనతో చదివిన స్నేహితురాళ్ళనందరినీ ఒక సంఘంగా కూడమంది, సభ్యురాండ్రను చేర్చ

మంది, సభలు చేయమంది, చందాలు వసూలు చేయమందీ, తండ్రి తందాన తందానా!

జనాభా ఎక్కువ, ధనాలు తక్కువ, తినడానికి కడుపుల సంఖ్య ఎక్కువ. తేవడానికి గింజలు తక్కువ; చచ్చినవాళ్ళు చచ్చారు భగవంతుని ఇష్టంలేక చంపగల వారెవరు? చావగలిగిన వారెవరు అని అమ్మలక్కలందరూ వేదాంతాలాడారు, ఓ యమ్మలారా తందానా, తందానా!

తన ఇంటినున్న నగలు రెండు వేల రూపాయలు వచ్చినవి, అవన్నీ తండ్రికి ఇచ్చింది కామేశ్వరీదేవి తందానా. తందానా!

“ఓ అయ్యా, ఇవి అమ్మి ప్రజలకు పెట్టూ, తిండిలేక మాడుతున్నారు బీద రైతులకు విత్తనాలకు గింజలు లేవు కూలికి సత్తువలేదు.

“ఏ దేశమో పోయి
ఏడైన తిరిబోతే
నడచి పోలేరయ్య
గడిచి పోలేరు.”
“ఆకారమే లేని
ఆ చిన్ని కందులకు
పాలెక్కడున్నాయి
బట్టెక్కడున్నాయి
కళ్ళు దించుకు పోవు
తల్లులట వారంత
తల్లి పిల్లలపాలి
దైవమే మున్నాడు?”

అయ్యా నన్ను విజయనగరం పోనీ, ఏమవుతుందో,” అన్నదండి ఆ అమ్మాయి కామేశ్వరీదేవీ తందానా!

౧

టిక్కెట్టు లేకుండా ఆడవాళ్ళ పెట్టెలో రైలెక్కింది. టిక్కెట్టు తనిఖీదారు టిక్కెట్టడిగాడు.

"లేదండి బాబూ!"

"నీ వేషం బాగుంది. చదువుకుంటున్నావా?"

"అవునండి"

"ఏం చదువు"

"బి. యస్. సి."

"వాగిరా! నీ పేరు?"

"కామేశ్వరి"

"అల్లో కామేశ్వరీ! మరి డబ్బియ్యి, టిక్కెట్టిస్తా!"

"అయ్యా! మా ఊర్లో కాటక దేవత కాలుపెట్టడంచేత, కరువుకు లేక బిజిలు మాడడం చేత విజయనగరంపోయి, పెద్దలకూ పిన్నలకూ, ఉద్యోగులకూ, ఉద్యోగులువారికీ, ధనవంతులకూ ఘనవంతులకూ మనవి చేసి ధనమో, ధాన్యమో పనులు చేద్దామని బయలు దేరానండి" అన్నాది కామేశ్వరి జేపీ తందానా.

"షటప్, డామిట్, అది కాదమ్మాయి, అందాల చదువా! నీ మాట ఎవరు వింటారు? రా! నేను పెద్దల నెంపికినో ఎరుగున్న వాణ్ణి నీకు సహాయం చేయిస్తానన్నాడండీ, టిక్కెట్టు కలకటేరూ తందానా!

రాజ్యం దివాను సాకేరుక, మహారాజా సాకేరుక, కలక్టరు సాకేరుక ఖామందు సాకేరుక, సాహుకార్లు సాకేరుక, సంపన్నులు సాకేరుక, నాతో రా దివానుగారి దగ్గరకు తీసుకెడతా" నన్నాడండీ టిక్కెట్లు కలకటేరు తందానా తానా!

రైలు ఆ స్వామి ఆ రోజు సాయంకాలానికల్లా ఏడు గంటలకు విజయ నగరం చేరుకుంది. టిక్కెట్టు కలక్టరు కామేశ్వరిని వెంటబెట్టుకొని, ఒక గుఱ్ఱం బండి మాట్లాడాడు వాడి చేతిలో రూపాయి పెట్టాడు, అయ్యగారు రూపాయల నోటు పెట్టాడు. అమ్మాయిని ఎక్కమన్నాడు, తానెక్కాడండీ టిక్కెట్టు కలకటేరూ ంగా !

గుఱ్ఱం మంచి జాతిది. బండివాడు గదుము గదిమాడు, ఛెళ్ ఛెళ్, పరుగెత్తింది. పట్నం దాటితే, రస్తాలోకి తోట ... పైకే పరుగెత్తింది; జాతి గుఱ్ఱమండీ త దానా!

కోట దాటింది, తోటల దాటింది పొలాలు దాటి విశాఖపట్నం రోడ్డు పట్టింది. గుఱ్ఱంబండి వేగంగా వెళ్తోంది బండి, దౌడు తీస్తోంది గుఱ్ఱం, జాతి గుఱ్ఱమండీ తందానా తానా తందానా!

బూతులు తిట్టూ గుఱ్ఱాన్ని తోలుతున్నాడు. బండివాడు, ఉప్పొంగి పోతున్నాడు టిక్కెట్టు కలక్టరు బలే టిక్కెట్టు కలకటేరు, తందాన తానా!

శివహరో! ఆ కామేశ్వరమ్మకు భయమేసింది. గుండెల్లో దడదడ పుట్టింది. ఓ కాళీ అన్నపూర్ణా, కంచికామాక్షీ, నన్ను రక్షించు తల్లీ! అని లోన దండాలు పెట్టుకుంది. కామేశ్వరమ్మాయి తందానా, తందానానా, తాన తందానానా!

„సార్ ఇంకా దివానుగారి ఇల్లు ఎంత దూరం?

„ఇదిగో వచ్చాం! ఆపు బండీ!"

బండి ఆగింది, బండివాడూ టిక్కెట్ల ఇనస్పెక్టరు ఆ అమ్మాయి దిగింది బండి బండివాడు వెంటనే బండితిప్పి గబ గబ వెనక్కితిప్పి విజయ నగరం దారి పట్టాడు. అది విజయనగరం దగ్గరైనా కాని నిర్జన స్థలం అమ్మాయికి భయమేసింది బంగారు తల్లికి తందానా!

'ఇది ఏమిటండి బాబూ!'

'ఇదే తోట ఆ పశిక్కాకి మేడ, పద. నా చేయిపట్టుకో!'

కాని అమ్మాయి చేయి పట్టుకోలేదు. అతగాడే ఆమె చేయి గట్టిగా పట్టుకొని, ఒక చిటికెలో గద్ద, కోడి పిల్లను తన్నుకుపోయినట్లు పొలంలోకి లాక్కుపోయాడు. ఆ అమ్మాయి భయంచేత "ఓ" యని మూర్ఛపోయింది. మా తల్లి కామేశ్వరి అంటానా!

నా బాగుండనుకొని ఆ రాక్షసుడు, రక్తచరుడు, పిశాచి పొలంలోకి, సొమ్ము మూట ఎత్తుకు పోయే దొంగలా తీసుకుపోతాడు. వాడి బారికే నీచమైపోనూ అంటానా!

ఆ మూర్ఛలాంటి కళ్ళల్లో, ఆమె పరుగు చిక్కిపోయిన నార్ళు, పాలులేని పిల్లలు, పంటలులేని రైతులు, వేటబడాది కనబడ్డారు, మా తల్లి కామేశ్వరికివి తోచాయమ్మా అంటానా!

ఒక్కసారిగా ఆ అమ్మాయికి మెలకువ వచ్చింది. ఏ శక్తి ఆవహించిందో, ఏలా విదిలించుకొందో వాడి కౌగిలింత, కిందికి తరిమింది వాణ్ణి సాగదీసి తొందరగా తన్నికొట్టి, ఆ పొలాలలో, గోతుల్లో, గొప్పల్లో పడిలా, పరుగెత్తింది. వెనక వాడు, ముందు ఆమె పడపాడ దడదాడ అంటానా అంటానా తాన తాన తాన అంటానా!

ఆమెని, ఆ రాక్షసుడందుకోలేక పోయాడు ఒక్క రాయి గిరవాటేశాడు ఆమె రోడ్డు మీదకి ఉరకేసిందే అంటానా.

ఇంతలో కారొకటి, ఆగు ఆగి, ఒక పెద్ద మనిషి దిగి, "ఎవరమ్మా మీ రన్నారు" దేవుడై అతడూ అంటానా

"అయ్యా రక్షించండి, ఆ రాక్షసుడు రైలు... పెక్కట్టు-దివాను-ఇల్లు-ఇక్కడికి అన్నాడు" అండిపగరుస్తూ" మా తల్లి కామేశ్వరి అంటానా।

"అమ్మా నీ పేరు"

"కా...కా...కామేశ్వరండి."

"తల్లీ నువ్వా! చేశా దివాణము. నీ ఉత్తరం అందింది. ఒక్క పూళ్ళో పని ఉండి, నువ్వు వస్తావని తొందరగా వస్తున్నా! రైలు దిగ్గా గా తల్లీ! ఈ కాగా ఎక్కడ్కి! చందాలు పదివేలు వసూలు చేసినము? జమీవారు పదివేలమ్మా'' అన్నాడండి, ఆ అమ్మాయి తియ్యటి మూర్ఛ పోయిందండీ తందానా తందానా! జై జై జై జై! తందాన తాన!

కథ కంచికి, మనం హైదరా బాదండీ తాన తాన తందనానా తానా!

దీపావళి

౧

కటిక చీకటిలో దీపాలు. నల్లటి ఆకాశంలో నక్షత్రాలు కాదు చక్కదనం నవ్వితే ముత్యాల వలవరసలు.

అరుగులమీద దీపాలు. వాకిటిముందర మోగ బొబ్బాసిచెట్లమీద అమర్చిన దీపాలు. ఆకాశదీపాలు, ఇళ్ళల్లో దీపాలు. గుళ్ళల్లో దీపాలు రంగురంగుల మతాబాలు. విదేశీ బాణాసంచులు, స్వదేశీ బాణాసంచులు టపాకాయల ఫిరంగిమోతలు చిచ్చుబుడ్లు తూటాలు. తారాజువ్వలు దీపాలవంటి వెలుగువర్షమూ.

నోట్లో వేలు పెట్టుకొని, ఆ దీపాలవెలుగుల్లో మెరిసేకళ్ళతో నిలుచున్న ఆ పుణ్యపురి అబ్బాయికిమాత్రం దీపావళి లేదు.

౨

సాగరతీరంలో గాలింపు కొట్టిగా చింపిరిగాట్టుతో అల్యూమినియం మగ్గులతో, నీలి కేరుగారెనిపిన వంటిరంగు వెలుగుతో ఆ పుణ్యపురి అబ్బాయి నిలిచి నిమ్మళంగా చూస్తూనే ఉన్నాడు అందుకే బాణాసంచాలు అతనికిమాత్రం లేవు

సాయంత్రం నాకా మంచుముక్కలనాడి ఒక్క తాటాకు టపాకాయ గాని, సిసింద్రీ గాని, మతాబా అగ్గిపుల్లగాని, ఆ పురవాసి చేతిలో పెట్టి వినోదించే సౌభాగ్యవంతుడు కలవాడు ఒకడూ కనిపించలేదు. పాపం చిలకల్లాగ టపాకాయలమ్మిన సాహెబు.

"...సాలు బాగా పేలుతాయండీ! [illegible] వాడి ఫిరంగిలాగా వుండాలి. మీకే [illegible] ఏమంటారండీ" అని విచిత్రంగా అమ్మగలిగాడు కాని [illegible] వాళ్ళకి [illegible] తెలిస్తే [illegible], [illegible] కూడా అ[illegible].

[illegible] ఇంటికెళ్ళి [illegible]. ఆ [illegible] వాళ్ళ [illegible] [illegible] [illegible].

ఆ [illegible] బండి [illegible], ఆ [illegible] [illegible] కాళ్ళు ఒక [illegible]. ఆ ఇంటి[illegible], [illegible], ముగపిల్లలచే [illegible] బాణ సంచాలు [illegible] రూపాయలదాకా [illegible].

పిల్లల [illegible] పద్దు [illegible], [illegible] [illegible] బొ[illegible] ఆ [illegible] చూడ[illegible] [illegible] [illegible]... [illegible]! అవి [illegible]!" [illegible] అడిగి [illegible] పారేసిన [illegible] ఉన్న [illegible] [illegible]. [illegible] చూస్తూనే [illegible] చున్నారు. [illegible] ఒక్క [illegible].

[illegible]. [illegible], నాన్న [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వెలుగు[illegible] [illegible] [illegible] [illegible].

౩

సాయంత్రం నాకు ఆ ఇంటి దగ్గర నిలుచున్న వృత్తినుంచీ, ఆ ఇంటి వారి వెనకవాకిటనుంచి ఆ అమ్మాయివైపు [illegible] చూస్తూనే ఉంది. అవిడికి [illegible] అయ్యాయి [illegible]. చిన్నతనంలో సౌందర్యం [illegible] కట్టుకొన్న ముత్తెపాల [illegible], సాంగత్యమెంతగా ధర్మవియోగం సంభవించి ప్రేమ కోసం [illegible] వైధవ్యంలోనయినా, అలంకరించు కొని [illegible] మాత్రం [illegible] యొక్క [illegible] వెళ్ళినా, [illegible] వెళ్ళినా, [illegible] వెళ్ళినా, [illegible] వెళ్ళినా, [illegible] అప్పుడుగా [illegible] ఆమెకు [illegible] [illegible] స్త్రీ [illegible] [illegible] ఏప్పుడూ [illegible] [illegible].

[illegible] పిల్లలకి [illegible] ఎవరు అయినా, [illegible] — గోపాలవిగ్ర హానికి, [illegible] [illegible]. [illegible] [illegible]

ఆసాయంత్రంనుంచీ, ఇంటికప్పు కుండాలిబుచున్న ఉత్తరవాళ్ల బ్బాయి – –మీదనుంచి, ఆ కమ్మాపులు మరలి పోనీకేసు చీకట్లలో కలిసి పోతూ, వెలుగుల్లో మెరిసిపోతూ కదలుతుంటా ఈకాలిమీదవంగి ఒక మాటూ ఆకాలిమీదవంగి ఒకమాటూ నిలుచుని ఉన్న ఆపాపను, ఆ మెహ్యానయాన్ని, ఆ మెరుగోదననూ, ఇనుమును అయస్కాంతం లాగేసినట్లు లాగే శాడు.

పంచితే ఒక్కొక్క పిల్లవానికి గాని, పిల్లదానికి గాని, వచ్చిన అయిదు రూపాయిల బాణసంచావున్న బుట్టనూ వాడి చేతికిచ్చి, "నాయనా: కాల్చరా!" అంటామనుకొన్నది.

„ఓసిపిచ్చివాడా!" అని అందరూ నవ్వరా? ఏమిటే పిచ్చి ఆలోచన

౪

ఉన్నట్టుండి కళ్ళు తిరిగి అక్కుళ్ళగాడు భగ్నమైన ఆశలు కిందకూలి నట్లు పడిపోయాడు. ఆ హడావిడి మహోత్సవంలో అరుగుమీద ఉన్నవాళ్ళె వ్వరికీ, అక్కుళ్ళవాడు పడిపోవడం గమనించ వలసిన అవసరమే లేకపోయింది. అది పురుషోత్తమ్మ చూసింది. ఒక్క దగుడుతో మెట్లన్నీ దిగింది. తృణావర్తుణ్ణి హతమార్చి, భూమిమీద వాలిపోయిన శ్రీకృష్ణుణ్ణి ఎత్తుకొన్న యశోద లాగ, పురుషోత్తమ్మ ఆ కాలుణ్ణి ఎత్తుకున్నది: పాకట్లో బల్లమీద పడుకోబెట్టి ఇంట్లోకి పరుగెత్తుకు వెళ్లి, వెండిగిన్నెలో ఇంత మజ్జిగపోసి, అందులో ఇంత వేడి వేడన్నం మెత్తగా పిసికి, మెతుకులు పిండి పారేసి, ఆ గిన్నె పట్టుకు చక్కా వచ్చింది.

ఆ పిల్లవాడినోట్లో ముక్కముక్క ఆమె పోయడం మొదలు పెట్టింది. ఇదంతా చూస్తూ తెల్లబోయి, వాళ్ల వాళ్ళేమీ మాట్లాడలేక

పోయారు అన్నసారం దిగినకొద్దీ ఆ పోరడికి ప్రాణం తెప్పరిలి నెమ్మదిగా మెలుకువ వచ్చింది.

ఒక ముసలాయన:— ఈ వెధవను తీసుకువచ్చి బల్లమీద పడుకో బెట్టిందేమిటి? పాడుపని!"

ఒకావిడ:— వీడెల్లా వచ్చాడిక్కడికి?

ఒక చిన్నపిల్ల:— మనయింటి ముందర పడిపోతే అత్తయ్య తీసుకొచ్చింది.

ఆవిడ:— మసిగట్టుకొని పత్తి వెనవనీ మాట్టాడడమేనా? మన పనివాళ్ళ చేతికిస్తే నోట్లో పొయ్యరూ?

ఆయన:— ఈవిడగారికి ఈ పెత్తనమేమిటి?

పురుషోత్తమ్మ ఈ మాటలన్నీ వింటమేలేదు. ఆ కుర్రవాడు కళ్ళు విచ్చేటప్పటికి ఆమె ప్రాణాలు కుదుట పడ్డాయి. చల్లని గాలిలా సంతోషం ఆమె దేహమంతా వ్యాపించింది. „నాయనా? ఇదంతా తాగు" అని ఆగిన్నె వాడిచేతికిచ్చింది.

„ఇంక వీణ్ణి పంపించు. చేకిందిగాలు"

„నీ పేరేమిటోరా నాయనా? ఎవరబ్బాయివి?"

„మేం ముప్పాళ్ళ మంది నా పేరు చిట్టిగాడు."

భోంచేసి చెయ్యికడుక్కొని వచ్చిన ఇంటి యజమాని, „వాడి చేతులో రెండు కాసులు పెట్టి పంపించి వేయండి ఎవరైనా ఇల్లాంటివి చూస్తే మనకి అపఖ్యాతి కూడాను" అన్నాడు.

౫

ఇదంతా జరిగి ఏడాదయింది, మళ్ళీ దీపావళి పండుగ వచ్చింది. తాను చిట్టిగాడిని తన గదిలోనికి తీసుకు వెళ్ళి వాడిచేతులో రహస్యంగా

రెండు రూపాయలు పెట్టి నాలుగు మతాబులిచ్చి, పంపించిన ఆనాటి సంగతంతా, ఆమె జ్ఞప్తికి వచ్చింది. ఆమె కళ్ళు నీళ్ళు చెమరించినవి. చీకటి పడిన దగ్గరనుంచి, దీపాలు వెలిగించుకొంటూ వీధి అరుగుమీద కూర్చుని వీధిలోకి ఇటూ ఆటూ పదే పదే చూస్తూన్నది. పురుషోత్తమ్మ మూడేళ్ళ మనుమరాలు మొలకు కట్టిన బిళ్ళ ఇటూ ఆటూ ఆడుతూంటే గా, తోకలాంటి వాళ్ళు కదిలి పోతూంటే గా, చేతులాడించుకొంటూ, పురుషోత్తమ్మ దగ్గరకు పరుగెత్తి వచ్చి, అత్తయ్యా! టపాకాయలంటే, భయమేస్తుంది అత్తా, వాళ్లూ కాల్తే టపాకాయలు కాల్చుకోవూ?" అని పురుషోత్తమ్మ మెడచుట్టూ రెండు చేతులూ పెనవేసింది.

« నా తల్లి! అల్లాగేనమ్మ ఎత్తుకుంటాలే,, అని అవిడ ఆ బిడ్డను ఒళ్ళోకి తీసుకొని ఒళ్ళంతా ముద్దుపెట్టుకొంది.

అప్పుడే చీకటి ప్రపంచమంతా రంగురంగుల వెలుగులతో అలంకరించుకొంటోంది. మతాబాలు వెలుగుతున్నై! పటపటమంటూ టపాకాయలు పేలుతున్నై: అనంత పథాలలో ఉన్న నక్షత్రాల నన్నింటినీ, పోగుచేసి, మళ్ళీ నీలాకాశంలోకి వదులుచున్నారా! అన్నట్లు లేచుతూటాలు జ్వాలల్య మయిపోతున్నై. ఇంతలో చిట్టిగాడు దీపావళి పొట్లాలు పట్టుకువచ్చి నెమ్మదిగా అవిడ దగ్గర పెట్టాడు

వీధి పాళ్ళకు దీపావళి పొట్లాలే మతాబులు, కాకరపువ్వొత్తులు, టపాకాయలు, తూటాలున్నూ! పాగ తాడిచెట్టు గుంకలు పోగుచేసి, కాల్చి బొగ్గుచేసి, గుడ్డలో పోసి పొట్లంకండచుట్టి పేడరాసి, తాటికమ్మ నివాలు గుబ్బర్లు కిందచీరి, మధ్యన ఆ పొట్లం పెట్టి. నిప్పులుపోసి బాగ ఒతి రాజేసిన తరువాత దాన్ని తిప్పడం ప్రారంభిస్తారు. చిటచటమని పేలుతూ రవ్వలు వర్షించుతున్నవి. ఆ రవ్వల ప్రవాహంలో మునిగిపోయిన ఆ పిల్లల ఆనందానికి అంతుండదు.

పురుషోత్తమ్మ పొట్లాలు చూసింది. చిట్టిగాణ్ణి చూసింది. చిట్టిగాడు నవ్వుతూ ఆమెకేసి చూశాడు.

పురుషోత్తమ్మ గుండె దడ దడ లాడింది, పురుషోత్తమ్మ మేనగోడలు చిన్నపిల్ల కిలకిలా నవ్వి, చప్పట్లు కొట్టింది. పురుషోత్తమ్మ గబ గబ లోపలికి పరిగెత్తుకెళ్ళి, మంచం కింద ఎవరికీ కనిపించకుండా, దాచి ఉంచిన బాణ సంచా బుట్ట—ఇవతలికి తీసి, చీరకొంగు చాటున కనబడకుండా పట్టుకు ఇక్కా వచ్చింది.

ఆమెకు పెదవులు కంపించాయి. ఆమె కళ్ళు చెమరించాయి. ఆమె హృదయంలో ఏదో కిపిప్పట్టి, ఆమె వక్షోజాలను ఉప్పొంగ జేసింది,

"ఇది పుచ్చుకుని ఇంటికి వెళ్ళి కాల్చుకో! పో!" అని పురుషోత్తమ్మ ఆ బుట్ట చిట్టిగాడి చేతిలో పెట్టింది. చిట్టిగాడి మోము తళ తళ లాడి పోయింది. వాడి పెదవుల్లో కన్నుల్లో ఉపకాంతులవంటి నవ్వులు విరుగు పడినవి.

ఇంతట్లో ఎక్కడనుండి వచ్చాడో! కారు మేఘంలా చిట్టిగాడి దగ్గరికి ఆ యింటియజమాని వాడి చేతిలో బుట్టలాక్కొని మొహం ఊడిపడేటట్లు ఫెళ్ళున ఒక్క లెంపకాయ కొట్టినాడు.

'వెధవగుంటడికి పెత్తనాలు ఎవరిమ్మన్నారు? ఈ బాణసంచా ఏమిటి? ఊళ్ళోవాళ్ళ కందరికీ బాణసంచాలు పంచిపెట్టేటట్లయితే ఇల్లూవాకిళ్ళూ అమ్ముకూ అఘోరాయాలి?" అని "పోరా! వెధవా! నీకెడొచ్చావు చాలదూ? వెళ్ళికిలా దాపురించావు!" అని ఆ యింటి యజమాని చిట్టిగాణ్ణి ఒక్క తాపు తన్నాడు.

"అమ్మయ్యో! చంపేశా" అని మరి అనకుండా ఆలోచించకుండా, అరుగుమీదనుంచి ఊరికే వాణ్ణి చివ్వున ఎత్తుకొన్నది పురుషోత్తమ్మ.

"ఛీ! పాడుముండా!" అంటూ ఇంటి యజమాని మెరుపులా బుట్ట అరుగుమీద పెట్టడం, చిట్టిగాణ్ణి ఆమె చంకలోనుంచి లాగడం, ముట్టుకుంటే

నే తన పవిత్రత అంతా, తగిలి పోతుందేమో అన్నట్లు వాణ్ణి చెయ్యపట్టు కాని వీధమధ్యకి విసిరివేయడం అంతా తృటిలో జరిగిపోయింది.

౬

చిట్టిగాడికి లోకం తల్లక్రిందులైపోయింది. రోడ్డుమీద రాయి తలకు తగిలి, తగిలి రక్తం కారడం మొదలుపెట్టింది. పురుషోత్తమ్మ కెవ్వున అరుస్తూ అరుగుదగ్గర కూలిపోయింది.

ఈ గలభాకు ఇంట్లో వాళ్ళూ పిల్లలూ, పెద్దలూ, అరుగు మీదకు చక్కా వచ్చారు. పొట్లాడ్డం తప్ప, బట్టలిమ్మనడం తప్ప, ఉద్యర వాడై పుట్టడం తప్ప చిట్టిగాడికేమి తెలుస్తుంది? వాడి మొఖం అంతా రక్తసిక్తమై పోయినది, ఉరుకిడే పోయిన యజమాని ఇంకా కొంపుతన్నట్టు తిన్న దానికి పిడికిళ్ళు ముడుచుకొని, కాళ్లు కదపలేస్తూ కాళ్ల కుక్కలా కున్ను కున్ను మంటూ వాడి దగ్గరికి నడిచాడు. ఆరుగుమీద చంటిబిడ్డ ఒక చేతో గోల వాడి కొమ్ముకు చూపిస్తూ, బుసకొట్టుతూ వచ్చే మహిషాసురుడిలా ఉన్న ఇంటి యజమానిని చూచి, సమ్మెట పెట్టులాగ తల మీద బాధ అయినా, గమనించకుండా, చిట్టిగాడు లేచి, భయంతో కనుపాపలు తిరిగి పోగా కెవ్వు కెవ్వన అరుస్తూ పరుగెత్తడం ప్రారంభించాడు. పురుషోత్తమ్మ లేచింది. మహాశక్తిలా ఉగ్రరాలై పోయిం". "ఈ గాతకుడు వుండే కొంపలో, నే వసలే వుండ"నని పొలికేక పెట్టింది. కోపాన్ని దుఃఖం తరుముకొని వచ్చింది. "చిట్టిగా! చిట్టిగా!" అంటూ వాడు వెళ్ళిన దారినే తూలుతూ ఆమె ఆ దీపావళి-వెలుగుల్లో, చీకట్లలో చీమల్లో సందుల్లో పడి పడి నడిచి పోయింది.

"అత్తయ్యా కావాలి, అత్తయ్యా కావాలి" అని అరుగుమీద చంటి బిడ్డ రాగాం పెట్టింది.

సోమసుత

౧

ఓ. సోమసుతా! నువ్వు నా ప్రియురాలవు. కాని నీకోసం దేశాలన్నీ వెదుకుతూ ఉన్నాను. నువ్వు ఎప్పుడూ దూరదూరాన నే. నీమూర్తి నాకౌగిలికి ఎప్పుడు అందలేదు. విదియనాటి చంద్రవంక విరిసే కొత్త లేవెన్నెల లోని మసక మసక కిరణాలమధ్య చిన్నబాలిక నడివేసవిలో పూలకై వెదకులాడినట్లు నీకోసం వెదకి వెదకి యేటిఒడ్డున నిట్టూర్పు విడుస్తూ దిగులు బడ్డాను. తియ్యాటి చంద్రవంక యెట్లాటి నవ్వులు నవ్వుతూ పడమటి కొండల వెనుక పక్కన మాయమైంది. దిశలు చీకటి మేలుముసుగులు సవరించుకొన్నాయి. ఏటి కెరటాల అంచులమీద చంద్ర వంకలు నృత్యం చేస్తున్నట్లే కనబడ్డాయి. ఓ సోమసుతా! నువ్వు చంద్రుని తనయవు. నువ్వు ప్రేమబాలవు. నిన్నెప్పుడూ నాకళ్ళలోనే దర్శించాను. వెన్నెట్లో పడుకొని నిన్ను గురించి కలలమధ్యన నేను పులకరాలు పొందుతూ ఉంటే ఒక్కనాడుం నువ్వు నాకు ప్రత్యక్షం కాలేదు. ఆ వెన్నెట్లో నేను గాఢసుషుప్తిలో మైమరచి ఉన్నప్పుడు ఉజ్వలానంద జ్యోత్స్నల్లోన నీ చూపులు అగరుమాతల చక్రవాకాలుకాగ నా సమీపంలో మూర్తి పొందిన నన్ను నీ లేతచిగుళ్ళ చల్లని వేళ్ళతో తాకి నేను ప్రేమతో జలదరించి మత్తులూర తీపకేనియల తేలి కళ్ళు తెరిచే లోపలే నువ్వు అదృశ్యవైనావు.

నువ్వు నా ప్రణయవల్లరివి నా భావాలు, నా కోర్కెలు పువ్వుల లోనుంచి చిగురుపసిరి కనుమొగ్గలు తొడిగే చిన్ననాటి నా ఆశాగోళ్లల్లో నేను రాజకుమారుణ్ణి, నువ్వు రాజకుమార్తెవు. ఒక్కొక్కణ్ణీ నీ లేత వెన్నముద్ద బుగ్గలు, నీ తెల్లవారగట్ల చుక్కల్లాంటి కళ్లు, నీ మునుకసిర చిగుళ్ల పెదవుల్ని ముద్దెట్టుకున్నా. మా అమ్మ “ పిచ్చినాన్నా ఏమిట్రా కల్లో ఎవళ్ళనిరా ముద్దెట్టుకుంటున్నావు అన్నది ” నేను సిగ్గుతో చిరునవ్వు నవ్వుతూ, కళ్ళు సగం తెరిచి అప్పుడే పట్టే తెరసాలలోని మొదటి చుక్కల్లాంటి చూపులు ప్రసారించి ఊరుకున్నా. మా అమ్మ నా దగ్గరకు వచ్చి వెళ్ళిపోయింది.

“ తమ్ముడూ, కాశీమజిలీలు చదువుతున్నావా? ”

“ కథ పూర్తి అయింది. ”

“ అందుకనేనా పుస్తకం రొమ్ముమీద పడవేసుకుని దిండాని పడుకున్నావు? ”

“ రాజకుమార్తె! ”

” పెళ్ళాడావా? ”

“ ఏడంతస్తుల మేడ! ”

“ హంసతూలికాతల్పంమీద-ఒక్క-రాజకుమార్తె? ”

“ ఇద్దరు-! ”

“ ఎవరెవర్రా? ”

“ సూర్యుడికూతురూ, చంద్రుడికూతురూ-! ”

“ ఓరి నాన్నా. ఇద్దరుట్రా వేగిపోతావురా! ఇద్దరిపోరూ పడలేవురా బాబిగా! ”

“ కాదు ఇద్దరూ ఒకటేనే! ”

“ అదేమిటిరా నాన్నా! బాబయ్య చెప్పిన కథలు కంగాళీతం చేస్తున్నావు! ”

" చంద్రుడు ఓమాటు ఎక్కని ఆడపిల్ల అయోధ్యకు అన్నగారు సూర్యుడు మోహిస్తే వాళ్ళిద్దరికీ ఓ అమ్మాయి పుట్టింది—"

" పురాణవృత్తి కథలా ఉంది. బాబయ్యా చెప్పావుగా "

" అవును. అప్పటినుంచీ కలలు చాలా ఉన్నాయిలే."

౨

చిన్నతనంలో ఎంతమంది అందమయిన ముట్టెల అమ్మాయిల్ని నువ్వే మోనని చూశానుకాదు! యౌవ్వనంలో దేశాలు తిరిగాను అంతస్తుల్లో క్రైస్తవకన్య బాలికల్ని, రైళ్ళలోని వాళ్ళను, తీర్థాలకు వచ్చిన పడుచుల్ని. కాలేజీలకు, హైస్కూళ్ళకూ వెళ్ళే, నర్తకులు, నృత్యశాలలనేతలు సభలకి మహా సభలకి ఏతెంచే కోమలస్వనలను తేరిపార చూశాను నవ్వులందుకొన్నాను, తెల్లపోయి పారచూశా' తిట్లుకూడా వినిపించినా కొందరు బాలలు "ఎవరికోసం?" అని విద్యాశాలల దగ్గిర ప్రశ్నించే చూపులకు జవాబివ్వక పారిపోయినాను.

ఒకనాడు, ఒక పెద్దపట్నంలో సినిమా ప్రదర్శనం అయిన వెనక ట్రాముఎక్కి వెళ్ళబోయే నాకు ఒక బాలికా సమూహం ప్రత్యక్షం అయ్యింది అందులో ఓ అమ్మాయి చాలా అందంగా ఉన్నట్టు కనబడింది. ఆమె నావేపు ఓసారి చూచింది. కళ్ళు మెరిశాయి నా కలల్లోని చంద్రబాల. ఆమె చిరునవ్వు నవ్వింది. నేను తెల్లపోయినాను. అదిగో సూర్య చంద్రసుత. శిల్పాధిదేవత సర్వాంగసవహ్ని

" వెదికినానే నిన్ను
చదల భూమిని. గాలి,
చదివినానే నిన్ను
కథల, పాటల, కలల

సుమతి నా యాత్రికే..
విరహము ఫలమిచ్చేను?
బాలికా బాలికా
బంగారుతూలికా
మల్లె మాకా మల్లె
మాలికా మాలికా॥

ఈ పాట నా గొంతుకలోనుంచి అప్రయత్నంగా వచ్చింది.

ఆ అమ్మాయి వెనక్కి తిరిగి " మీదేవూరు " అని ప్రశ్నించింది— దగ్గరొక పల్లెఅని జవాబు చెప్పాను. " ఈ పట్టణంలో చదువుకుంటూన్నారా? "

" చదువు పూర్తి చేసుకొని సరదాకోసం దేశాలు తిరుగుతోన్నాను. "

" మిమ్మల్నెక్కడో చూచినట్లుంది? "

" ఇక్కడే చూచి ఉంటారు "

" ఎక్కడ మీరు చదువు పూర్తి చేసింటారు? "

" శాంతి నికేతనంలో "

" ఏమి అదృష్టమండి. శాంతినికేతనంచాలా అందమైనదట ! ఎంతో చక్కగ చదువూ—నాగరికతా—జీవితమూ ఉంటుందట కాదూ? "

" ఔనండి. ఈనాటి కవి ప్రపంచంలో దివ్యుడైన మహాకవి పరిపాలిస్తూవున్న ఆ రాజ్యంలో సంచరించటానికదృష్టం పొందినవాళ్ళంతా అమరులు అని మనవి చేస్తున్నాను. "

" అయితే మీకుకూడ అమరత్వం బాగా అబ్బిందన్నమాట!"

" ఎవరో నావంటి మూర్ఖులకు తప్ప "

"అయితే మీరు తప్పకుండా మాయింటికి రావాలి. మా నాన్న గారికి రవీంద్రుడంటే మహా వెఱ్ఱి. రేపు తీరుబడిగా వుంటే వస్తారా?"

"అలా సంతోషంగా"

ఆ రాత్రి ఎలా వేగించానో తెలియదు. అసలు నిద్రే లేదు. సముద్రము లోని మహాతరంగాలులా కలలు తరుముకు వచ్చినవి.

"ఏటికి మిల మిల లాడే

తోటల నవ నవ లాడే

వెలుగు నీడలన్నే పు"

వెదకుతూ ఉన్నాను.

ఈమే సోమసుత కాబోలు. కాబోలేమిటి? ఈమే నా సోమసుత. ఎంత అందమైనది ఆమె మాటలు పాటలే. ఏదో మహదర్థము లేక యిల్లా తనను తానై ఎలా పలకరిస్తుంది. ఇంటికి రమ్మన్నది ఆయిల్లు నాకలోకంలోని ఒక భవనమా? దాని గోడలు పూలతో కట్టి వుంటారు. పైకప్పు చిగుళ్ళు. వెన్నెల కిరణాలు గుమ్మాలు. రంగు పక్షి పాటలు తలుపులు. ఆమెకు చెలికత్తెలు నక్షత్రాలు. ఆ అలంకరంమట్లో నా? గుప్తమై యున్న నిధులన్నీ ఆభరణ సౌభాగ్యమైన నగలకోసం మంత్రపు కాటుక పెట్టుకొని పరీక్షించి చూడాలనా? నేను సంతోషంతో లోకమావరిస్తోన్నాను. వెన్నెలలో తేలిపోతూన్నాను ఈ వెన్నెల ఎంత పరిమళమై యున్నది. ఈ వెన్నెల కొంత తీసుకొని మొఖానికి పౌడర్ రాసుకోనా? ఈ పుష్పాలు పరిమళం కురుస్తోన్న వేమిటి? ఈ పుష్పాలలో దాగియున్న గానాలన్నియు నంతా యమునా నదిలా ప్రవహిస్తూన్నది ఈదలేక మునిగిపోనుకదా?

3

అరుణకాంతుల గులాబీ రేకల్లా చల్లుతూ ఉదయ సంధ్యాదేవి ప్రత్యక్షమై నన్ను చూసి చిరునవ్వు నవ్వుతూ మాయమైపోయింది. ఆ రేకలపై ఒదిగియున్న పన్నీటి మంచుబిందువులు చెదిరి నా వొంటినిండా పడ్డవి.

అలంకరించుకొన్నాను అమృతభూషణాలూ – ఆనందవసనాలూ –

ఎనిమిది గంటలకు వారి ఇంటికి చేరుకొన్నాను. సేవకుడు చూపించిన కుర్చీపై త్రిభంగాకృతిని అధివసించాను. "కలయో? నిక్కువమో?" అనుకొన్నాను.

"ఏమండీ కల అని అనుమానం తెచ్చేది?" అని నిన్నటి ఆ బాలిక గాలికి కదిలిన తామరపూ దళములులా పెదవులు కదిలించి నవ్వింది.

ఓ సూర్యసుతా నీవప్పుడామె కళ్ళల్లోనుంచి తొంగి చూచావు. నీ నిర్మలజ్యోత్స్నలు ఆ మందిరమంతా అవరించినవి

అప్పుడు నేనన్నాను "కలగాని కల, నిక్కువముగాని నిక్కువము, వెలుగు నీడలలా చక్రాకృతిని మహావేగంతో తిరుగుతూంటైగదా!"

"మంప్పాహం చూచినవారినాటి" ఇదే సమయం సంభాషణ వేరే విధంగా మార్చటానికి

"ఆ సుందరదాసుకథ యెంత మనోహరంగా ఉన్నది. ఆ కథను ఏ న్యూథియేటర్సు వాళ్లో ఫిలుం తీస్తే బాగానే వుంటుంది."

సోమసుత అయిన ఒక బాలిక భౌమ్యవాసనల నానందించు భావపూర్ణహృదయగా ప్రత్యక్షం ఏలా అవుతుంది? స్వర్గములోని దేవతాకన్యలు శాసనసభలను గురించి చర్చించుకుంటారా?

ఈ ఆలోచన మనస్సులో మెరుపులా ఉద్భవించిన మరుక్షణంలో ఆఅమ్మాయి అన్నది "ముక్కు మొగము ఎరగని ఒక యువకుని ఉద్ఘా

టించి మా యింటికి రావయ్యా అని పిలిచిన ఓ అమ్మాయి నీ మనస్సులోని ఆశయమూర్తి అయిన దేవతాకన్య అనుకున్నావా? ”

ఈ బాలికకు ఎదుటి వారి మనస్సు అవలీలగా గ్రహించే శక్తి ఉన్నదా ఏమిటిచప్మా!

ఆ అమ్మాయి చిరునవ్వు నవ్వుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది. చదువుతూ వున్నప్పుడూ స్వప్నాలు కన్నాను. పలికిన పలుకులలో పాడిన పాటలలో తలపులకు దాటిన వర్ణాల కలుపులకు మీరిన స్వర్ణాల స్వప్నాలను ఆవలి అయిన రూపురేఖల రుచి తాళతళ్యానికి ఒదుగుతూ నులువెచ్చని దైహిక పరిమళాలకు అందీ అందనట్లున్న ఏదో ఒకమూర్తికై ఆశించి ఆశించి అది గీటురాయి గాక అలంకార నిబంధనగాక వీటికి మించిన ఏదో అనన్య సౌందర్య శాస్త్రానుభూతమైన ఒక పరమభావానికై చేతులు చాచిన నేను, నా సోమసుత ఈ బాలికామూర్తిలో తేజస్వినియై నాకు దివ్యదర్శన మిస్తుందని నేనెలా అనుకొని వచ్చాను?

ఒక్క పరమభావము నాకు
చిక్కునో లేదో
ఒక్క అతిలోక సౌందర్య
మది దొరుకునో లేదో
ఎందుకీ అన్వేషు
ఏందుకీ యాత్రలు
మృగతృష్ణలోనీరు
ఇంద్రధనువులతీరు
ఏనాటికైన నిజమా?

ఈ పాట నేను సన్నని గొంతుకతో పాడుకుంటూ ఉండగా ఆ అమ్మాయి రెండుమూడు మిఠాయిలతో వొలిచినసాత్తుకుడి తొనలతో కాఫీ సెట్టుతో అవి అన్నీ పనికత్తెచేత పట్టించుకుని లోపలికి వచ్చింది.

"నిరుడు మీరూ నేనూ ఒకే కాలేజీలో చదివితిమి. నిరుడు మీ చదువు పూర్తి చేసుకుని వెళ్ళిపోయారు. నా చదువు యింకా రెండేళ్ళు పట్టుతుంది కాలేజీలో మీ ఉపన్యాసాలు విన్నాను. కృష్ణశాస్త్రిగారి ఊర్వశి బాపిరాజుగారి "శశికళ" మీరు అత్యుత్కృష్టభావాలని ఇచ్చిన ఉపన్యాసాలు విన్నాను."

"ఆ మీటింగులో మీరు కూడా ఉన్నారా ఏమిటి?"

"ఆ, వున్నాను మీరు ఆరోజున "ఊర్వశి" పాటలు 'శశికళ' పాటలు రెండూ చదువుతూ అభినయం చేశారు జ్ఞాపకం వుందో లేదో మీరు చదివే విధానం మీరు చదివినపాటలలో ముఖ్యంగా మీరు కనపర్చిన వాచికాభినయం నన్ను ఆనాడే సమ్మోహపర్చాయి"

"అప్పటినుంచి మీరు నేనానాడిచ్చిన ఉపన్యాస విషయాన్ని చర్చించుకుంటూనే వున్నారా?"

"వినడమే కాదు. నేను కూడాను శశికళనైతే బాగుంటుందని అనుకున్నాను" అని ఆ అమ్మాయి పక పక నవ్వింది

౮

నేను తెల్లబోయాను. నాకు మాటలేదు. ప్రపంచాతీతమైన సౌమనతాభావము ప్రపంచములోవున్న ఒక బాలికలో ఏలా ప్రతిఫలించగలదు!

"మీరు వెదకే స్వప్నము ఎప్పుడూ స్వప్నమే. స్వప్నాలు ఎప్పుడూ నిద్రపోయేవారికే. ఈనాడు దేశంలో కాటకం; దేశం అవతల భయంకర యుద్ధం దేశంఅంతా రోగాలు; దేశంఅవతల దారుణయుద్ధాగ్నిజ్వాలలు

ప్రశంసపూర్వకంగా అన్నాను. "అన్నానంటే [illegible] నేను మహా ప్రశ్న వేయను అందం ఎక్కడ, ఆనందం ఎక్కడ? [illegible] ఒక మూర్తిని నిర్మించుకొని [illegible] ఎక్కడ అని [illegible] ము ఎన్ని [illegible] గాలు వెతకగలరు? కళ్ళు [illegible] లు లేని లోకాల్లో కూడా కలలు కనడానికి తావు ఏదీ? "

" మానవాతీతమైన సౌందర్యం [illegible] లో మానవోత్తమమైన సౌందర్యం దర్శనమిస్తుందా లేదా? "

" ఎంత [illegible] ముమైనా! మానవ సౌందర్యమే కదా! "

[illegible] పహారానంతరం నేను మెల్లిగా ఇంటికి చేరుకున్నాను. ఈ సౌంద ర్యానికి [illegible] యొక్క పరమార్థమేమిటి?

౭

సౌందర్యోపాసన, మనుష్యుల [illegible] భ్యుదయానికి కావలసిన [illegible] త్వాన్ని కరిగించివేసి, బానిసత్వ చిహ్నమైన వెస్తతనాన్ని, [illegible] త్వాన్ని మనుష్యుని [illegible] అంటున్నారట, ఏదేశంలోనైనా [illegible] కళలు [illegible] కాలం వీసుతైన [illegible] రాజులు సామ్రాజ్యాలు స్థాపిం చిన [illegible] సామ్రాజ్య నిర్మాత్రైన ఆంధ్రులు కాలంలో [illegible] కటకం [illegible] శిల్పం, [illegible] విజయనగరశిల్పం [illegible] ప్రబంధ [illegible], [illegible] : [illegible] అత్యంత [illegible], [illegible] మహా [illegible] సంగం [illegible] వేశాను [illegible] సౌందర్య [illegible] మోహం అనుభవిస్తుందా? [illegible] యొక్క భావం [illegible] తుంటుందా? [illegible] రూపమైన సౌందర్య [illegible] సామ్రాజ్య [illegible] ది, [illegible] సౌందర్యాన్ని, మహోత్కృష్ట [illegible] పింపజేస్తుంది." అని కబోలు! పునః [illegible] సౌందర్య [illegible] సౌంద ర్యానుభూతులన్నీ [illegible] చేసి, [illegible] తాళం వేసి, [illegible] దర్శం [illegible] చేరలేను. [illegible] నాయకపాత్ర, [illegible] ఆనందాన్ని, నా [illegible] చెక్కుతున్నది.

ఎందుకు ఈ బాలిక నన్ను పిలిపించింది? ఏమో నాకు తెలియదని నేను

" తోచని తెలియని నేను

ఎక్కడ వున్నానో!

నా వెదుకు [illegible]

నా [illegible] నాకు "

అని పాడుకొన్నాను.

ఆ బాలిక నా ఆలోచనా పథాలనుండి మాయముకాదు. ఆమె సౌందర్యస్ఫుటరేఖా ప్రవాహాలు, నా హృదయసముద్రంలోనే సంగమించాలా! ఆమె నున్నటి గులాబి పెదవుల హాస్యహాసాంచలాలు, నాకు సోమసుత వెన్నెలలేయగునా? కర్కశమైన [illegible] స్త్రీపురుషప్రేమ తన్ను తాను మరపించుకొనే మోసంతో, [illegible] భావమున ప్రత్యక్షం చేసుకొంటున్నానా?

రాత్రి పన్నెండైంది. నా [illegible] తలుపు ఎవరో తట్టినారు. దీపాలన్నీ వెలిగించుకుంటూ కిందకు వచ్చి తలుపు తీసినాను. ఎదుట ఆ అమ్మాయి, ఆమె అన్నగారు " నేను లోపలికి రావచ్చునా?

[illegible], నా [illegible] చేదులు కలుపవచ్చినది కాబోలు

ఆ మాట! [illegible] నేను రాలేదు. నా ప్రేమను నీకర్పించ [illegible] నీ [illegible] కప్పిపుచ్చే [illegible] చెప్పిన మాట [illegible] చూచి [illegible] నీ డాబామీద నీవు తిరగడంచూచి [illegible] నా వేదన [illegible] నన్ను కలిగిస్తే [illegible] యోగముకాని నీ [illegible] నాలో [illegible] నన్ను నీ గుమ్మం దగ్గర ఆపి నిన్ను పిలిపించ చేసినది. నీ తలుపు వేసుకో, నేనీ గుమ్మం [illegible] వెనక్కు తిరిగి [illegible], నేను. నా [illegible]...

నేను...... నా [illegible] మొ[illegible] [illegible]ను. మీ యిరువురూ లోపలి [illegible] చేయండి, అదే నన్ను క్షమించిన [illegible] "

నేను ముగ్ధుడనవుతూ, ఆ దాబాపైకే వెళ్ళిపోతున్నాను. నాకు మాట లేదు. ఆలోచనలేదు, ప్రశ్న లేదు జవాబులేదు. కుంగి హృదయంపై తల వాల్చి, అమర్యాద వస్త్రము కప్పుకొని, వారిరువురి ఎదుటా, నాకు [illegible] లో [illegible], సోమసుతా! సౌందర్యమే నీవై, సర్వాగసాధి దేవివి నీవై ఆనందిస్తున్నావే [illegible], [illegible]. కోమలత్వానివై, అలంకారమువై సమ్యగ్రేఖావిన్యాసమవై, [illegible],

"[illegible] [illegible]లుగులో
ఘుమఘుమ [illegible]వులో
[illegible] [illegible]
తరుణ బాలల హృదిని
నీవు నిలిచెదవేమో?
నివాసమేమి తెలియునని?"

వారి వారి ఆసనాల [illegible] [illegible], [illegible]! [illegible]! అని తలెత్తి చూచాను. అపుడు కేవు అమె నాదగ్గరగా నిల్చునివుంది.

"[illegible] కలలు [illegible]! కలలు కడుపులలోనికి [illegible] కూడు పెట్ట గలవా? నీ [illegible] [illegible] నా [illegible] [illegible] చెప్పినాను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నా ప్రసక్తి [illegible] వేస్తున్న. కడుపులు [illegible], [illegible] [illegible] [illegible], [illegible] హస్తాలలో ప్రాణాలు చివర్కి [illegible] [illegible] మానవజాతి, నీ సౌందర్యానికి భాగం కాలేదా?"

"[illegible] [illegible] [illegible] [illegible] కలవారు."

నీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. నన్ను చూసి చెప్పు, రంగులు [illegible], [illegible], సృష్టిలోని అప్రస్తుతి సవరించానను [illegible], కల్పనా [illegible] [illegible] [illegible], నన్ను చూసి చెప్పు నీవు [illegible] [illegible] [illegible] [illegible] వా? నీవు [illegible] ఆ దేహాప్ర[illegible]

లో ఈమసృణశ్యాముస్నదా? పరిమళపూరితమై నువు వచ్చావై మహామాధురీ కాంక్షలను ప్రసరింపజేస్తూఉన్న నాయీ అద్భుతమూర్తికి నువ్వా వంకర దిగ్గువాడవు, ఎంత వెర్రి చిత్రకారుడవు, పోనీ నీ పాటలతో నన్ను వర్ణించు, ఎన్ని పాటలు వ్రాయగలవు? నీరంగులపెట్టెలోని అనంతవర్ణాలన్నీ తిరిగి, తిరిగి కలిపినా, దివ్యమనోహరాకృతి సమన్విత మంజిష్టవర్ణము చిత్రించి తీసుకొని రాగలవా? ఓయి వెర్రివాడా! పిశాచ ధుర్యం కుర్తిరిగినవాడే, అన్నీ వూహించుకోగలడు. గంధర్వ గీర్వాణ ననదైన్యం హృదయమందు ప్రేతాలు తెలిసినవాడే దివ్యకాంతి రంజిత కిరణగానాత్మక బ్రహ్మానందము ఆవి చూడగలుగుతాడు నేను నీకై వచ్చాను. నీకైయే నన్ను నీ గుమ్మముదాటి వెళ్ళిపొమ్మంటావా?”

ఆమె పెదవుల వెన్నెలలు, ఆమె నుంచి వెన్నెలలు, ఆమె చలితాక్షుల వెన్నెలలు, ఆమె రసాలకిసలయమసృణాగ్రోష్ఠాల వెన్నెలలు, దేవీ? నువ్వేనా, సోమసుతవు? బహుకాల స్వాతంత్ర్యయోగతప్తశుష్కవపువులో నువ్వు, సర్వమానవకోటి కల్యాణగమ్యపథ దుర్గమయా తిమిరైన నాయకశ్రమిత ఘర్మాంబువులలో నువ్వు, సర్వ సౌందర్యాలలో నువ్వు, సర్వ వికృతులలో నువ్వు. రసాకృతీ! రసమయాకృతీ!

ఆమె పాదములు స్పృశించి, లేచి, ఆమె రెండుచేతులను గ్రహించి, నాచుట్టూ నిర్మించుకొన్న నాయింటిముఖద్వారము నా సోమసుతతో దాటి సముద్రతీరానకు జేరినాను.

సైకత అధివసించి మేము మాయెదుట నృత్యము చేయు తరంగలాసికా రమణీ బృందము.

ఆమెను హృదయాని కద్దుకొని, ఆమె పెదవులను ముద్దిడినాను. కంటి కొలకులనుండి స్రవించి, పెదవుల తగులు ఆమె బాష్పములు. లవణమయములు, ఆమె పెదవులు మహా మధురములు

లావణ్యమయమైన శరీరంగాలను వెంచేస్తూ మహామధురములైన వెన్నెలలు.

కన్ని

౧

సుగూరిదైన ముష్టిబాలికను కొంచెం కరుణతో చూడి. ఎవరైనా, గుప్పెడుగింజలుగాని, ఒక రాగిపైసగాని, మొహం అవతలకి పెట్టి విసిరేస్తారు.

కొంచెం కనుముక్కుతీరు సరిగావున్న అమ్మాయి, యవ్వనంలోవుంటే బాబూ! ఇన్నాళ్ళ పొద్దుగా ఏదీ తిననట్టి నుంది, ఒక్కపైసనైనా లేక మలమల మాడిపోతూన్నాను ఏమైనా ఇప్పించండి రాజా! అంటే, ఛీ! నోరుముయ్ నువ్ పోతంతున్నావ్, ఇంత పనీపాటూ చేసి నాలుగురాళ్ళు సంపాదించుకో కూడదూ? అంటాడా మహారాజు.

అంతపనీ అయితే కన్నీటి రాయలసీమలో తిండి సరిగా వుంటేనా? సుమంగల కుటుంబాలే, దూరాన్ని గంజి తాగుకొని బ్రతుకుతున్నారు. అన్నమో రామచంద్రా! అంటే - అన్నమో రామచంద్రా! అని వానలరూపం మరిచిపోయిన పొలాలు కాని ఆయోగాలు. ప్రతి ఏడాది వస్తాయి చెఱువులు పైకు చూసి పొలాలు, పొలాలు ఎండిపోయి చెరువులు, కంటతడి పెట్టాలికైనా నీళ్ళులేక, వేసవి గాడుపులు ఎండుతాయి ముక్కుబళ్ళైనా ఒక్కపూటయూని రగులుకొన్న చెల్లు, కొట్టి కడుపులో మంట చేసుకోవడమే పనికొస్తుందేమో!

౨

కుటుంబాన్ని పోషించేభారం కన్నమ్మమీదే పడింది. గుత్తిస్టేషను వెనకపక్క ప్లాటుఫారంమీద నుంచుని, రైలుపొడుగునా, తిరుగుతూ ముష్టెత్తుకొనేకన్నికి పైసలు అణాలు. రెండణాకాసులు ఒక్కొక్కప్పుడు పావలాకాసులు కురిపించేది రైళ్ళపెట్టెలన్నీ నిండివుండే సిపాయివీరులు-

డబ్బులు వేస్తూ వినరాని కూతలు కూసేవారు పళ్ళు పుచ్చుకుని ఆమె రొమ్ము మీదా పొత్తికడుపు మీదా విసిరికొడుతూ హేళన చేసేవారు. కన్నితో పాటు ముష్టెత్తుకుంటూ తిరిగే పెంచెలమ్మ, కన్నికన్న ఎక్కువ డబ్బు సంపాదించేది. కాంక్షలతో చూడని మర్యాదను నిలువునా సంపాదించేది. సిపాయీల అసభ్యపు అసహ్యపు మర్యాదను భరించలేక కన్ని రైలు దగ్గర ముష్టెత్తడం మానింది.

3

ఇన్నాళ్ళూ ఖర్చుపోను ముష్టివల్ల కూడబెట్టి సంపాదించిన యిరవై రూపాయిలూ రెణ్ణెళ్ళలో అయిపోయాయి, కాని కన్ని ఒక తెల్లని పెద్ద వెండినాణాన్ని మాత్రం అతిరహస్యంగా ఓచోట దాచుకుని పైకి తీసేదికాదు. ఆ నాణెము అమెరికా డాలరు వెండినాణెము. అది తనకిచ్చింది ఒక సిపాయి మూడువంతల జన్మ లెత్తినా కన్ని ఆ సిపాయిని మరచిపోలేదు. ఎంత పొడుగ్గా వున్నాడా కుర్రవాడు!! రోజులు బొంబాయియొక్క ప్రెస్సు గుత్తిస్టేషనులో చాలా సేపాగింది. యధాప్రకారం సిపాయిలందరూ తినడం డబ్బూ వేశారు, పళ్ళు గిరవాటు వేశారు నానుగొట్టేలు ముచ్చుకుకొట్టారు ఇంతలో ఓ సింహంలా ఆమడరాము నాయళ్ళబ్బాయి ఊరకుక్కలు అల్లరి పెట్టే, ఆవుదూడ దగ్గరకు వచ్చే గోమాతలా వచ్చాడు.

"నీ పేరేమిటి ?"

"కన్ని అంటారు సార్ !"

"ఇదిగో కన్నీ! నీకు గానీ ఈ ముష్టి ఎందుకు ?"

ఎక్కడని నీ మొగంలో విషాదం కురవపోయే... ఏ.. మొయిల్లో వుంటావా నాన్ దా మద్రాసు నాయిళ్ళకుర్రాణ్ణి. ఆఫ్రికాలో జర్మనువాణ్ణి చావకొట్టి అలసటపడి ఇంటికి నెలరోజులు సెలవుమీద 'దా' వస్తుంటిని. ఆయుద్ధంలో ఒక అమెరికా సైనికుణ్ణిదా. నాన్ దా రక్షిస్తిని వాడ్దేశం నాణెం దా ఇది బహుమతి ఇచ్చినాడు ఇది నీదగ్గర గుర్తుగా వుంచుకో. ఈ డబ్బు తీసికొని రేపటినించి ముష్టి దా మానెయ్యి" అని తన చేతిలో ఇన్ని రూపాయి నోట్లు ఒక డాలరు నాణెము పెట్టి కదలబోతూన్న రైలెక్కి మాయమైపోయాడు.

౪

ఆ మర్నాడునుంచి కన్నె ముష్టిమానింది. తమపశువాంఛ్యపు ఆకలిని తీర్చుకోడానికి ఆ బాలికను తమ పక్కలపైకి రమ్మని పలువురు ఆశించారు. పలువురు కన్నులతో కబళించారు. ఆరుకడుపులున్న తనకుటుంబాన్ని రక్షించుకోడానికి అవిఘ్నంగా ధనం సంపాదించే సులభమార్గాన్ని కన్నె మైలమూరమైనా రానిచ్చిందికాదు. రహస్యంగా దాచుకున్న ఆడాలరు వానెంకన్నుల కద్దుకొనేది.

"ఏదారివచ్చావో?
ఏదారిపోయావో
నీదారి నీదిరా!
నాకు దారే లేదురా"

గొణుగుకొనేది. అప్పటికి ముందురోజులనుంచి ఆకుటుంబానికి తిండి లేదు. తల్లీతండ్రీ అందరూ "మాయముండకు మానాభిమానాలొచ్చాయంట" అని తిట్టారు. తిండిలేక నీరసంపడిపోయినకన్నె కదలదు. రైళ్ళువస్తున్నాయి పోతున్నాయి, ఊళ్లోవున్న బస్సుడ్రైవర్లు, మంగలిషాపువాళ్ళు హోటలు పనివాళ్ళు ఈ చిక్కిపోయినపిల్లముండ ఎవరిక్కావాలి? అని నక్కిపోయారు వారికా, వలసినా, కన్నె సిద్ధంగావుందా? దెబ్బతిని చచ్చిపోతే పెద్దపులిలా వాళ్ళని చీల్చి చెండాడి, చచ్చిపోయివుండునుకన్నె ఆరా[illegible] వారున్న గుడిసెప్రక్క అతిఆకలి మత్తులో చావుబ్రతుకుల సంధ్యల[illegible] ప్రపంచమూ మరచిపోయివుందికన్నె. తెల్లవారుతూంది. "కన్నె ఎ[illegible] అని ఒక గంభీరకంఠం వినబడింది. అంతటి శల్యావశిష్టావస్థలో [illegible]ది ఆనందాలబలంతో ఆకంఠం ఆనవాలుపట్టినకన్నె ఇక్కడే వు[illegible]యు డుబాబా! అని కాకలీస్వనంతో జవాబిచ్చింది. ఒక్కఘం[illegible] స్వామి నాయుడు ఆ బాలిక దగ్గరకు ఉరికాడు. ఎముకల పోగైన క[illegible] తనహృదయానికి కదుముకొన్నాడు. ఆ కౌగిలింత సంజీవి. అతని హృదయము సంజీవి, భగ్వాతము

౨౪

రామస్వామి నాయుడు వాళ్ళింట్లో పదిరోజులున్నాడు. ఊళ్లో ఎన్న యిల్లు అద్దెకుతీసుకొని అక్కడ ప్రవేశపెట్టించాడు. నీళ్ళు పోయగా పసిమి పొంది మిల మిలలాడిన జాజిచెట్టులా కన్ని వెనకటి అందం అంతా తెచ్చుకుంది.

"చిన్నతనాన్నుంచీ, ఐస్సులగ్గిర దా ముక్కుపచ్చలారని నాణేనికన్నీ! అటు నుంచీ నేనూ ఇక్కడ నువ్వూ నగుల్లా కలిసి మిత్రులునుంచి చూచినానాకు, నువ్వు ఏనాడో తప్పిపోయిన నేస్తురాలివిదా, కనిపిస్తివి!"

రామస్వామి కన్నెను అందాల మోహన ప్రమాణములు వేసినాడు మళ్ళీపదిరోజులకి రామస్వామి యుద్ధానికి వెళ్ళిపోయినాడు. దేవుడైన నన రామస్వామిని తలుచుకుంటూ, నెల నెలకూ అతడు పంపే జీతంతో కుటుంబాన్ని రక్షించుకుంటూ ఆగడాన్న ఇంగ్లీషవాని అతనికై పదిదినాలకొకసారి కన్ని కనిపెట్టుకు నేవుంది

"ఇటీయుద్ధము ముగ్గాము. నాకుడిచేయి ఇంపోలిక అర్పించాను కాని ఆరోగ్యము మహా సముద్రంలాపొంగి నిన్ను గట్టిగా కౌగిలించుకొనేందుకు ఒక చేయిలేదు కన్నీ!" అని రామస్వామి వెళ్ళగామ నాప్రాణమే అయిన నాసామికి నేను ఒక చేయి కాలేనా! అని కన్ని అనుకుంది.

సమాప్తి